శుభాకాంక్షలు
విజయదశమి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటన కర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.
-డా॥ గిరీష్ కుమార్ సంఘీ, 'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్



సెలవు
పండుగ సందర్భంగా సోమవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. మంగళవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 25వ తేదీ బుధవారం.

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-10-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 264 పేజీలు : 10+4 వెల : 6.50

# సర్వేలన్నీ మా వైపే

## బిఆర్ఎస్ గెలుపు తథ్యం

**మేనిఫెస్టో, 9ఏళ్ల పాలనా ఫలాలు ప్రజల్లోకి**

కాంగ్రెస్ నుంచి సంస్కారం నేర్చుకోవాల్సిన ఖర్మ పట్టలేదు

**సోషల్ మీడియా ద్వారా కొత్త ఓటర్లకు చేరువ కావాలి**

వార్‌రూమ్ ప్రతినిధులకు మంత్రులు కెటిఆర్, హరీష్ దిశానిర్దేశం



ఆదివారం హైదరాబాద్‌లో నియోజకవర్గాల వార్‌రూమ్‌ల ఇన్‌చార్జీలతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రులు కెటిఆర్, హరీష్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్22:** ఎన్నికల సన్నదతతో భాగంగా... క్షేత్ర స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని రకాలుగా సమాయత్తం అవ్వడం కోసం... ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ఎన్నికల వార్‌రూమ్‌లు ఏర్పాటు చేశామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, ఆర్థిక మంత్రి హరీశ్‌రావు తెలిపారు. నియోజకవర్గాల వార్‌రూమ్‌ల ఇన్‌చార్జీలతో జల విహార్‌లో ఆదివారంనాడు సమావేశం నిర్వహించారు. ఎన్నికల మేనిఫెస్టో, తొమ్మిదేళ్ల పాలన ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కెటిఆర్, హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. మూస పద్ధతులలో కాకుండా కొత్త తరహాలో ప్రజలకు చేరువ కావాలని చెప్పారు. సోషల్ మీడియా ద్వారా కొత్త ఓటర్లకు చేరువ కావాలని పిఉలపునిచ్చారు. మేనిఫెస్టోను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని,కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. కేంద్ర ఎన్నికల కార్యాలయంలో ఎలా పనిచేయాలి. ఎన్నికల ప్రచారంలో ప్రతి రోజు ఏ విధంగా ముందుకు పోవాలనే విషయాలపై కెటిఆర్ చర్చించారు. ఎలాంటి వ్యూహాలు అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. తదితర విషయాల గురించి మాట్లాడారు. ప్రజల్లో బిఆర్ఎస్‌పై నమ్మకం ఉందని... 119 నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు,వార్ రూమ్ ప్రతినిధులు తెలిపారు. గతరెండురోజుల్లో మూడు సర్వే రిపోర్టులు బయటకి వచ్చాయని... వాటన్నింటిలో బిఆర్ఎస్‌కి 70కి పైగా స్థానాలు వచ్చాయని ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ గుర్తు చేశారు. ప్రజలకు కెసిఆర్‌పై విశ్వాసం ఉందని, ఈ ఎన్నికల్లో మేమే గెలుస్తామన్నారు. గతంలో కంటే ఎక్కువ స్థానాలు వస్తాయని, కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని సర్వే ఏజెన్సీలు కూడా చెబుతున్నాయి. సానుకూలంగా ఉన్న ప్రజల్ని... బిఆర్ఎస్ ఓటుగా ఎల మలచాలి.. ఎలాంటి పద్ధతులు అవలంబించాలని చర్చించుకున్నా మని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా జరిగే ఎన్నికల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గతం కంటే మెరుగైన ఫలితాలు వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. గత ఎన్నికల కంటే బిఆర్ఎస్ అధిక స్థానాలు గెలుస్తుందని,ముచ్చటగా మూడోసారి సిఎం కెసిఆర్ అవుతారని ధీమా వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ప్రభావం తెలియని నేతలు సైతం ఇంకా ఉన్నారని, సోషల్ మీడియాతోనే మోడీ జాతీయ స్థాయికి ఎదిగారని తెలిపారు. సీనియర్ పోలిటిషయన్స్ ఇంకా కొత్త రకం ఎన్నికల విధానానికి అలవాటు పడలేదన్నారు. బిజెపి మొదటి ఎన్నికల జాబితాలో రాష్ట్ర అధ్యక్షుడు ≫2



# కుంగిన మేడిగడ్డ వంతెన

## 20వ నంబర్ పిల్లర్‌కు పగుళ్లు

నిర్మాణ సమయంలోనే తలెత్తిన సమస్య

ఎల్ అండ్ టి ఇంజినీర్ల పరిశీలన

**సాంకేతికపరంగా ఏ లోపాల్లేవు: ఇఎన్‌సి వెంకటేశ్వర్లు**

**హైదరాబాద్, అక్టోబర్ 22,ప్రభాతవార్త:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకం మేడిగడ్డ బ్యారేజి వంతెన కొంతమేరకు కుంగిపోయింది. భూపాలపల్లి జిల్లా మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి వంతెనకు సంబందించి 20 నెంబర్ పిల్లర్ వద్ద భారీశబ్దంతో శనివారం పగుళ్లు వచ్చి వంతెన కుంగిపోయింది. ఆపిల్లరుకు పగళ్ళు వచ్చి కుంగడంతో దానికి ఇరువైపులా ఉండే మరో మూడు పిల్లర్లపై కూడా ప్రభావం పడి బ్యారేజి వంతెన కుంగి పోయింది. బ్యారేజి నిడివి 1.6 కి.మి వుంది. మహారాష్ట్రవైపు గోదావరి ఒడ్డునుంచి 365 మీటర్ల దూరంలో సమస్య తలెత్తింది. పేలుడు రావడంతో ఇంజనీర్లు అప్రమత్తమైనారు. చప్పుడు ఎందుకు వచ్చిందని ఏదైనా కుట్ర కోణం వుందా అని అధికారులు ఆరా తీస్తున్నారు. ఎల్ అండ్ టి సంస్థ కాంట్రాక్టు పొంది కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించింది. మేడిగడ్డ బ్యారేజి కుంగిన విషయం నీటిపారుదల శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం కాంట్రాక్టర్ నిర్వహణ పరిధిలో వుండటంతో వారు ఆదివారం సంఘటనా స్థలంకు చేరుకున్నారు. మహారాష్ట్ర-తెలంగాణ మధ్య ఈ బ్యారేజి పైనుంచి రాకపోకలు నిలిపివేశారు. నీటి పారుదలశాఖ అధికారులు అలర్టు ప్రకటించారు. 2019లో గోదావరి నదిపై ఈ బ్యారేజిని నిర్మించారు. నిర్మాణ దశనుంచి 20 నెంబర్ పిల్లర్ వద్ద సమస్య తలెత్తినట్లు విశ్వసనీయ సమాచారం. అడుగున్నమేరకు కుంగుబాటు జరిగిందని డిజైన్‌లోపం కాదని ఛీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుల్లో ఇది మొదటిది. జలాశయంకు 25 కూసెక్కుల నీరు రావడంతో ఎనిమిదిగేట్లు తెరిచి ≫2

**ప్రాజెక్టు భద్రతపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి: కిషన్**

**నాణ్యతాలోపం వల్లే కుంగిన మేడిగడ్డ బ్యారేజి: రేవంత్**

**ప్రజల సొమ్ము గోదారిలో పోశారు: భట్టి విక్రమార్క**

3లో

## పోల్ పోరు

### 31న పాలమూరు
# ప్రజాభేరి
**హాజరు కానున్న ప్రియాంక**



**హైదరాబాద్, అక్టోబర్22, ప్రభాతవార్త:** పాల మూరు ప్రజాభేరి సభకు మళ్ళీ ముహుర్తం ఖరారు చేశారు. అక్టోబర్ 31న కొల్లాపూర్‌లో పాలమూరు ప్రజాభేరి బహిరంగసభ జరిపేందుకు సన్నాహాలు మొదలు పెట్టారు. ఏఐసిసి అగ్ర నేత ప్రియాంకగాంధీ కొల్లాపూర్‌కు రానున్నారు. కొల్లాపూర్‌లో ప్రియాంకవధేరాతో భారీ బహిరంగసభ జరిపి అందులో కాంగ్రెస్ పార్టీలో చేరాలని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు భావించారు. ఆగస్టు చివరి వారంలో మొదట పాలమూరు ప్రజాభేరికి సన్నాహాలు చేశారు.భారీ వర్షాల కారణంగా వాయిదా వేశారు. వినాయకచవితి, వర్షాలవల్ల సెప్టెంబర్‌లో జరుపాల్సిన ≫2



ఆదివారం కిషన్‌రెడ్డితో రాజాసింగ్

### రాజాసింగ్ సస్పెన్షన్
# ఎత్తివేత
**గోషామహల్ సీటు ఆయనకే**

**హైదరాబాద్, అక్టోబరు 22 ప్రభాతవార్త:** గోషమహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై బిజెపి అధిష్టానం సస్పెన్షన్ ఎత్తేసింది. ఈ మేరకు ఆదివారం కేంద్ర పార్టీ సెంట్రల్ డిసిప్లెనరీ కమిటీ మెంబర్ సెక్రటరీ ఓం పాఠక్ పేరుతో ఉత్తర్వులు జారీ అయ్యాయి. పార్టీ ఇచ్చిన షోకాజ్ నోటీసుకు రాజాసింగ్ వివరణ సంతృప్తిగా ఉండడంతో సస్పెన్షన్ ఎత్తివేతకు నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తన సస్పెన్షన్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల రాజాసింగ్ ట్విట్టర్‌లో స్పందించారు. ఈమేరకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా, జాతీయ అధ్యక్షులు నడ్డా, రాష్ట్ర ≫2

### గజ్వేల్, హుజురాబాద్
# బరిలో ఈటల

కరీంనగర్ నుంచి సంజయ్, కోరుట్ల నుంచి అరవింద్

52 మందితో బిజెపి మొదటి జాబితా

ఎమ్మెల్యేలుగా ముగ్గురు ఎంపీలు పోటీ

రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎంపి లక్ష్మణ్ పోటీకి దూరం



**హైదరాబాద్, అక్టోబరు 22 ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో బిజెపి తన అభ్యర్థులకు సంబంధించిన తొలి జాబితాను విడుదల చేసింది. 52 మందితో జాబితాను విడుదల చేసింది.ఇందులో 17మంది బిసి అభ్యర్థులుకు టికెట్ లను కేటాయించారు. ముగ్గురు సిట్టింగ్ ఎంపిలు ఈ సారి అసెంబ్లీ బరిలో దిగుతున్నారు. ఈ మేరకు ఆదివారం ఉదయం 52 మందితో కూడిన జాబితాను విడుదల చేసింది. కరీంనగర్ నియోజకవర్గం నుంచి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ బరిలో నిలుస్తుండగా, నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని కోరుట్ల నుంచి సిట్టింగ్ ఎంపి ధర్మపురి అరవింద్, ఆదిలాబాద్ పార్ల మెంట్ సెగ్మెంట్‌లోని బోథ్ నుంచి ఎంపి సోయం బాపూరావు బరిలో నిలుస్తున్నారు.అంతేకాకుండా గజ్వేల్, హుజురాబాద్ బరిలో ఈటల రాజేం దర్ నిలుస్తుందన్నారు. అదేవిధంగా సిఎం కెసిఆర్ పోటీ చేసే నియోజకవర్గమైన కామారెడ్డి నుంచి వెంకటరమణారెడ్డి బరిలో ఉన్నారు. పార్టీలో కీలక నేతలైన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఓబిసి మోర్చా ≫2

**దసరా తర్వాతే ప్రచారం ముమ్మరం**

రాష్ట్రానికి రానున్న పలువురు కేంద్ర మంత్రులు 7లో

### 25 తర్వాతే కాంగ్రెస్ రెండో
# జాబితా
**ఢిల్లీలో ఇంకా కొనసాగుతున్న కసరత్తు**

**హైదరాబాద్, అక్టోబరు 22 ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ ఆదివారం మరోసారి సమావేశం అయ్యారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి రెండో జాబితాపై తీవ్ర స్థాయిలో కసరత్తు రెండోరోజు కూడా కొనసాగించారు. ఏఐసిసి హెడ్‌క్వార్టర్స్‌లో ఈ సమావేశం జరిగింది. ఆదివారం ఉదయం తెలంగాణ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధర్ నేతృత్వంలో ఈ భేటి జరిగింది. ఈ సమావేశంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు థాక్రే, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క్‌లు పాల్గొన్నారు. రెండ విడత విడుదల చేసే జాబితాపై కసరత్తు ముమ్మరం చేశారు. శనివారం దాదాపు ఆరు గంటలపాటు నేతలు సమావేశం అయినప్పటికీ కొలిక్కి రాలేదు. ఆదివారం సైతం ఈ సమావేశాన్ని కొనసాగించారు. అభ్యర్థులు బలాబలాలు, సామాజిక సమీకరణలు, ఇతర పార్టీల నుంచి వచ్చిన బలమైన నేతలను టికెట్లు ≫2






# ప్రజాభేరి

≫ పాలమూరు ప్రజాభేరి పలుమార్లు వాయిదా వేశారు. ఆదివారం టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి నివాసంలో టిపిసిసి నాయకులు సమావేశమైనారు. మల్లురవి, జూపల్లి కృష్ణారావు, జగదీశ్‌రావ్,ప్రతాప్‌గౌడ్, విజయభాస్కర్‌రెడ్డిలు బహిరంగసభ కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. మల్లురవి ఈ సందర్భగా మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ను గెలిపించేందుకు ప్రజలు తరలిరావాలని అన్నారు. మహబూబ్‌నగర్ నుంచి విజయయాత్ర మొదలు పెట్టి సోనియమ్మకు బహుమతి ఇవ్వాలని రవి కోరారు. ప్రజాకంతక కెసిఆర్ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని ఆయన జోస్యం చెప్పారు. పాలమూరు ప్రజాభేరికి ప్రజలు పెద్దఎత్తున స్వచ్ఛందంగా తరలిరావాలని జూపల్లికృష్ణారావు జగదీశ్‌రావ్ కోరారు.

## రాజాసింగ్ సస్పెన్షన్

# ఎత్తివేత

≫ అధ్యక్షులు కిషన్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు బండి సంజయ్, సీనియర్ నేతల మురళీధర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. గోషామహల్ ఎమ్మెల్యే బిజెపి కార్యాలయానికి ఆదివారం వచ్చారు. దాదాపు సంవత్సరం తరువాత పార్టీ కార్యాలయంలో అడుగుపెట్టారు. గత యేడాది అధిష్టానం సస్పెండ్ చేసింది. అప్పటి నుంచి ఆయన పార్టీ కార్యాలయానికి రాలేదు. సస్పెన్షన్ ఎత్తివేయడంతో ఆదివారం పార్టీ కార్యాలయానికి వచ్చారు. భారీ ర్యాలీగా వచ్చి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసారు. ఈ సందర్బంగా రాముడికి 14 సంవత్సరాల వనవాసం ఉంటే, తనకు 14 నెలలు వనవాసం చేశానన్నారు. చాలా రోజుల తరువాత పార్టీ కార్యాలయానికి రావడం సంతోషంగా ఉందని, వచ్చే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తుందన్న ధీమాను వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలోపలికి వచ్చేముందు మోకాళ్ల ఉండి నమస్కారం చేశారు. కాగా ఆదివారం ప్రకటించిన తొలి జాబితాలో గోషామహల్ నుంచి రాజాసింగ్‌కు మరోసారి పార్టీ అవకాశం ఇచ్చింది.



ఆదివారం హైదరాబాద్ నెక్లెస్‌రోడ్డులో సద్దుల బతుకమ్మ ఉత్సవాల దృశ్యం

# ఢిల్లీలో నిజాముద్దీన్ దర్గాను దర్శించిన రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్22:** అభ్యర్థుల ఎంపిక కసరత్తులో భాగంగా ఢిల్లీలో ఉన్న టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదివారం సాయంత్రం ఢిల్లీలోని హజ్రత్ నిజాముద్దీన్ దర్గాను సందర్శించుకున్నారు. మాజీ క్రికెటర్,కాంగ్రెస్ నేత మహ్మద్ అజారుద్దీన్‌తో కలిసి దర్గాకు చాదర్ సమర్పించిన రేవంత్,అనంతరం జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం అక్కడ మీడియాతో మాట్లాడుతూ... రానున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఒక సెక్యులర్ ప్రభుత్వం ఏర్పాటు కావాలన్న ఉద్దేశంతో తాను దర్గాను సందర్శించానని చెప్పారు. నిజాముద్దీన్ దర్గాలో ఏది కోరుకుంటే అది జరుగుతుందని, ఐదు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ద్వారా ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందుతాయని రేవంత్ అన్నారు. దేశంలో హిందువులు,ముస్లింలు సఖ్యతతో కలిసి ఉండాలని,మత సామరస్యాన్ని కాపాడే కాంగ్రెస్ పాలన రావాలని కోరుకున్నారు. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు ప్రజలకు మేలు చేసేలా లేదన్నారు. తెలంగాణలో ప్రభుత్వం మారడమే మేలని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. తప్పకుండా తెలంగాణ ప్రజలకు మేలు జరుగుతుందని, సందర్భం వచ్చినప్పుడల్లా దర్గాకు వస్తానని చెప్పారు.

# కాంగ్రెస్ గ్యారెంటీలు కర్ణాటకలో ఎగిరిపోతున్నయ్: మంత్రి నిరంజన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్22:** కాంగ్రెస్ పాలనలో కర్ణాటక అంధకారంలో మగ్గుతోందని మంత్రి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. ఆ పార్టీ గ్యారంటీలు పూటకోటి ఎగిరిపోతున్నాయన్నారు. ఆదివారం సాయంత్రం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే కర్ణాటక అతలాకుతలం అవుతుందన్నారు. అవమానాలు, అవహేళనలను ఎదుర్కొని పోరాడి తెలంగాణ సాధించుకున్నామని, తెచ్చుకున్న రాష్ట్రంలో కృష్ణ,గోదావరి జలాలను బీళ్లకు మళ్లించుకున్నామన్నారు. కొత్త జిల్లాలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు జిల్లాకో మెడికల్ కాలేజీల ఏర్పాటు చేసుకున్నామని, విద్య,వైద్యం,తాగునీళ్లు,సాగునీళ్లు,విద్యుత్ రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించామన్నారు. స్వతంత్రం వచ్చాక ఇంత వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రం లేదన్నారు. ప్రజల కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధిని వదిలేసి... కాంగ్రెస్ మాటలు ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు.తెలంగాణ గురించి అడిగితే ఇడ్లీనా? దోశనా అని అధికార మదంతో అవమానకరంగా మాట్లాడి తెలంగాణ ప్రజలకు చేసిన గుండెకోతను మిగిల్చారని, కాంగ్రెస్ చేసిన గాయాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు.

# గజ్వేల్, హుజురాబాద్ బరిలో ఈటల

≫ జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్‌లు పోటీకి దూరంగా ఉన్నారు. అయితే కిషన్‌రెడ్డి అంబర్‌పేట నుంచి పోటీ చేస్తారని భావించారు. అదేవిధంగా డా.లక్ష్మణ్ ముషీరాబాద్ నుంచి పోటీ చేస్తారని భావించారు. కానీ ఇద్దరు కీలక నేతలు పోటీకి దూరంగా ఉంటున్నారు. వీరుప్రచారంతోపాటు సమన్వయం చేసేందుకు దూరంగా ఉంటున్నారని పలువురు నేతలు అంటున్నారు. వీరితో పాటు డికె అరుణ, విజయశాంతి పేర్లులేవు. 52మందిలో బిసిలు 17మంది ఉండగా, ఎస్సీలు 8, ఎస్టీలు 6, ఒసి 10, మహిళలు 12 మంది ఉన్నారు.

**జిల్లాల వారీగా**

| | | |
|---|---|---|
| **హైదరాబాద్** | | |
| 01. | గోషామహల్ | రాజాసింగ్ |
| 02. | ఖైరతాబాద్ | చింతల రాంచంద్రారెడ్డి |
| 03. | కార్వాన్ | అమర్‌సింగ్ |
| 04. | చార్మినార్ | మేఘారాణి |
| 05. | చాంద్రాయణగుట్ట | సత్యనారాయణ ముదిరాజ్ |
| 06. | యాకత్‌పుర | వీరేందర్‌యాదవ్ |
| 07. | బహదూర్‌పుర | నరేష్‌కుమార్ |
| **రంగారెడ్డి** | | |
| 08. | మహేశ్వరం | అందెల శ్రీరాములు యాదవ్ |
| 09. | కుత్బుల్లాపూర్ | కూన శ్రీశైలంగౌడ్ |
| 10. | ఇబ్రహింపట్నం | దయానంద్‌గౌడ్ |
| **మెదక్** | | |
| 11. | దుబ్బాక | రఘునందన్‌రావు |
| 12. | పటన్‌చెరువు | నందీశ్వర్‌గౌడ్ |
| 13. | గజ్వేల్ | ఈటల రాజేందర్ |
| 14. | నర్సాపూర్ | మురళీయాదవ్ |
| **నల్గొండ** | | |
| 15. | భువనగిరి | గూడూరు నారాయణరెడ్డి |
| 16. | సూర్యాపేట | సంకినేని వెంకటేశ్వర్‌రావు |
| 17. | తుంగతుర్తి | కడియం రామచంద్రయ్య |
| 18. | నాగార్జునసాగర్ | కె.నివేదిత రెడ్డి |
| **మహబూబ్‌నగర్** | | |
| 19. | కొల్లపూర్ | సుధాకర్‌రావు |
| 20. | కల్వకుర్తి | తల్లోజు ఆచారి |
| **కరీంనగర్** | | |
| 21. | కోరుట్ల | ధర్మపురి అరవింద్ |
| 22. | జగిత్యాల | భోగశ్రావణి |
| 23. | ధర్మపురి | ఎస్.కుమార్ |
| 24. | చొప్పదండి(ఎస్సీ) | బొడిగె శోభ |
| 25. | మానకొండూరు(ఎస్సీ) | ఆరెపల్లి మోహన్ |
| 26. | హుజురాబాద్ | ఈటల రాజేందర్ |
| 27. | కరీంనగర్ | బండి సంజయ్‌కుమార్ |
| 28. | సిరిసిల్లా | రాణిరుద్రమ |
| 29. | రామగుండం | కందుల సంధ్యారాణి |
| **వరంగల్** | | |
| 30. | వరంగల్ వెస్ట్ | రావు పద్మ |
| 31. | వరంగల్ ఈస్ట్ | ఎర్రబెల్లి ప్రదీప్‌రావు |
| 32. | భూపాలపల్లి | చందుపట్ల కీర్తిరెడ్డి |
| 33. | జనగాం | దశ్‌మంథ్‌రెడ్డి |
| 34. | స్టేషన్ ఘన్‌పూర్(ఎస్సీ) | విజయరామారావు |
| 35. | మహబుబాబాద్(ఎస్టీ) | హుస్సేన్‌నాయక్ |
| 36. | వర్ధన్నపేట(ఎస్సీ) | కొండేటి శ్రీధర్ |
| 37. | డోర్నకల్(ఎస్టీ) | భూక్య సంగీత |
| 38. | పాలకుర్తి | ఎల్.రాంమోహన్‌రెడ్డి |
| **ఖమ్మం** | | |
| 39. | ఇల్లందు(ఎస్టీ) | రవీంద్రనాయక్ |
| 40. | భద్రాచలం(ఎస్టీ) | కుంజా ధర్మారావు |
| **ఆదిలాబాద్** | | |
| 41. | ఆదిలాబాద్ | పాయల్ శంకర్ |
| 42. | బోథ్(ఎస్టీ) | సోయబాపూరావు |
| 43. | నిర్మల్ | మహేశ్వర్‌రెడ్డి |
| 44. | ఖానాపూర్(ఎస్టీ) | రమేష్ రాథోడ్ |
| 45. | ముథోల్ | రామరావు పటేల్ |
| 46. | సిర్పూర్ కాగజ్‌నగర్ | పాల్వాయి హరీశ్‌బాబు |
| 47. | బెల్లంపల్లి(ఎస్సీ) | శ్రీదేవి |
| **నిజామాబాద్** | | |
| 48. | నిజాబాద్ అర్బన్ | ధన్‌పాల్ సూర్యానారాయణ |
| 49. | బాల్కొండ | అన్నపూర్ణమ్మ |
| 50. | జుక్కల్(ఎస్సీ) | అరుణతార |
| 51. | ఆర్మూర్ | రాకేశ్‌రెడ్డి |
| 52. | కామారెడ్డి | వెంకటరమణారెడ్డి |

# కుంగిన మేడిగడ్డ వంతెన

≫ 25వేల క్యూసెక్కులు వదిలేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నపుడు శబ్దం వచ్చింది. ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తిరుపతిరావు సంఘటనా స్థలంకు వచ్చి పరిశీలించి పై అధికారులకు తెలిపారు. 16.17 టిఎంసిల నీటి సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టులో ఈ సంఘటన జరిగే సమయంకు 10.17 టిఎంసిలనీరు మాత్రమే ప్రాజెక్టులో వుంది. దీనితో మొదట 12గేట్లు తరువాత 46గేట్లు తెరిచి 50వేల క్యూసెక్కుల నీటిని వదిలారు. గత సంవత్సరం 29 లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకొని నిలబడిన ఇప్పుడు కుంగడంపై అసాంఘికశక్తుల కుట్ర ఏదైనా వుందా అనే అనుమానం కూడా నీటి పారుదలశాఖ అధికారులు వ్యక్తం చేస్తున్నారు.

డ్యాం పై భాగం నుంచి శబ్దం వచ్చిందని ఇంజనీర్ ఇన్ ఛీఫ్ నల్లవెంకటేశ్వర్లు తెలిపారు. బ్యారేజీపై ఉన్న రోడ్డు అడ్జస్ట్‌మెంట్‌లో భాగంలోని బేరింగ్స్‌లో సమస్య తలెత్తితే కూడా ప్రేలుడు వచ్చే అవకాశం వుండదని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జూలైలో 29 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహించినా కూడా ఏమిజరగలేదు ఇపుడు 14930క్యూసెక్కుల ప్రవాహం వుంది. ఇలాంటి సమయంలో పిల్లరు నాణ్యతా ప్రమాణాలపై ఏలాంటి అనుమానంలేదని వారు అంటున్నారు.

**సాంకేతికపరంగా ఏ లోపాలు లేవు : ఈఎన్‌సి వెంకటేశ్వర్లు**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజి కుంగిపోవడంపై నిపుణుల బృందం పరిశీస్తుందని రామగుండం ఈఎన్‌సి నల్లా వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మేడిగడ్డ ప్రాజెక్టు డిజైన్‌లో ఏలాంటి లోపంలేదని చెప్పారు. బ్యారేజి కుంగడంతో నీటిని దిగువకు విడుదల చేశాం. త్వరలోనే మర్మతులు పూర్తిచేస్తాం. ఎవరిని బ్యారేజి పరిసరాల్లోకి అనుమతించడంలేదని చెప్పారు.మేడిగడ్డ బ్యారేజికి ఏలాంటి ముప్పులేదు. బ్యారేజి బి బ్లాక్ లో 20 పిల్లర్ కుంగిపోయింది.నెల రోజుల వ్యవధిలోనే మరమ్మతులు పూర్తి చేస్తాం. ఘటనపై మహారాష్ట్ర తెలంగాణ పోలీసులకు ఫిర్యాదు చేశాంఅని వెంకటేశ్వర్లు తెలిపారు. గతంలో 29లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహించినా బ్యారేజికి నష్టం కలుగలేదు.ప్రభుత్వం ఏలాంటి భారం పడదని వ్యారెంటీ పీరియడ్ వుందని ఆయన తెలిపారు. మహారాష్ట్రా సిరొంచా పోలీసు స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశాము.

**సాంకేతిక నిపుణుల బృందం తో పరిశీలన.. ఎల్అండ్ టి వాణిజ్యవిభాగం జిఎం**

ఎల్అండ్‌టి నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజి ఇప్పటి వరకు ఐదు వానాకాలలో వరదను తట్టుకొని నిలబడిందని 2023లో అత్యంత ఎక్కువగా 29లక్షల క్యూసెక్కుల వరద నీటిని తట్టుకొందని ఇందులో సాంకేతిక లోపాలు ఏమీ లేవని ఎల్అండ్ టి వాణిజ్యవిభాగం సురేష్‌కుమార్‌తెలిపారు.86 పిల్లర్లుతో ఈ బ్యారేజిని2019 నిర్మించామని బి.బ్లాక్ -7వద్ద భారీ శబ్దం ఏర్పడిందనిఆయన ప్రకటించారు. ఎల్అండ్ టి సాంకేతిక బృందం చేరుకొంది. భారీ పేలుడు వల్ల కుంగిన స్థంబంను మరమ్మతుల చేస్తాం.డిజైన్‌లో ఏలాంటి లోపంలేదని ఒకే పిల్లర్‌పై భారీశబ్దం రావడంతో అడుగున్నర కుంగింది. ఇంకా మా నిపుణుల బృందం కారణాలు పరిశీలన చేస్తున్నారు. మేడిగడ్డ చేరుకొని శనివారం అర్థరాత్రి నుంచి పరిస్థితిని సమీక్షిస్తున్నామని సురేష్ తెలిపారు.



కోల్‌కతాలో ఆదివారం దసరా పండుగ సందర్భంగా 'కుమారి పూజ' కోసం పిల్లలను తీసుకువెళ్తున్న దృశ్యం

# 25 తర్వాతే కాంగ్రెస్ రెండో జాబితా

≫ తదితర అంశాలపై కమిటీ చర్చించింది. అన్ని నియోజకవర్గాల్లో దాదాపుగా అభ్యర్థులు ఖరారైనప్పటికీ కొన్నింటిలో ఎక్కువ మంది అభ్యర్థులు టికెట్ ఆశిస్తుండడంతో వడబోత కార్యక్రమ కొనసాగుతుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అన్ని కోణాల్లో ఆలోచించి అభ్యర్థుల తుది జాబితాను పార్టీ దసరా తరువాత రిలీజ్ చేసే అవకాశం ఉందన్నారు. ఇక మేనిఫెస్టో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరువాత విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# సర్వేలన్నీ మా వైపే

≫ కిషన్‌రెడ్డికి సీటు దక్కలేదని... ఎన్నికల రణరంగంలో వెన్నుచూపి పారిపోయారని విమర్శించారు. 119 స్థానాల్లో దాదాపు 100 స్థానాల్లో బిజెపికి అభ్యర్థులే లేరని ఆరోపించారు. అలానే కాంగ్రెస్ పార్టీకి 40 స్థానాల్లో లేరని అన్నారు. సంస్కారమంటే ఏమిటో కాంగ్రెస్ నుంచి నేర్చుకోవాల్సిన ఖర్మ తమకు లేదని... వారే నేర్చుకోవాలని కెటిఆర్ చెప్పారు. రూ.50 కోట్లకు పీసీసీ పదవి అమ్ముకున్న దగుల్బాజీ పార్టీ కాంగ్రెస్ అంటూ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ల అమ్ముకునే దౌర్భాగ్య స్థితిలో ఉందని... ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవిని అమ్ముకునే స్థాయికి దిగజారిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ అధ్యక్షుడు సీట్ల కోసం డబ్బులు వసూలు చేస్తున్నాడని... ఈడీ పిర్యాదు చేస్తున్నారని అన్నారు. జానారెడ్డి,పిసిసి అధ్యక్షుడికే సంస్కారం నేర్పించాలని సూచించారు.

## వారం - వర్జ్యం

తేది : 23-10-2023, సోమవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం, ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం, శరదృతువు, శుక్ల పక్షం
నవమి సా.5.45, శ్రవణం సా.5.14, వ.రా.8.56-10.25,
దు.మ.12.15-1.01, 2) మ.2.34-3.21
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** చేపట్టిన పనులు చకచకా సాగుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. వస్తు లాభాలు.

**వృషభం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**మిథునం :** బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**సింహం :** శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పాత బాకీలు వసూలు అవుతాయి.

**కన్య :** ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు పొందుతారు. ఇంటాబయటా అనుకూలంగా వుండును.

**తుల :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**వృశ్చికం :** ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. కాంట్రాక్టులు దక్కుతాయి. వాహన యోగం.

**ధనుస్సు :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు

**మకరం :** కొత్త ఉద్యోగ ప్రాప్తి పొందుతారు. సంఘంలో ఆదరణ పొందుతారు. వస్తులాభం.

**కుంభం :** చిరకాల మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** స్థిరాస్తి వివాదాలు చికాకు కలిగిస్తాయి. నూతన రుణాలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## వారం - వర్జ్యం

తేది : 24-10-2023, మంగళవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం, ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం, శరదృతువు, శుక్ల పక్షం
దశమి మ.3.14, ధనిష్ఠ మ.3.27, వ.రా.10.04-11.32,
దు.ఉ.8.22-9.09,
2) రా.10.37-11.27
శుభసమయం ఉ.7.30-8.00, చిత్త కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** పనులలో ఒత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

**వృషభం :** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. వివాదాలకు దూరంగా వుండండి.

**మిథునం :** భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కర్కాటకం :** కొత్త మిత్రులు పరిచయమై సహాయసహకారాలు అందుకుంటారు. వస్తులాభం.

**సింహం :** విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సంతానంనాకు ఉద్యోగయోగాలు.

**కన్య :** బంధువులతో ఎదురైన వివాదాలు పరిష్కరించుకొంటారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**తుల :** ఆస్తి వివాదాలు తీర లబ్ధి పొందుతారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**వృశ్చికం :** కళా, రాజకీయ రంగాల వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు. స్వల్ప దనలాభం.

**ధనుస్సు :** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆనందం కలుగుతుంది. వాహన యోగం.

**మకరం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం :** ముఖ్యమైన పనులు నిదానంగా సాగుతాయి. పోటీపరీక్షలలో పాల్గొంటారు.

**మీనం :** వ్యక్తిగత సమస్యలు ఎదురై చికాకుపెట్టిన అధిగమిస్తారు. దైవదర్శనం చేసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:22/10/23

DAY - SINGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 316984
2nd Prize Rs.7000/- 60750
3rd Prize Rs.3500/-
07066 13748 37005 37344 42143
59410 82986 84478 90823 96634
4th Prize Rs.200/-
1994 2554 2771 4043 4079 6589 6718
7402 8785 9136
5th Prize Rs.100/-
0827 1315 4467 4806 5555 5799 6506
8647 8702 9462
6th Prize Rs.50/-
0061 2130 3424 4738 6117 7671 9227
0064 2148 3492 5032 6151 7835 9233
0132 2163 3532 5049 6358 7935 9278
0171 2199 3598 5064 6646 8001 9298
0347 2381 3607 5435 6656 8203 9415
0438 2418 3847 5494 6730 8230 9551
0615 2443 3848 5571 6812 8345 9570
0770 2465 3873 5636 6891 8379 9605
0966 2476 4022 5777 7024 8645 9676
1053 2711 4165 5803 7098 8716 9836
1122 2754 4265 5870 7200 8969
1224 2894 4344 5871 7459 8985
1409 3204 4514 6009 7513 9057
1812 3216 4585 6061 7574 9103
2041 3375 4594 6093 7643 9185

DAY - KUIL SERIES Dr No:209
1st Prize Rs.100000/- 958872
2nd Prize Rs.7000/- 80324
3rd Prize Rs.3500/-
00136 07688 16082 25615 53181
66134 70670 71740 94314 96646
4th Prize Rs.200/-
2397 3097 3407 4208 4643 4685 4996
6077 9174 9202
5th Prize Rs.100/-
0787 1448 1737 3269 5098 5248 5882
7231 8962 9647
6th Prize Rs.50/-
0120 1720 2954 3922 6152 7369 8839
0340 1736 3129 4035 6171 7563 9272
0359 1828 3183 4225 6235 7721 9417
0454 2161 3197 4359 6241 7868 9476
0608 2213 3372 4512 6408 7872 9536
0700 2370 3381 4577 6409 8005 9582
0929 2548 3478 4737 6467 8023 9638
1040 2592 3558 4752 6539 8061 9881
1071 2595 3583 4777 6607 8131 9929
1195 2603 3588 5011 6618 8194 9976
1239 2685 3590 5377 6721 8397
1269 2703 3599 5574 6792 8450
1627 2747 3681 5838 6865 8536
1633 2776 3794 6091 6979 8653
1636 2782 3866 6140 7252 8745

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:22/10/23

DAY - ROSA SERIES Dr No:209
1st Prize Rs.100000/- 861790
2nd Prize Rs.7000/- 70684
3rd Prize Rs.3500/-
12579 18588 31854 50399 57239
64925 79292 88696 90405 99492
4th Prize Rs.200/-
0144 0590 2401 3297 5629 5992 7985
9016 9431 9816
5th Prize Rs.100/-
0065 0255 0292 0612 0988 2769 5477
6789 8633 8910
6th Prize Rs.50/-
0137 1527 3574 4768 5728 7166 9340
0150 1705 3592 4788 6067 7331 9531
0202 1949 3722 4830 6254 7435 9544
0342 1951 3847 4834 6264 7466 9607
0511 1964 3965 4838 6309 7491 9630
0548 2289 4062 4861 6368 7525 9693
0737 2595 4132 4898 6472 7619 9784
0772 2783 4169 4919 6503 7661 9795
0874 3211 4331 4950 6514 7737 9879
1169 3249 4420 5111 6523 8002 9957
1195 3250 4570 5202 6561 8393
1356 3285 4658 5269 6617 8459
1375 3310 4666 5564 6842 8744
1477 3456 4707 5669 7061 8781
1505 3505 4752 5710 7151 9211

DAY - DEAR SERIES Dr No:209
1st Prize Rs.100000/- 687466
2nd Prize Rs.7000/- 15865
3rd Prize Rs.3500/-
08976 09969 14960 15342 27677
40554 41595 88491 89921 98141
4th Prize Rs.200/-
1961 3748 4986 5433 5846 6410 7376
7395 7663 8638
5th Prize Rs.100/-
0308 1223 2268 2634 3239 4192 5731
6100 8669 9915
6th Prize Rs.50/-
0012 1676 3122 4644 6303 7945 9140
0035 1854 3220 4726 6364 8046 9174
0221 1944 3303 4750 6392 8049 9233
0240 2189 3330 4826 6426 8060 9237
0292 2231 3447 5058 6573 8252 9456
0304 2236 3486 5115 6618 8344 9550
0446 2337 3563 5404 6706 8376 9741
0591 2491 3631 5419 7056 8436 9806
0705 2537 3730 5471 7059 8511 9929
0792 2539 3744 5519 7100 8567 9952
0940 2552 4040 5523 7267 8686
0962 2556 4373 5631 7391 8739
1179 2804 4385 5835 7518 8899
1205 2875 4535 6077 7555 9109
1247 3102 4637 6247 7907 9130

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:22/10/23

DAY - THANGAM SERIES Dr No:209
1st Prize Rs.100000/- 543100
2nd Prize Rs.7000/- 11209
3rd Prize Rs.3500/-
14389 15049 18540 31973 37137
58471 60426 66986 83201 98870
4th Prize Rs.200/-
1647 2148 2347 3746 3966 5519 5885
6742 8915 9135
5th Prize Rs.100/-
0006 1023 1076 1481 2321 3418 7508
8008 8379 8879
6th Prize Rs.50/-
0013 1524 3295 4355 5852 7235 8949
0021 1624 3476 4504 5919 7340 9104
0152 1628 3532 4509 5972 7352 9206
0356 1724 3563 4589 6063 7559 9282
0517 1765 3754 4668 6252 7770 9296
0696 1820 3772 4893 6262 7818 9357
0741 1906 3780 4936 6314 7821 9468
0813 2263 3916 5082 6498 7862 9678
0910 2350 3963 5136 6541 7868 9835
0974 2547 4023 5197 6724 8062 9916
1003 2596 4036 5206 6919 8139
1082 2662 4090 5575 6983 8199
1100 2800 4140 5614 7024 8297
1342 2949 4199 5617 7103 8460
1482 3290 4309 5712 7147 8791

DAY - VAIRAM SERIES Dr No:68
1st Prize Rs.50000/- 193229
2nd Prize Rs.7000/- 36666
3rd Prize Rs.3500/-
06157 31535 42781 52005 55509
66693 72906 76277 86425 97483
4th Prize Rs.200/-
0306 0721 1165 1378 4254 6222 6225
7616 8066 8441
5th Prize Rs.100/-
1109 1514 2242 2538 4262 5237 5982
6124 6435 7627
6th Prize Rs.50/-
0021 1466 2761 5059 6862 7968 9269
0092 1643 2767 5195 6934 7974 9313
0258 1787 3150 5224 6987 8503 9321
0310 1828 3312 5390 6991 8586 9322
0321 1913 3323 5778 7062 8599 9354
0374 1966 3344 5884 7084 8612 9787
0483 2131 3430 5953 7109 8774 9882
0695 2160 3629 5972 7287 8868 9905
0866 2270 3829 6101 7349 8882 9907
1079 2356 4224 6244 7402 8892 9927
1081 2494 4278 6372 7675 8977
1177 2515 4415 6378 7686 8997
1239 2585 4734 6488 7764 9164
1251 2594 4853 6582 7841 9209
1347 2654 4971 6638 7935 9249

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:22/10/23

DAY - NALLANERAM SERIES Dr No:209
1st Prize Rs.50000/- 631420
2nd Prize Rs.7000/- 01877
3rd Prize Rs.3500/-
13854 22292 34251 40893 46363
48445 48536 51521 90239 96633
4th Prize Rs.200/-
1083 4713 4758 6114 8054 8478 8861
9517 9732 9810
5th Prize Rs.100/-
0495 1044 2097 3282 5892 6121 6684
8073 9182 9239
6th Prize Rs.50/-
0063 1907 2951 5380 6351 7668 9094
0072 1965 3256 5556 6447 7737 9171
0097 2036 3270 5566 6514 7854 9173
0298 2060 3302 5748 6761 7959 9330
0452 2370 3412 5787 7128 7988 9760
0474 2432 3456 5791 7236 8015 9785
0580 2509 3476 5814 7275 8057 9819
0587 2579 3770 5895 7303 8561 9820
0985 2583 3782 5929 7436 8578 9839
1123 2678 3806 6006 7460 8607 9941
1257 2702 4684 6072 7477 8693
1527 2707 4996 6165 7509 8736
1724 2754 5152 6273 7563 8765
1733 2781 5243 6303 7572 8927
1850 2930 5362 6313 7610 9041

DAY - MANI SERIES Dr No:68
1st Prize Rs.50000/- 782641
2nd Prize Rs.7000/- 81752
3rd Prize Rs.3500/-
08821 12619 22757 23111 33110
33669 34429 40160 59276 98915
4th Prize Rs.200/-
0693 0972 1219 1355 1364 4369 6660
7544 7894 9243
5th Prize Rs.100/-
0922 1005 1226 3197 3731 4082 4509
6185 7412 7632
6th Prize Rs.50/-
0095 2017 3894 5069 6531 7396 8998
0103 2183 3923 5077 6583 7492 9171
0133 2289 3951 5079 6616 7552 9268
0324 2386 3979 5180 6759 7581 9383
0363 2684 4003 5413 6768 7604 9471
0528 2991 4032 5434 6842 7679 9505
0700 3151 4037 5622 6882 7877 9583
0709 3258 4078 5796 6958 7907 9685
1141 3368 4085 5913 7007 8151 9846
1179 3375 4104 5973 7017 8254 9851
1269 3559 4330 6142 7192 8313
1360 3576 4523 6333 7199 8332
1464 3775 4555 6339 7214 8341
1895 3803 4660 6362 7340 8634
1906 3869 4948 6516 7348 8903

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:22/10/23

DAY - KUMARAN SERIES Dr No:209
1st Prize Rs.50000/- 335146
2nd Prize Rs.7000/- 85928
3rd Prize Rs.3500/-
11361 11503 29963 31862 32532
47449 56046 57485 61750 72166
4th Prize Rs.200/-
0075 0555 2417 2643 3048 4610 4815
5775 6622 9845
5th Prize Rs.100/-
0419 1560 2079 2120 3425 7633 8165
8716 8850 9319
6th Prize Rs.50/-
0174 1749 3042 4795 5767 7746 8830
0198 1780 3235 4846 5848 7805 8910
0238 1790 3324 4911 5984 7858 8938
0260 1903 3643 4972 6018 7900 8992
0721 1927 3699 4980 6220 8093 9110
0768 1932 3888 5001 6369 8168 9415
0896 2113 3972 5081 6894 8215 9474
0947 2122 4074 5121 6901 8250 9578
1005 2186 4304 5133 7138 8315 9584
1189 2318 4457 5141 7139 8425 9895
1375 2372 4467 5536 7222 8460
1384 2633 4562 5539 7504 8480
1483 2704 4631 5584 7609 8493
1657 2894 4709 5628 7620 8499
1716 2958 4743 5671 7692 8641

DAY - VISHNU SERIES Dr No:209
1st Prize Rs.50000/- 236902
2nd Prize Rs.7000/- 64601
3rd Prize Rs.3500/-
13598 13767 18583 24079 62338
80095 90734 91200 92791 99177
4th Prize Rs.200/-
0827 1701 1705 2342 3392 3871 5462
7860 9435 9854
5th Prize Rs.100/-
0798 1409 1714 2334 2381 3076 3975
4088 8433 9115
6th Prize Rs.50/-
0039 1295 2402 3592 5513 6836 8458
0075 1389 2481 3688 5584 7100 8474
0275 1446 2538 3920 5619 7202 8660
0304 1472 2655 3960 5771 7232 8830
0329 1481 2834 3984 5787 7244 8983
0467 1618 2961 4245 5799 7275 9623
0563 1649 3008 4347 5832 7361 9758
0647 1696 3009 4480 5983 7377 9834
0771 1721 3021 4741 5986 7650 9851
0814 1723 3109 4773 6094 7931 9970
0854 1727 3309 4793 6140 8022
1013 1738 3312 4843 6316 8084
1140 1809 3323 4980 6350 8103
1184 1844 3361 5214 6668 8155
1270 2087 3579 5317 6801 8228

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:22/10/23

SWARNALAXMI SERIES Dr No:209
1st Prize Rs.50000/- 859148
2nd Prize Rs.7000/- 94536
3rd Prize Rs.3500/-
15813 26247 26948 37826 48234
59319 61218 61742 72653 94965
4th Prize Rs.200/-
0111 0189 5009 5092 7066 8170 8229
8906 9470 9931
5th Prize Rs.100/-
0063 1021 2107 2394 2424 7305 8211
8435 9204 9796
6th Prize Rs.50/-
0275 2418 4018 5517 6442 7813 8977
0422 3020 4123 5542 6499 7945 9228
0543 3171 4158 5575 6636 7955 9371
0811 3173 4236 5621 6666 7960 9438
1013 3264 4451 5719 6738 8071 9579
1026 3298 4618 5806 7128 8127 9640
1108 3359 4708 5920 7157 8226 9648
1181 3410 4737 5930 7184 8410 9689
1333 3424 4775 6017 7208 8508 9745
1375 3669 4969 6025 7219 8565 9764
1427 3858 5047 6110 7255 8613
1496 3862 5124 6162 7415 8746
1589 3869 5156 6176 7417 8759
1874 3930 5180 6220 7482 8818
2293 3964 5295 6316 7648 8886

DAY - LION SERIES Dr No:68
1st Prize Rs.50000/- 647238
2nd Prize Rs.7000/- 69356
3rd Prize Rs.3500/-
14325 25222 25796 36638 47593
58690 71450 82159 82986 93283
4th Prize Rs.200/-
0470 0901 4178 4530 4869 6168 6838
8423 9160 9253
5th Prize Rs.100/-
0276 0786 0844 3789 5115 5749 5890
6164 7206 9379
6th Prize Rs.50/-
0055 1412 2334 3571 5276 6945 8463
0197 1416 2344 3617 5285 6974 8577
0210 1431 2542 3618 5398 7034 8666
0299 1557 2591 3725 5502 7093 8728
0327 1605 2666 3964 5658 7100 8772
0350 1667 3006 4128 5663 7104 8951
0656 1704 3159 4143 5798 7379 9367
0812 1729 3193 4282 5864 7446 9434
0864 1912 3297 4580 5929 7860 9592
0865 1916 3311 4696 6060 7915 9993
0965 1962 3313 4771 6200 7971
1001 2090 3337 4779 6221 7981
1202 2119 3390 4797 6492 7995
1206 2237 3502 5223 6581 8107
1277 2287 3561 5271 6737 8386

# మేడిగడ్డ ప్రాజెక్టు భద్రతపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి

- రాష్ట్ర సంపదను కొల్లగొట్టి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు
- ప్రాజెక్టును పరిశీలించకుండా నేతలను అడ్డుకుంటున్నారు
- లక్షన్నరకోట్ల ప్రాజెక్టు పతనమవుతుంటే ప్రభుత్వం నుంచి స్పందన లేదు
- దసరా తరువాత రెండో లిస్టు.. ప్రచారం మరింత వేగవంతం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్ర సంపదను కొల్లగొట్టి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని, ప్రాజెక్టు అంచానాలు భారీ పెంచారని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రచారం చేసుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్మి బ్యారేజీకి సిబందించిన పిల్లర్లు కుంగాయన్నారు. ఇంజనీర్లు, రాజకీయా నాయకులు అక్కడికి వెళ్తే, వాళ్లను పరిశీలించకుండా అడ్డుకుంటున్నారన్నారు. లక్షన్నరకోట్ల ప్రాజెక్టు పతనవుతుంటే ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన రాలేదన్నారు. మా పార్టీ నాయకుడు ఈటల రాజేందర్ కుంగిన బ్రిడ్జిని పరిశీలించేందుకు వెళ్లారన్నారు. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన నిర్మాణం చేపట్టిన ఈప్రాజెక్టుపై ఇంజనీర్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ రోజు వారి అనుమానాలు నిజమేనని తెలుస్తుందన్నారు. ఇది ఇంజనీరింగ్ మార్వెల్ అని కెసిఆర్ బజ్జలు చరుచుకుంటున్నారన్నారు. 80వేల పుస్తకాలు చదివి, సూపర్ ఇంజనీరింగ్ అవతారమెత్తి, ఇంజనీరింగ్ నిపుణులు మాటలు ఖాతరు చేయకుండా ప్రాజెక్టు నిర్మించారన్నారు. ప్రాజెక్టు అంచనాలు భారీగా పెంచి రాష్ట్ర సంపదను కొల్లగొట్టారన్నారు. ప్రారంభించిన మూడు సంవత్సరాలలోనే ఈ ప్రాజెక్టులో కొంత భాగం కుంగిపోయిందన్నారు.

గతంలో గోదావరిలో వరదలు వచ్చినప్పుడు పంప్‌హౌజ్‌లు మునిగిపోయి, మోటార్లు మునిగివేల కోట్ల నష్టం వచ్చింది, ఇప్పుడు ప్రాజెక్టు కుంగిపోతున్నది, లోపాలు బయటపడుతున్నా యన్నారు. యేటా 400 టిఎంసిల నీటిని ఎత్తివేసి, రైతులకు అందిస్తా అన్న కెసిఆర్ గత ఐదు సంవత్సరాలలో రైతులకు ఎన్ని టిఎంసిల నీళ్ల అందించారో చెప్పాలన్నారు. గత ఐదు సంవత్సరాలలో 150 టిఎంసిల నీళ్ల ఎత్తిపోసి వాటిని మళ్లీ కిందకు వదిలారన్నారు. ఈ ప్రాజెక్టు సేఫ్టీపై వెంటనే సమగ్ర దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం డ్యామ్ సేఫ్టీ అథారిటీని పిలిచి ప్రాజెక్టును పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మొదటి లిస్టులో 52 మంది పేర్లను పార్టీ జాతీయ నాయకత్వం ప్రకటించిందన్నారు. మాజీ శాసనసభ్యులు, మాజీ ఎంపిలు, మున్సిపల్ చైర్మన్‌లు మొదటి జాబితాలో చోటు దక్కించుకున్నారన్నారు. దసరా తరువాత రెండో లిస్టు విడుదల అవుతుందనాన్నరు. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలోనప్రధాన ఐదు సభల్లో అమిత్ షా మూడు సభలలో పాల్గొన్నారు. ఈనెల అమిత్ షా 27 వస్తున్నారని, యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ కూడా రానున్నారన్నారు. దసరా తరువాత బిజెపి ఎన్నికల కార్యక్రమాలను మరింత వేగవంతంచేస్తామన్నారు. బిఆర్ఎస్‌పై ప్రజల్లో వ్యతిరేక ఉందని దాన్ని బిజెపికి అనుకూలంగా మార్చుకుంటామన్నారు.

తెలంగాణను గతంలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు పరిపాలించాయన్నారు. ఈరెండు కుటుంబ, అవినీతి పార్టీలకు అతీతంగా మోడి నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. కుటుంబ, అవినీతి పరిపాలన మీద తాము పోరాటం చేస్తున్నామని, బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు ప్రత్యామ్యాయంగా బిజెపికి అధికారం ఇవ్వాలని తాము ప్రజలను కోరుతున్నామన్నారు. వ్యక్తిగతంగా ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటరు కలుస్తామన్నారు. గత కొన్ని రోజులుగా అధికార పార్టీ ప్రత్యర్థులను వేదింపులకు గురిచేస్తుందన్నారు. తాను ఈ సందర్భంగా అన్ని స్థాయిలలో ఉన్న అధికారులను హెచ్చరిస్తున్నానని, మీరు ఏమాత్రం పాలక పార్టీ ఒత్తిడికి తలొగ్గద్దని, ఆ పార్టీ చెప్పినట్లు ప్రత్యర్థులపై కేసులు పెట్టవద్దన్నారు. ప్రభుత్వ ఒత్తిడులకు లొంగవద్దని, అధికారులు చట్ట ప్రకారం నడుచుకోవాలన్నారు. వారికి బిజెపికి అండగా ఉంటుందన్నారు. రాజాసింగ్‌కు చాలా కాలం తరువాత బిజెపి కార్యాలయానికి వచ్చారన్నారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపడంతో పాటు సస్పెన్షన్‌ను ఎత్తేసినందుకు నడ్డాకు దన్యవాదాలు తెలిపారు. జనసేత అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌తో ప్రాథమికగా కలిసామన్నారు. మాట్లాడటం, పొతుతన అంశం పార్టీ నిర్ణయం తీసుకుంటుందన్నారు.

## దసరా పండుగ సందర్భంగా ప్రజలకు సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 22:** దసరా పండుగను పురస్కరించుకుని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉన్నదని సిఎం అన్నారు. విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా జరుపుకుంటారని సిఎం తెలిపారు. దసరానాడు కుటుంబంలోని సభ్యులందరూ ఒకచోట గుమిగూడి సామూహికంగా సంబురాలు జరుపుకోవడం తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందని సిఎం అన్నారు. శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ తీసుకోవడం, పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమని సిఎం అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేందుకు,అగ్రపథాన కొనసాగించేందుకు విజయ దశమి స్ఫూర్తితో అలు పెరగని పోరాటం కొనసాగుతుందని సిఎం స్పష్టం చేశారు. తెలంగాణకు నిత్య విజయాలు కలిగేలా దుర్గామాత కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలనీ, ప్రజలందరికీ సుఖ సంతోషాలను ప్రసాదించాలని సిఎం కెసిఆర్ దుర్గామాతను ప్రార్థించారు.

## సిపిజిఇటి-2023 కౌన్సెలింగ్ సెకండ్ ఫేజ్‌లో 12,244 సీట్ల కేటాయింపు

### ఈ నెల 28 లోపు కాలేజీల్లో చేరాలి

### కన్వీనర్ పాండురంగారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 7 యూనివర్సిటీల్లో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)-2023 రెండో విడత సీట్ల కేటాయింపు పూర్తయింది. రెండో విడతలో 12,244 సీట్లను కేటాయించినట్టఉ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి ఆదివారం ఒక నప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, శాతావాహన, పాలమూరు, తెలంగాణ, జేఎన్‌టీయు, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయాల్లోని వివిధ పీజీ కోర్సులతోపాటు 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సుల ప్రవేశాల కోసం కౌన్సెలింగ్‌ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. 20,743 మంది వెబ్ ఆప్షన్లను ఇవ్వగా.. వారిలో 12,244 మందికి సీట్ల కేటాయింపు చేశారు. రెండో విడతలో సీటు పొందిన వారు ఈ నెల 28 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. అభ్యర్థులు తమ ఒరిజినల్ టీసీ(ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్)ని సమర్పించి కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది.

## లక్ష కోట్ల కాళేశ్వరం నీళ్లు గోదారిపాలు, నిధులు కల్వకుంట్ల వారిపాలు!

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన లక్ష కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్ల గోదావరి పాలు, నిధులు కల్వకుంట్ల వారి పాలు అంటూ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. దొరగారి కమిషన్ల కక్కుర్తికి పంప్‌హౌజ్‌లే కాకుండా ఏకంగా బ్యారేజ్‌లు కుంగుతున్నాయన్నారు. ప్రాజెక్టు కట్టిన నాలుగేళ్లకే మేడిగడ్డ బ్యారేజ్ కదిలిందంటే ఈ లోపమేంటో, ఆ దోపిడేంటో మరోసారి తేటతెల్లలైందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నాసిరకం అని చెప్పడానికి ఇంతకంటే పెద్ద సాక్ష్యం మరొకటి లేదన్నారు. లక్ష కోట్ల ప్రజా ధనాన్ని కాజేశారనడానికి మేడిగడ్డ కుంగడమే ఒక నిదర్శనం అన్నారు. మీ అవినీతికి దర్పాలే కాళేశ్వరం లోపాలు అన్నారు. తప్పులు కప్పిపుచ్చుకోవడానికి కుట్ర కోణం అని డ్రామాలు మొదలు పెట్టినా, ప్రాజెక్టు చుట్టూ పోలీసులను పెట్టి నిజాలు దాచిపెట్టినా, జరిగిన నష్టాన్ని బయటకు పొక్కకుండా నోర్లు మూయించినా మీ మానస పుత్రిక కాళేశ్వరం అంతా బోగస్ అని ఆధారాలతో తెలంగాణ సమాజానికి అర్థమైందన్నారు.

## ఖరీఫ్ మద్దతు ధరలు అంతంతే

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** ప్రస్తుత ఖరీఫ్ సాగుకు సంబంధించిన మద్దతు ధరలు రైతులకు అంతంత మాత్రంగానే లభించనున్నాయి. ప్రధానంగా పత్తి, మిర్చి ధరలు రైతులకు ఎంత వరకూ కలిసొస్తాయనేది సందేహాస్పదమే అవుతోంది. కేంద్రం ప్రకటించిన మద్దతు ధరల కన్నా మార్కెట్‌లో ధరలు కాస్త తక్కువగానే ఉండే పరిస్థితి కనినిస్తోందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఇతర వ్యవసాయ పంటల ధరలకు, 2023-24 వ్యవసాయ సీజనుకు గాను కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలకు మధ్య వ్యత్యాసం స్వల్పంగానే ఉండనుంది. చాలా పంటలు మద్దతు ధరకు కాస్త అటూ ఇటూగా ధరలు ఉండనున్నాయి. అయితే గత ఏడాది రైతులకు లభించిన ధరల కన్నా ఈ సారి పత్తి, మిర్చి అంచనాల్లో వ్యత్యాసం కనిపిస్తోందని అంటున్నాయి. గత రెండేళ్లుగా పత్తి క్వింటాలుధర 10 నుండి 15 వేల రూపాయల మధ్య ఉండగా, ఇప్పటికి 6 వేల రూపాయలకు తగ్గ లేదు. ఈ ఏడాది పత్తికి 6,620 నుండి 7,020 రూపాయలుగా కేంద్రం మద్దతు ధరలను నిర్ణయించింది. కానీ మార్కెట్ ఇంటిలిజెన్స్ అంచనా ప్రకారం పంట కోత సమయంలో 5,800 రూపాయలనుండి 6,750 రూపాయలు మాత్రమే ధర ఉండనుంది.

అలాగే గత పంట కాలంలో మిర్చి సాధారణ రకాలు 12 నుండి 15 వేల రూపాయలు మధ్య, ప్రత్యేక రకాలు 20 నుండి 35 వేల రూపాయల మధ్య ధర పలికాయి. కానీ ఈ ఏడాది పంట కాలంలో మిర్చి సాధారణ రకాలు 1,215 రూపాయల మధ్య, ప్రత్యేక రకాలు 2,035 రూపాయల మధ్య ధరలు పలికాయి. కానీ ఈ ఏడాది మిర్చి కోతల సమయంలో సాధారణ రకాలు 16,500 రూపాయల నుండి 19,550 రూపాయలు, ప్రత్యేక రకాలు 18 వేల రూపాయల నుండి, 22 వేల రూపాయల మధ్య ఉంటాయని అంచనా వేస్తున్నారు.

## జిహెచ్ఎంసి కార్యాలయంలో దుర్గాష్టమి పూజలు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్‌లో దుర్గాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేయర్ గద్వాల విజయలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దుర్గాష్టమి రోజు దుర్గామాతను పూజితే అన్ని బాధలు పోతాయని ప్రజల విశ్వాసం ఉందన్నారు. నగర ప్రజలు ఆయు, ఆరోగ్యాలతో సుఖ: సంతోషాలతో ఆనంద జీవితాన్ని గడపాలని దుర్గామాతను వేడుకుంటున్నట్లు తెలిపారు.

## బంగాళాఖాతంలో వాయుగుండం

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో వాయుగుండం చోటు చేసుకుంది. పారాదీప్‌కు 780 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతం అయింది. సోమవారం తెల్లవారు జాము లోపుగా ఇది బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశాం ఉన్నట్లు వతావరణ శాఖ తెలిపింది. ఈ తీవ్ర వాయుగుండం దిశ మార్చుకుని ఉత్తర ఈశాన్యం దిశగా పయనించనుంది. పశ్చిమబెంగాల్, బాంగ్లాదేశ్ వైపు ప్రయాణిస్తూ మరింత బలపడే వీలుందని హెచ్చరించింది. వాయుగుండం ప్రభావంతో వచ్చే మూడు రోజులు కోస్తాంధ్రాలో వర్షాలు పడతాయని, తెలంగాణలో చెదురు మదురు జల్లులు పడే వీలుందని వెల్లడించింది. అంతేకాకుండా తీరం వెంబడి 60 కిలోమీటర్ల గరిష్ట వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

## పెండింగ్ కేసుల పరిష్కారానికి సుప్రీంకోర్టు సూచనలు

### రాష్ట్రాల హైకోర్టులకు ఆదేశం

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి సుప్రింకోర్టు అన్ని రాష్ట్రాల హైకోర్టులకు పలు సూచనలు చేసింది. 2022 లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా 5 కోట్లకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నట్టు నమోదయ్యాయి. ఈ కేసుల్లో సగానికి పైగా కేంద్ర, రాష్ట్రాల కేసులే ఉన్నట్లు గుర్తించారు. వాటిని తగ్గించేందుకు సర్వోన్నత న్యాయస్థానం కృషి చేస్తోంది. శుక్రవారం పెండింగ్ కేసుల అంశం తమ ముందుకు విచారణకు వచ్చిన సందర్భంగా జస్టిస్ రవీంద్ర భట్, జస్టిస్ అరవింద్ కుమార్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి 12 సూచనలు చేసింది. హైకోర్టు సీజే నేతృత్వంలోని కమిటీ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించింది. సమన్లకు కాలపరిమితి విధించాల్సి ఉంటుంది. ట్రయల్ కేసులకు సంబంధించి ఇరుపక్షాల న్యాయవాదులు సంప్రదింపులు జరిపి గడువులోగా పరిష్కారమయ్యేందుకు కృషి చేయాల్సి ఉంటుంది. రాతపూర్వక స్టేట్‌మెంట్లకు 30 రోజులుగా కాలపరిమితి విధించాలి. ఐదు సంవత్సరాలకు పైబడి పెండింగ్‌లో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు సమీక్ష జరపాల్సి ఉంటుంది.

## ఐదు రాష్ట్రాల ఎన్నికల బహిష్కరణకు మావోయిస్టు పార్టీ పిలుపు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణతోపాటు ఛత్తీస్‌గఢ్, రాజస్తాన్, మధ్యప్రదేశ్, మిజోరాం రాష్ట్రాలకు త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను ప్రజ లు బహిష్కరించాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. ఈ మేరకు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ ఆదివవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం ఎన్నికల్లో పా ల్గొంటున్న పార్టీలన్నీ దోపిడీ పాలకవర్గాలు, సామ్రాజ్యవాదులు, దళారి నిరంకుళ పెట్టుబడిదారులు, బడా భూస్వాములకు ప్రాతినిథ్యం వహిస్తు న్నాయని ఆయన తెలిపారు. ఎన్నికల్లో పోటీచేస్తున్న పార్టీలన్నీ వీరి ప్రయోజనాల కాపాడేవేనని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి భారతదేశాన్ని హిందూ దే శంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని, ఇది దేశానికి ఎంతమాత్రం మంచిది కాదని ఆయన తెలిపారు. మావోయిస్టు పార్టీ ఐదు రాష్ట్రాలలో జరిగే ఎన్నికలను బహిష్కరించడంతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా ఇందులో పాలుపంచుకోవాలని ఆయన కోరారు. మావోయిస్టు పార్టీ నాయక త్వంలో కొనసాగుతున్న నూతన ప్రజాస్వామ్య విప్లవంలో భాగం కావాలని ఆయన ప్రజలను కోరారు. దీంతోపాటు ప్రజాగెరిల్లా యుద్ధంలోనూ భాగం కావాలని కోరారు.

## నవీన్ మిట్టల్‌తో ట్రెసా నేతల భేటీ

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** ఆఫీస్ సబార్డినేట్ల కేసును హైకోర్టు ముగించి వీఆర్‌ఏల నుంచి జూనియర్ అసిస్టెంట్లు, రికార్డ్ అసిస్టెంట్లు, ఆఫీస్ సబార్డినేట్లుగా పే స్కేల్ కల్పించడం పట్ల ట్రెసా అధ్యక్షుడు వంగా రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.గౌతమ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సీసీఎల్‌ఏ, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌ను కలిసి కోర్టు తీర్పు మేరకు వారికి ఎంప్లాయ్ ఐడీలు కేటాయించి వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు. అలాగే, ఆఫీస్ సబార్డినేట్లకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మిట్టల్ సానుకూలంగా స్పందిస్తూ వెంటనే తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశిస్తానని హామీ ఇచ్చారు.

## టిడిపి టిక్కెట్ల కసరత్తు పూర్తి

### 119 స్థానాల్లో పోటీకి యత్నం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 22:** తెలంగాణలో మొత్తం 119 స్థానాల్లో పోటీ చేసేందుకు టిడిపి తెలంగాణ శాఖ సన్నద్ధమైంది. పొత్తుల విషయంలో అధిష్ఠానం నుంచి ఎలాంటి స్పష్టత రానుందున అన్ని స్థానాల్లో పోటీ చేస్తేనే మేలని భావిస్తోంది. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం గతంలో నిర్వహించిన నేపథ్యంలో చాలా నియోజకవర్గాల్లో పార్టీ పుంజుకుందని భావిస్తోంది. అదీగాక ఇటీవల ఏపీలో పలు కేసుల కారణంగా జైలుకు వెళ్లిన నేపథ్యంలో తెలంగాణలో చాలా చోట్ల సానుభూతి పెరిగిందని టిడిపి తెలంగాణ శాఖ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ భావిస్తున్నారు. అదీగాక తెలంగాణలో ఉన్న సెట్లర్లంతా చంద్రబాబు అరెస్టును తీవ్రంగా తప్పుపట్టారు. ఐటీ ఉద్యోగులు పలు చోట్ల ధర్నాలు చేశారు. ఒకవేళ జనసేనతో పొత్తులు ఉంటే ఆ సీట్లను వదిలి మిగిలిన స్థానాల్లో టీడిపి పోటీ చేయనుంది. దసరా పండుగ తర్వాత కాసాని జ్ఞానేశ్వర్ ఏపీకి వెళ్లి చంద్రబాబును కలవనున్నారు. అధినేత నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చాకే టిక్కెట్లను ఖరారు చేయనున్నారు. తెలంగాణలో అన్నిచోట్ల పోటీ చేయడం వల్ల టిడిపి కేడర్‌లో ఉత్సాహం పెరుగుతుందని, పలు చోట్ల ఓడిపోయే అవకాశం ఉన్నప్పటికీ పార్టీ జెండా రెపరెప లాడుతుందని పార్టీ అధిష్ఠానం భావిస్తోంది. మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి కష్టాల్లో ఉన్న టిడిపిని వీడి బిఆర్ఎస్‌లోకి వెళ్లడం బాధాకరమని కాసాని ఆవేదన వ్యక్తం చేశారు. తర్వాత ఆదివారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పొలిట్‌బ్యూరో సభ్యులు,కేంద్ర రాష్ట్ర కమిటీ సభ్యులు,పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,నియోజకవర్గ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు. తెలుగుదేశంలో నూతన నాయకులు తయారవుతున్నారని, అందరం కలిసి కట్టుగా పార్టీని నిలబెట్టడానికి పనిచేద్దామన్నారు. గత ఏడాదిగా ఖమ్మంలో బహిరంగ సభ, కరీంనగర్ శంఖారావం సభ, 17 పార్లమెంట్ నియోజకవర్గాలలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు, మినీ మహానాడులు,ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద ప్రభుత్వ హామీలు వైఫల్యాలపై మహా ధర్నా వంటి కార్యక్రమాలు నిర్వహించినదని తెలిపారు. 119 నియోజకవర్గాలలో సైకిల్ గుర్తు బ్యాలెట్ పేపర్లలో ఉండాలనేది తన లక్ష్యమని పేర్కొన్నారు. జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడగా, టిటిడిపి మీడియా కోఆర్డినేటర్ బియ్యాని సురేష్ సమావేశాన్ని సమన్వయం చేశారు.

# నాణ్యతా లోపం వల్లే కుంగిన మేడిగడ్డ బ్యారేజి

- టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి
- తెలంగాణ ప్రజల సొమ్ము గోదావరిలో పోశారు: సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క
- అంబట్‌పల్లిలో మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికల వేళ మేడిగడ్డ బ్యారేజి వంతెన కుంగుబాటు ప్రతిపక్షాలకు ముఖ్యంగా కాంగ్రెస్‌కు ఒక ఆయుధంగా మారింది. మేడిగడ్డ బ్యారేజ్ వంతెనను పరిశీలించేందుకు వెళ్తున్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును అంబట్‌పల్లిలో పోలీసులు అడ్డుకున్నారు. కాళేశ్వరం డొల్లతనం మేడిగడ్డ బ్యారేజ్ వంతెన కుంగటంతో బయటపడింది, నాణ్యతా ప్రమణాలు పాటించకుండా ప్రభుత్వ ఖజానా కొల గొట్టడనికి ప్రాణహిత చేవెళ్ళ రీ డిజైన్ పేరుతో చేసిన కెసిఆర్ నిజస్వరూపం తెటతెల్లమైందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విమర్శించారు. న్యూఢిల్లీలో విలేఖరులతో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచానికే అద్భుతమని గొప్పలు చెప్పారు. రైతులను బస్సుల్లో తీసుకెళ్ళి ఆ ప్రాజెక్టు చూపించారు. చిన్నపాటి వరదలకు పంపు హౌజ్ మునిగి కోట్లల్లో నష్టం వాటిల్లింది. పంపుహౌజ్ మునిగినపుడు కాంగ్రెస్ నేతలను వెళ్ళనివ్వకుండా అడ్డుకున్నారు. ఇపుడు వరదలు లేకుండా బ్యారేజీ వంతెన కుంగిపోయింది. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని రాహుల్‌గాంధీ చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ కుటుంబంకు ఏటిఎంలా మారిందని మేం చెప్తూనే వున్నాం. కేంద్రప్రభుత్వం ఇప్పటికైనా విచారణ జరిపించాలి. కేంద్ర హోం మంత్రి, గవర్నర్ ఎన్నికల కమీషన్ మేడిగడ్డపై విచారణకు ఆదేశాలు జారీచేయాలి. మేడిగడ్డ సందర్శనకు అనుమతి ఇవ్వాలని ఎన్నికల కమీషన్‌ను కోరుతాం. కెటిఆర్ హరీష్ రావు కూడా మాతో అక్కడికి రావాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రహోంమంత్రి అమిత్‌షా,కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మేడిగడ్డ సందర్శించాలి. ప్రైవేట్ కంపెనీలు నిర్మించాయని దానితో సంబంధంలేదని ప్రభుత్వం తప్పించుకోవడం బాధ్యతా రాహిత్యం అవుతుంది. సంఘవిద్రోహక శక్తులు వున్నాయా మానవతప్పిదం వల్ల జరిగిందా దర్యాప్తులో చేయకుండా ఎలా ప్రభుత్వం నిర్ధారణ చేస్తుందని రేవంత్ నిలదీశారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌తో దర్యాప్తు చేయించాలి. కాళేశ్వరం పనులపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలి అని రేవంత్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం అవినీతిలో మొదటి దోషి కెసిఆర్ కుటుంబమేనని రేవంత్ ఆపాదించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా కాళేశ్వరం నిర్మాణ వ్యయంను కెసిఆర్, కాంట్రాక్టర్లు దోచుకున్నారని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతి జరిగిందని ఆరోపించిన బిజెపి మరి కెసిఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కెసిఆర్ ఇపుడు నోరుమెదపటం లేదేం: భట్టి విక్రమార్క**

తెలంగాణ సొమ్మును కెసిఆర్ గోదావరిలో పోశారు. ముప్పైవేల కోట్లతో పూర్తి చేయాల్సిన ప్రాజెక్టుకు లక్షకోట్ల రూపాయలు ఖర్చుచేశారు అని సిఎల్పి నాయకుడు భట్టి విక్రమార్క ఆవేదన చెందారు. కాళేశ్వరం ప్రాజెక్టు అద్భుతం అని కెసిఆర్ కెటిఆర్ పదేపదే అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచానికే తలమానికంగా గొప్పలలు చెప్పారు. గత ఏడాది వరదల్లో పంపుహౌజ్‌లు మునిగి కోట్ల నష్టం సంభవించింది. ఇపుడు నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మించడంతో బ్యారేజి కుంగినది. ముఖ్యమంత్రి చేసిన రీడిజైనింగ్ వల్లే కాళేశ్వరం నష్ఠదాయకంగా మారింది సిఎల్పి నేత విక్రమార్క విమర్శించారు,.ఇపుడు ముఖ్యమంత్రి నోరు మెదపడంలేదు ఎందుకో అని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం గుదిబండగా మారింది.

**ఆ ప్రాజెక్టును చూసేందుకు రాహుల్‌గాంధీ రావాలా? : శ్రీధర్‌బాబు**

కూలిపోతున్న కుంగిపోతున్న ప్రాజెక్టు మాడల్ చూసేందుకు రాహుల్‌గాంధీ రావా లా? బిఆర్ఎస్ ప్రభుత్వం రాహుల్ రావాలని సవాల్ విసిరాకు కదా ఇదే కదా మీ దొల్లతనం అని శ్రీధర్‌బాబు విమర్శించారు.ప్రజాస్వామిక బద్ధంగా ఈ ప్రాంత ప్రజాప్రతినిధిగా మేడిగడ్డలో ఏం జరిగిందో తెలుసుకోవడానికి వెళ్ళుతుంటే పోలీ సులు అడ్డుకున్నారు అని శ్రీధర్‌బాబు ఆవేదన చెందారు. మేడిగడ్డ గేట్లు కుంగిపోతున్నాయని తెలియడంతో ప్రజల్లో గందరగోళం భయాందోళలు చెందు తున్నారు. మేడిగడ్డ గేట్లు ఎత్తడం వల్ల నిన్న పాడిపశువులు, వ్యవసాయంకు ఆలంభనగా వుండే ఎడ్లు మేకులు కొట్టుకు పోయాయని ఇదే విధంగా అన్ని గేట్లు రేపు ఎత్తితే జనాలు కూడా కొట్టుకుపోతారని ఆయన ఆందోళన చెందారు. కాళేశ్వరంకు పెద్దఎత్తు



ప్రమాదం పొంచివుంది. అధికారులు కూడా స్పందించడంలేదు. రీడిజైన్ చేసి రివర్స్ లిఫ్టింగ్ ఎక్కడ కూడా సక్సెక్‌కాలేదు అని అనేక మంది నిపుణులు చెప్పినా పెడచెవినపెట్టింది. సంవత్సరం క్రితం గ్రావిటి కెనాల్, తరువాత బహుబలి యంత్రాలు మునిగిపోయినాయి. అంతార్జాతీయ పరంగా ప్రచారం కోసం ఈ నిర్మాణం చేశారు. బాహుబలి యంత్రాలు మునిగినపుడు కూడా జీవన్‌రెడ్డి సీతక్క, పోడెం వీరయ్య, జగ్గారెడ్డి నేను వెళ్ళడానికి ప్రయత్నిస్తే పోనివ్వలేదు. ఉప్పట్లకు పోనివ్వలేదు. వాస్తవాలు తెలుపాలని ప్రభుత్వం ముఖ్యమంత్రి ఇఎన్‌సి బాధ్యత తీసుకోవాలి.స్పెషల్ సిఎస్ బాధ్యత తీసుకోవడంలేదు వారు కనీసం రావడంలేదు. సాంకేతిక వైఫల్యం వల్ల జరిగింది. స్పెషల్ సిఎస్‌పైన ఇంజనీరింగ్ అధికారులపైన మొదటి చర్యలు తీసుకోవాల్సివుండే ఇప్పటికి నిమ్మకు నీరెత్తినట్లు వున్నారు. కాంట్రాక్టర్లను ఎందుకు కాపాడుతున్నారు. జవాబు లేని రువాబుతనం ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. మీడియాను, ప్రజలను పంపాలని కోరారు.

**శ్రీధర్‌బాబును అడ్డుకోవడం అప్రజాస్వామ్యం : జానారెడ్డి**

మేడిగడ్డ బ్యారేజి సందర్శనకు వెళ్లిన స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును అడుకోవడం సరైనది కాదు. బిఆర్ఎస్ ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తుంది. స్థానిక ఎమ్మెల్యే, స్థానిక ఇతర ప్రజాప్రతినిధులు కూడా వెళ్ళకుండా పోలీసు అడ్డుకుంటే ఎలా...? పశుసంపద నష్టం జరిగిందని జనం భయపడుతున్నారని తెలిస్తే ప్రజాప్రతినిధి వెళ్ళకుండా మీలా ఎలా గడిలోనే వుంటారు చెప్పు! మేడిగడ్డపై పూర్తిగా అధ్యయనం చేశాక మాట్లాడుతాను

# సీజ్ చేసిన మొత్తంలో రూ.10.89 కోట్ల విడుదల

## హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా ఆదివారం ఫ్లైయింగ్ స్క్వాడ్ రూ.3,00,000 నగదును సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ ద్వారా ఇప్పటి వరకు 1,18,03,970 నగదును సీజ్ చేసినట్లు, పోలీసు అథారిటీ ద్వారా రూ.99,37,143 సీజ్ చేయగా, రూ.38,22,67,149 నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. లా అండ్ ఆర్డర్ కింద లైసెన్సు ఆయుధాలను 66 సేకరించామని, సిపిఆర్‌సి కింద 40కేసులు, 107 బైండోవర్లు, 64 నక్కాస్, 34 నాన్‌బెయిలబుల్ వార్లు నమోదు అయ్యాయన్నారు.

కేంద్ర ఎన్నికల కమిషన్ అసెంబ్లీ రాష్ట్ర ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసినప్పటి నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఫ్లైయింగ్ స్క్వాడ్ పోలీసు శాఖ ద్వారా అక్రమంగా తరలిస్తున్న నగదు, బంగారం, వస్తువులు, మద్యం గంజాయి పట్టుకుని సీజ్ చేస్తున్నారన్నారు. అయితే ఎన్నికల సందర్భంగా నూతనంగా జిల్లా పిర్యాదుల కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. ఈ కమిటీ ద్వారా సీజ్ చేసిన మొత్తాన్ని సంబంధిత వ్యక్తులకు త్వరగా అందించేందుకు జాప్యం లేకుండా విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు.

ఈ కమిటీలో చైర్మన్‌గా హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ మధుసూధన్ మెంబర్ సెక్రటీగా శరత్‌చంద్ర, జిల్లా ట్రెజరీ అధికారి డిప్యూటీ డైరక్టర్ వసుంధర, జిహెచ్ఎంసి సానిటేషన్ జాయింట్ కమిషనర్ సంధ్య కమిటీ సభ్యులు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ నియమించారు. యితే ఇప్పటి వరకు సీజ్ చేసిన వాటిలో రూ.10.89కోట్ల విలువగల నగదు, బంగారు ఇప్పటి వరకు విడుదల చేసినట్లు తెలిపారు.

ఇప్పటి వరకు 95 కేసులు అప్పీల్‌కు రాగా 67 కేసులను కమిటీ విచారణ చేసి ఈ మొత్తాన్ని విడుదల చేసినందన్నారు. వీటిలో రూ.2.92కోట్ల రూపాయల నగదు కాగా, రూ.5.60కోట్ల విలువగల బంగారం, రూ.2.37కోట్ల వెండిని విడదుల చేసినట్లు తెలిపారు. 95 కేసులలో 67 పరిష్కారం కాగా, వీటిలో 12 మంది కేసులకు సంబందించి వ్యక్తులు హాజరు కాలేదన్నారు. ఇంకా 16 కేసులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిటీ చైర్మన్ మధుసూధన్ తెలిపారు.

వార్త

సాధారణమైన జీవనం, ఉన్నతమైన భావాలు కల మనిషి ధన్యుడు.

-వర్డ్స్‌వర్త్

# 'దసరా' కూడా వివాదమేనా?

ఏ శాస్త్రమైనా మథించిన కొద్దీ కొత్త విషయాలు ఆవిష్కరిస్తుంది. శాస్త్రాలను అధ్యయనం చేసిన పండితులు, స్వామీజీలు, పీఠాధిపతులు, ఇతర వైజ్ఞానిక సంపన్నులు వాటిలోని ఆంతర్యాన్ని, తమ మారిన కాల,మాన పరిస్థితులకు అనుగుణంగా సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో అందించాలి. అప్పుడే ఆ శాస్త్రాలపైన, వాటిని బోధించే పెద్దలపైన వీటన్నింటికి మూలమైన దైవంపైన విశ్వాసం మాత్రమే కాదు ఆరాధన కూడా పెరుగుతుంది. ఇందులో దైవం కంటే ఈ పెద్దల పాత్రే కీలకం. అందుకే వారు ప్రవచించడం, ప్రబోధించడమే కాదు వీలైనంత వరకు ఆచరించి చూపించే విధంగా ఆదర్శప్రాయంగా వారి ప్రవర్తన ఉండాలి.అందుకు భిన్నంగా వారి ప్రవర్తన ఉన్నట్లు ప్రజలు భావిస్తే, గ్రహిస్తే,వారి బోధనలకు విశ్వసనీయత ఉండదు. అందుకే కొందరు పీఠాధిపతులకు, మఠాధిపతులకు, స్వాములకు ఎక్కడలేని ప్రజాదరణ ఉండి జనం వారి ప్రవచనాలను వినేందుకు తండోప తండాలుగా తరలివస్తుంటారు. మరికొందరు స్వామీజీల ప్రసంగాలకు రాజకీయ సమావేశాలకు తరలించినట్లు కూలిజనాన్ని తరలించాల్సి వస్తున్నది. వాస్తవంగా భారతీయ సంస్కృతిలో శాస్త్రాలకు కొరత లేదు. అన్నింటికి నిర్దిష్టమైన విధి విధానాలున్నాయి. ఏది ఎప్పుడు చేయాలనే వివరాలను చాలాస్పష్టంగా శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. అర్థం చేసుకొని అన్వయించడంలోనే అసలు విషయం దాగి ఉంది. తెలుగు ప్రజలకు ఎన్నో పండుగలున్నాయి. అందులో దసరా, దీపావళి, సంక్రాంతి, ఉగాది లాంటి ముఖ్యపండుగలను పేర్కొనవచ్చు. తెలంగాణకు సంబంధించి దసరా పండుగ అత్యంత ముఖ్యమైన వాటిలో ఒకటిగా చెప్పొచ్చు. అలాంటి పండుగను ఏ రోజు చేసుకోవాలన్న విషయంలో ఎంతటి వివాదాస్పదం చేస్తున్నారో చూసి సామాన్యులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ నెల 23వ తేదీ సోమవారం నాడే దసరా పండుగ చేసుకోవాలని కొందరు శాస్త్రజ్ఞులంటే మరికొందరు 24వ తేదీ మంగళవారం నాడే పండుగను ఆచరించాలని అంటున్నారు. ఇలా పండుగల వివాదం రావడం ఇది మొదటిది కాదు. చివరిది కూడా కాకపోవచ్చు. ఉగాది విషయంలో ఎన్నోసార్లు అభిప్రాయబేధాలు ఏర్పడ్డాయి. అయితే ఇందులో పాలకులపాత్ర కీలకమైంది. వారి ఆదేశాల మేరకు నిర్ణయాలకు అనుగుణంగా ఆయా రాష్ట్రాల్లోని ప్రజలందరూ పండుగ చేసుకుంటారని చెప్పడం లేదు. సెలవు ప్రకటించే అధికారం పాలకుల చేతుల్లో ఉంటుంది. కనుక వారి నిర్ణయాలకు కొంత ప్రాముఖ్యత ఉంటుంది. ఎవరిని అడిగి, ఎవరి సలహా సంప్రదింపుల మేరకు పాలకులు నిర్ణయం తీసుకున్నారో కానీ ఈ నెల 24న మంగళవారం దసరా పండుగ నిర్ణయించి జనవరిలో విడుదల చేసిన ప్రభుత్వ సెలవుల క్యాలెండర్‌లో ప్రకటించారు. కొన్ని క్యాలెండర్‌లలో, పంచాంగంలో కూడా మంగళవారంగా నిర్ణయించారు. తీరా పండుగ వచ్చే సమయానికి మంగళవారం కాదు 23వ తేదీ సోమవారమే పండుగ అని వాదనలు ఎక్కువయ్యాయి. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఈ వివాదం జోలికిపోకుండా రెండు రోజులు పండుగ చేసుకునేలా సోమ, మంగళ వారాలు సెలవు ప్రకటించారు. ఇలాంటి నిర్ణయాల్లో వివాదాలు లేవనెత్తడం, ప్రజల్లో ముఖ్యంగా హిందూమత సంప్రదా యాలను, దైవాలను విశ్వసించే వారిలో ఎలాంటి ప్రభా వం చూపుతుందోనన్న విషయం పండితులు, స్వామీజీలు ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరుగుతున్నా అంతకు రెట్టింపు స్థాయిలో పెరుగు తున్న మానసిక ఒత్తిడుల నుంచి బయటపడి ప్రశాంతత కొరకు దైవంపట్ల మొగ్గు చూపే వారిసంఖ్య క్రమేణా పెరుగుతున్నది. గతంలో యాభై, అరవై యేళ్ల దాటినవారే గుడికి వెళ్లేవారు. ఈ వయసులో గుడులు, గోపురాలెందుకని పిల్లలను వారించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. వయసుతో నిమిత్తం లేకుండా చిన్నా,పెద్ద అందరూ దేవాలయాలకు వెళ్తున్నారు. దేవుడికి సమర్పించుకునే కానుకలు ఏమేరకు సద్వినియోగం అవుతున్నాయోనన్న అనుమానాలు పట్టించుకోకుండా కోట్లాది రూపాయలు సమర్పించుకుంటున్నారు. అదే సమయంలో దేవుడి సొమ్మును దిగమింగే స్వాహాకారుల సంఖ్య కూడా పెరుగుతున్నది. మఠాధిపతులు,స్వామీజీలు, సంతులు, యోగులు, సిద్ధాంతులు, తదితర పెద్దలందరూ పెద్దమనసుతో ఆలోచించాలి. చిన్న చిన్న విషయాల్లో వివాదాలకు దిగి ఒకరినొకరు తులనాడుకొని చులకనచేసుకుంటే ఆ ప్రభావం మొత్తం సమాజంపైనే పడుతుందనే విషయాన్ని విస్మరించరాదు. రాజకీయ నేతలు, పాలకుల మెప్పుకోసం కొందరు స్వామీజీలు, పంచాంగకర్తలు శాస్త్రాలను కూడా వక్రీకరించడంలో పోటీపడుతున్నారనే అభిప్రాయం జనంలో రానురాను బలపడుతున్నది. సమాజానికి ఏమాత్రం మంచిది కాదు. సంసారనిమగ్నుడైన మానవుని మనోవ్యాకులతను పోగొట్టేందుకు సుఖదుఃఖాలను సమానంగా చూసేందుకు పాపపుణ్యాలను వివరించి వాటివల్ల సంభవించే ఫలితాలను తెలిపి సన్మార్గంలో నడిపేందుకు సనాతన ధర్మ కర్మిష్టులైన మన పూర్వులు ఎన్నో గ్రంథాలు రచించారు. సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో తత్వరహస్యాలతో ఎన్నో ఇతిహాసాలు అందించారు.వీటి ప్రామాణికతను, ప్రాముఖ్యతను వివరించడంలో, ప్రజలకు అందించడంలో ఈ పెద్దలు పోటీపడాలి. అంతేకాదు కోట్లాది మందికి సంబంధించిన ఇలాంటి విషయాల్లో నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఆధ్యాత్మికవిద్యలో ఆరితేరి పంచాంగశాస్త్రం పట్ల సమగ్ర అవగాహన ఉండి సత్ప్రవర్తన కలిగి ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాలకు తలొగ్గని, జనాదరణ పొందిన పండితుల సలహాల మేరకు నిర్ణయాలు తీసుకోవాలి.

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశలేనివాడు మనిషిగా మనలేడు.



పెంట్రో

ఒక మనిషిని అతని శత్రువులను బట్టి మాత్రమే గాక, స్నేహితులను బట్టి కూడా నిర్ణయించాలి.



జోసెఫ్ కన్రాడ్

## ప్రజావాక్కు

### ప్రకృతిని కాపాడుకుందాం

మనిషి దురాలోచనతోనే ప్రకృతినాశనం అవుతోంది. ఫలితంగా గుండె నిండా గాలి పీల్చుకున్న ప్రతిసారీ చిటికెడు కాలుష్యాన్ని కూడా ఊపిరితిత్తుల్లో నింపుకుంటున్నాం. మనవల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లడంతో అకాల వర్షాలు పంటలను మింగేస్తున్నాయి.మండే ఎండలకు భూగర్భజలాలు అడుగంటిపోయి, తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు దొరకడం గగనమైపోతోంది. ప్రకృతి మనుషుల అవసరాలు తీర్చగలదు కాని అత్యాశలను తీర్చలేదు.అభివృద్ధి పేరుతో సమూలంగా సంపదను దోచేస్తున్నారు. మాయమైపోతున్న అడవులు, పరిసరాలు కోల్పోతున్న పచ్చదనం,ఎండిపోయి జీవకళలేని నదులు ఈ దోపిడీకి ప్రత్యక్ష సాక్ష్యులు.ఎండలు మండిపోతుండడంతో కాలుష్యం బాధిస్తోంది. ఒకపక్క అకాలవర్షాలు, మరోపక్క అడవిలో మంటలు ఇవన్నీ చూస్తుంటే మనిషిమీద ప్రకృతి ప్రతిదాడి చేస్తోందనని పిస్తోంది. ఇంత జరుగుతున్నా మనుషులకు చీమ కుట్టినట్టయినాలేదు.పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మనిషి ప్రకృతితో యుద్ధం చేయడం ఆపి సహజీవనం చేయడం నేర్చుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### పార్టీలతో గందరగోళం

తమ మానాన తాము పాలన చేసుకుంటుంటే వారిని డిస్టర్బ్ చేయడానికి ప్రజలను కన్‌ఫ్యూజన్‌లో పడేయడానికి ఈ మధ్య చాలా మంది బయలుదేరుతున్నారు. పాలకులపై ఉన్న కోపం అయిష్టంతో వారిపై అడ్డదిడ్డమైన విమర్శలు చేస్తున్నారు. అధికారంలోంచి దింపటమే లక్ష్యంగా పని చేస్తున్నారు. రాజకీయ ప్రవేశానికి ఎటువంటి అర్హత అవసరం లేకపోవడంతో ఎవరు పడితే వారు పార్టీలు పెట్టుకుంటూ జనంమీద పడుతున్నారు.

-రాశి, హైదరాబాద్

### చట్టానికి తూట్లు

వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి వినియోగించుకోవడానికి ముందు ఆయా వ్యక్తులబేషరతు అంగీకారాన్ని కంపెనీలు తీసుకోవడం తప్పనిసరి అని 'డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్' చట్టం స్పష్టంచేస్తోంది.సదరు వ్యక్తులకు తమ వివరాలను దేని కోసం వినియోగిస్తున్నారన్న దానిపై కంపెనీలు పూర్తి స్పష్టత ఇవ్వాల్సి ఉంటుంది. దేని కోసం వివరాలను సేకరించారో ఆ పనికోసమే వినియోగించాలి.అయితేవినియోగదారుల వ్యక్తిగత డేటాను అనధికారికంగా సేకరిస్తున్న కొన్ని సంస్థలు వాటిని ఇతర కంపెనీలకు అమ్ముకుంటూ డిపిడిపి చట్టానికి తూట్లు పొడుస్తున్నాయి. కొన్నిసార్లు ఈడేటా విదేశాలకు కూడా అక్రమంగా తరలిపోయిందని పలు ఘటనలు తెలియచేస్తున్నాయి.

-ఎన్. రామ్‌కిశోర్, శ్రీకాకుళం

### వేగం మన పాలిట శాపం

వేగం థ్రిల్లింగ్‌గా, ఆసక్తికరంగా ఉంటుంది. కానీ అది మన ప్రాణాలను అనంత వాయువుల్లో కలిపివేస్తుంది. ప్రతి యేడాది రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల బారినపడి వేలాది మంది మృత్యువాతపడటం అనేది సర్వసాధారణ విషయంగా మారిపోయింది.విచ్చలవిడిగా మత్తుమందు సేవించి డ్రైవింగ్‌కు ఉపక్రమించడం, వేళకాని వేళ రోడ్డు ప్రయాణాలకు బయలుదేరడం ఈ రెండు కూడా మనిషి ప్రాణాలు నిర్దాక్షిణ్యంగా కబళించివేసే తీవ్ర హానికరమైన అంశాలే. ముఖ్యంగా ఈతరం యువత పెద్దలు చెప్పే విషయాలను పెడచెవిన పెడుతూ వేగంగా వెళ్లడమే తమ అభిమతం అంటూ ఏ మాత్రం జాగ్రత్తలు పాటించకుండా బైకులపై జెట్ స్పీడ్ వేగంతో దూసుకుపోతూ, బైక్, కార్ల రేసులు పెట్టుకొని మరీ వేగానికి మారు పేరైన వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లా ఢీ అంటే ఢీ అంటూ దుస్సాహసానికి ఒడిగడుతూ తమ ప్రాణాలను తామే చేజేతులారా హరించుకుంటుండటం, ఇతరుల ప్రాణాలను సైతం కబళిస్తుండటం అత్యంత బాధాకరం, విషాదకరం.

-బి.మధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### సాధారణ బోగీల సంఖ్యను పెంచాలి

భారతదేశంలోని రవాణా వ్యవస్థలో రైల్వే వ్యవస్థ అతిపెద్దది. నిత్యం వేలమందికిపైగా ప్రయాణికులు రైళ్లలో ప్రయాణిస్తున్నారు. ప్రతిరోజు కొన్నివేల కోట్ల రూపాయల ఆదాయం రైల్వే వ్యవస్థకు వస్తుంది. అయితే ఇప్పుడున్న అన్ని రైళ్లలో సాధారణ బోగీలుచాలాతక్కువగా ఉంటున్నాయి.కొన్నిసంవత్సరాల నుంచి వీటి సంఖ్యను కేంద్ర ప్రభుత్వం పెంచడం లేదు. అందువల్ల ప్రజలు చాలాఇబ్బందులు పడాల్సివస్తోంది.ముఖ్యంగా పండుగ రోజుల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల అదనపురైళ్లను ప్రభుత్వం ఏర్పాటుచేస్తుంది.దీనివల్ల ఎటువంటి ప్రయోజనం ఉండడంలేదు.నిన్న ప్రధానమంత్రిదేశంలోనే తొలి ఒరిజినల్ ర్యాపిడ్ ట్రాన్సిట్‌సిస్టమ్ కారిడార్‌ను ప్రారంభించారు.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### కోతుల బెడద తగ్గేదెలా?

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోని గ్రామాలలో కోతుల బెడద తీవ్రరూపం దాల్చుతుంది.ముఖ్యంగా ఉమ్మడివరంగల్ జిల్లాలో కోతుల బాధ ప్రజలను తీవ్రఇబ్బందులకు గురిచేస్తూ ఉన్నాయి. కోతులు విపరీతంగా తమ సంతతని పెంచుకుని నానా రభస చేస్తున్న సంఘటనలు కోకొల్లలు. ప్రతియేటా ఈ వానరముల ధాటికి తట్టుకోలేక పలు గ్రామాల ప్రజలు వలసపోతున్న సందర్భాలు కూడా ఉన్నాయి.

-కె.సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక వృద్ధి అంకెలలో కాదు ఆకలి తీర్చడంలో రావాలి

**నివేదికలో వెలుగు చూసిన లోపాలను సరిచేసుకునే ప్రయత్నానికి బదులుగా నివేదికను తిరస్కరించడం ప్రభుత్వ అసహనానికి అద్దంపడుతోంది.సామాజిక,ఆర్థిక తారతమ్యాలు, ప్రబలి పోయిన పేదరికం, తగినంత ఆహారాన్ని తీసుకో లేకపోవడం, పోషక విలువలున్న ఆహారం అందుబాటులో లేకపోవడం, ఆరోగ్య పరిరక్షణా కొరత,లోపభూయిష్టమైన వ్యవసాయ పద్ధతులు,ఆహార పంపిణీ విధానాలు, లింగ అసమానతలు వంటివి ప్రపంచ ఆకలి సూచిలో భారతదేశ స్థానాన్ని దిగజార్చడానికి తీవ్ర ప్రభావాన్ని చూపిన అంశాలని పాలకులు గమనించి సార్వజనీయ ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతంచేయడం వంటి ప్రత్యామ్నాయ విధానాలను రూపొందించి అమలు చేయాల్సిన తరుణమిది.**

జి.కిషోర్ కుమార్

అంతర్జాతీయంగా, జాతీయంగా, ప్రాంతీయంగా నిర్దిష్ట సంవత్సరకాలంలో పేదరికస్థాయిని ట్రాక్ చేయడానికి, ఆకలి తీరుతెన్నులు కొలవడానికి ప్రపంచ ఆకలి సూచీ అనేది ఒక ముఖ్యమైన సాధనంగా పరిగణిస్తారు. విలువ, నాణ్యత, వాస్తవికత, అంతర్జాతీయ సంస్థల గణాంకాల ప్రామాణికత వంటి శాస్త్రీయ ప్రమాణాలతో నిర్ధారించబడిన 'గ్లోబల్ హంగర్ ఇండెక్స్' నివేదిక ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. ప్రపంచవ్యాప్తంగా ఆకలిని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలనేదే ఈనివేదిక లక్ష్యం. ఆహారం సరిపడినంతగా దొరకకపోవడం, మొత్తం జనాభాలో పోషకాహార లేమితో ఉన్న జనాభా ప్రాతిపదికన నిర్ధారించే పోషకాహార లోపం (అండర్ నరిష్‌మెంట్),5సంవత్సరాలలోపు పిల్లల్లో ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం (చైల్డ్ స్టన్‌టింగ్),5 సంవత్సరాలలోపు పిల్లల్లో తీవ్రమైన పోషకాహారలేమి వల్ల వయసుకు తగిన ఎత్తు లేకపోవడం (చైల్డ్ వాస్టింగ్), 5 సంవత్సరాలోపు సరిపడ పోషకాహార లేమి వలన అనారోగ్యమైన వాతావరణం వలన జరుగుతున్న శిశుమరణాలు (చైల్డ్ మోర్టాలిటీ) వంటి నాలుగుకీలక సూచికలను కొలమానంగా పరిగణనలోకి తీసుకుని ప్రపంచ ఆకలి సూచీని లెక్కిస్తారు. వెయిటేజ్‌పరంగా విశ్లేషించినప్పుడు హంగర్ ఇండెక్స్‌లో పోషకాహార లోపానికి 1/3, చైల్డ్ స్టన్‌టింగ్‌కు 1/6, చైల్డ్ వాస్టింగ్‌కు 1/6, శిశుమరణాలకు 1/3 వంతుగా ఇమిడి ఉంటుంది.ఆకలిసూచి తీవ్రతను 100 పాయింట్ల స్కేలు ప్రాతిపదికన నిర్ధారిస్తారు. స్కేలులో స్కోరు '0' ఉంటే ఆకలి లేని పరిస్థితులు, '100' ఉంటే ఘోరమైన పరిస్థితులు నెలకొని ఉన్నట్లుగా భావిస్తారు. ఈ స్కోరు 9.9 లేదా అంతకంటే తక్కువ వుంటే 'తక్కువగా' ఉందని, 10-19.9 మధ్య ఉంటే 'మోస్తరుగా' ఉందని, 20-34.9 మధ్య ఉంటే 'తీవ్రంగా' ఉందని, 35-49.9 ఉంటే 'ఆందోళనకరమని' 50 లేదా అంతకంటే ఎక్కువస్కోర్ నమోదు అయితే 'అత్యంత ఆందోళనకరమని' నిర్ధారిస్తారు. ఐర్లాండ్‌కు చెందిన కన్‌సర్న్ వరల్డ్‌వైడ్, జర్మనీకు చెందిన 'వెల్త్ హంగర్ లైఫ్' సంయుక్తంగా వివిధ గణాంకాల సూక్ష్మపరిశీలన అనంతరం నిపుణుల సమూహంతో తయారు చేసి 2006 నుంచి ప్రతియేటా ఈ నివేదికను విడుదల చేస్తున్నాయి. అక్టోబరు 12, 2023వ తేదీన ఈ రెండు నాన్-గవర్నమెంట్ యూరోపియన్ ఆర్గనైజేషన్స్ 'గ్లోబల్ హంగర్ ఇండెక్స్-2023'ను విడుదల చేశాయి. గణాంకాలకు సంబంధించిన వివరాలను ప్రపంచ బ్యాంకు, ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునిసెఫ్, ఎఫ్ఎఓ, డిహెచ్ఎస్,యూఎన్ఐజిహెచ్ఇ వంటి అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన సంస్థలు ప్రచురించిన నివేదికల ఆధారంగా పరిగణనలో తీసుకోబడినాయి. 125 దేశాలను పరిగణనలోకి తీసుకుంటే 28.7హంగర్ స్కోరుతో భారతదేశం 111వ స్థానంలో నిలిచింది. గత యేడాదితో పోలిస్తే మరొక నాలుగు స్థానాలకు దిగజారింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక ప్రకారం ఆకలి ప్రమాదకరస్థాయిలో ఉన్న 40దేశాల జాబితాలోభారతదేశం చేరడం శోచనీయం. మొత్తం 125దేశాల జాబితాలో ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లో పోషకాహార లేమితో ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడమనే సూచిక (చైల్డ్ స్టన్‌టింగ్)లో 18.7 శాతంగా నమోదై ప్రపంచంలోనే భారతదేశం అత్యధిక స్థాయిలో నిలవడం ఆందోళనకరం. పిల్లల పోషకాహారలేమికి సంబంధించిన అన్ని సూచికలలో చైల్డ్‌వాస్టింగ్ అనేది తీవ్రమైనదిగా పరిగణించబడుతుంది. ఏదైనా దేశంలో ఇది 15శాతం కంటే ఎక్కువ ఉంటే అత్యంత ఆందోళనకరమైన అంశంగా భావించబడుతుంది. చైల్డ్ వాస్టింగ్ సూచికలో 16.6 శాతంగా నమోదై, పోషకాహార లోప తీవ్రతను ప్రతిబింబించింది. 35 శాతం కంటే ఎక్కువ మంది



పిల్లలు ఈ జాబితాలో ఉన్నారు. ఐదు సంవత్సరాలలోపు శిశుమరణాల రేటు 3.1 శాతంగా నమోదైంది. 15-24 సంవత్సరాల యుక్త వయస్సు కలిగిన మహిళల్లో రక్త హీనతకు సంబంధించిన సూచికలో ప్రపంచంలోనే అధికంగాభారతదేశంలో 58.1 శాతంగా ఉండడం ప్రమాద తీవ్రతకు సంకేతం. ప్రపంచ ఆకలి సూచీలో భారతదేశం తర్వాత తైమూర్, అఫ్ఘానిస్థాన్, హైతి, గునియా, లిబియా, కాంగో, సూడాన్, బురుండి, సోమాలియా, ఎమెన్, మడగాస్కర్, సెంట్రల్ ఆఫ్రికా వంటి 16దేశాలు మాత్రమే ఉండడం గమనార్హం. భారతదేశానికి పొరుగుదేశాలైన పాకిస్థాన్(102), బంగ్లాదేశ్ (81), నేపాల్ (69), శ్రీలంక (60) ర్యాంకులతో మన కంటే ముందునిలిచాయి. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక వెల్లడించిన వివరాల ప్రకారం 9దేశాలు అత్యంత ప్రమాదకర స్థాయిలోను, 34 దేశాలు ఆకలి తీవ్రతతోనూ ఉన్నాయి.ఆకలిని తగ్గించే ప్రయత్నాలలో స్తబ్దత ఏర్పడిందని,2015 నాటి స్కోర్ 19.1 శాతంగా ఉండగా మధ్యలో కొంత మెరుగుదల సాధించినప్పటికీ ఆకలి సూచీ పోకడలలో తీవ్రత పునరావృతమై తిరిగి 18.3 శాతానికి చేరిందని, 2017 నుంచి పౌష్టికాహార లోపం ఉన్న ప్రజల సంఖ్య 572 మిలియన్ల నుంచి క్రమేపి పెరిగి సుమారు 735 మిలియన్ల స్థాయికి చేరిందని నివేదిక ఉటంకించింది.కరోనా మహమ్మారి, అంతర్జాతీయ సంఘర్షణలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, వాతావరణ మార్పులు వంటి సవాళ్లు ఈ స్తబ్దకు కారణాలని అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదికను భారత ప్రభుత్వం తిరస్కరించింది.ఇది ఆకలి లెక్కలలో లోపభూయిష్టమైన పద్ధతులను అవలంబించిందని అభివర్ణించింది. కేవలం మూడువేల మంది నమూనాగా నిర్వహించిన సర్వేతో పౌష్టికాహార లోపాన్ని నిర్ధారించడం అర్థరహితమని ఆరోపించింది. మహిళా, శిశు సంక్షేమశాఖ, నివేదికలోని మూల్యాంకన పద్ధతిలో తీవ్ర లోపాలున్నాయని, మొత్తం నాలుగు సూచికలలో మూడు పిల్లల ఆరోగ్యానికి సంబంధించినవని, ఇది మొత్తం జనాభాకు ప్రాతినిధ్యం కాదని పేర్కొంది.నివేదిక విశ్వసనీయత ప్రశ్నార్థకంగా ఉందని, ప్రభుత్వ పోషణ్ ట్రాకర్ ప్రకారం చైల్డ్ వాస్టింగ్‌కు సంబంధించిన 7.2 శాతం ఉండగా నివేదిక ఇచ్చిన గణాంకాలలో 18.7 శాతం చూపారని విమర్శించారు. ప్రభుత్వ విమర్శలను నిశితంగా విశ్లేషిస్తే వాటి వాదనలలో పసలేదనేది ప్రస్ఫుటమవుతోంది. ప్రభుత్వం తానిచ్చిన నేషనల్‌ఫ్యామిలీ హెల్త్‌సర్వే 2019-2021కి సంబంధించి ఇచ్చిన గణాంకాలలో చైల్డ్ వాస్టింగ్ 19.3 శాతంగా, చైల్డ్ స్టన్‌టింగ్ 35.5శాతంగా ఉంది. ఎస్ఓఎఫ్ఐ-2023 నివేదిక ప్రకారం కూడా భారతదేశంలో 24 కోట్ల మంది ప్రజలు పోషకాహారలేమితో ఉన్నారని తేల్చింది. ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ ప్రపంచ నివేదిక 2023లో కూడా ఇది 16.6 శాతంగా ఉన్నది. ప్రజలకు ఆహారాన్ని హక్కుగా అందించే కృషిలో భాగంగా 'ఈట్ రైట్' రక్తహీనత,పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు 'పోషణ్', ప్రసూతి సమయంలో ప్రయోజనాలను అందించేందుకు ప్రధాన మంత్రి 'మాతృ వందన యోజన', ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార ధాన్యాలను లబ్ధిదారులకు అందించేందుకు నిర్దేశించిన 'జాతీయ ఆహారభద్రతా చట్టం' రెండు సంవత్సరాలోపు శిశువుల పరిరక్షణకు 'ఇంద్రప్రస్థ, బడి పిల్లలకు 'మధ్యాహ్నభోజన పథకం' ఆహార ధాన్యాల సరఫరాకు సంబంధించి ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన' వంటి వివిధపథకాలు, కార్యక్రమాలు, చర్యల ద్వారా ఆకలిని తగ్గించి, పోషకాహారాన్ని పెంచే ప్రయత్నాలు చేస్తున్నామని ప్రభుత్వం చేస్తున్న ప్రచారార్భటంలోని డొల్లతనాన్ని ప్రపంచ ఆకలి సూచీలో భారతదేశ స్థానం బహిర్గతం చేసింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ లెక్కించడానికి ప్రాతిపదికగా ఉన్న 4సూచికలు ఐక్యరాజ్యసమితి లక్ష్యాలుగా పెట్టుకున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగమనేది విస్మరించలేం. ప్రపంచ ఆకలి సూచీ లెక్కించే పద్ధతి కూడా ప్రపంచదేశాలతో ఆమోదించబడి కాలపరీక్షకు నిలిచిందనేది గమనార్హం. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ వివిధ కీలక సూచికలు భారతదేశంలో నెలకొనిఉన్న ఆకలి తీవ్రతను పోషకాహారలేమిని పొంచిఉన్న సవాళ్లను పాలకుల ముందుంచాయి. దేశ ప్రజల భవిష్యత్ ప్రయోజనాల దృష్ట్యా పోషకాహార లోపాన్ని సరిచేసుకోవాల్సిన అవశ్యకతను ఈ నివేదిక నిక్కచ్చిగా వెలిబుచ్చింది. నివేదికలో వెలుగు చూసిన లోపాలను సరిచేసుకునే ప్రయత్నానికి బదులుగా నివేదికను తిరస్కరించడం ప్రభుత్వ అసహనానికి అద్దంపడుతోంది.సామాజిక,ఆర్థిక తారతమ్యాలు, ప్రబలి పోయిన పేదరికం, తగినంత ఆహారాన్ని తీసుకో లేకపోవడం, పోషక విలువలున్న ఆహారం అందుబాటులో లేకపోవడం, ఆరోగ్య పరిరక్షణా కొరత,లోపభూయిష్టమైన వ్యవసాయ పద్ధతులు,ఆహార పంపిణీ విధానాలు, లింగ అసమానతలు వంటివి ప్రపంచ ఆకలి సూచిలో భారతదేశ స్థానాన్ని దిగజార్చడానికి తీవ్ర ప్రభావాన్ని చూపిన అంశాలని పాలకులు గమనించి సార్వజనీయ ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతంచేయడం వంటి ప్రత్యామ్నాయ విధానాలను రూపొందించి అమలు చేయాల్సిన తరుణమిది.●

# ఉచిత పథకాలతో ఊదరగొడుతున్న పార్టీలు

ఫిరోజ్ ఖాన్

బిఆర్ఎస్ ఎట్టకేలకు తన మేనిఫెస్టోను విడుదలచేసింది. కాంగ్రెస్ ఇప్పటికీ కసరత్తు చేస్తూనే ఉన్నది. మేనిఫెస్టో తయారీలో బిజెపి కమిటీ నిమగ్నమై ఉంది. అయితే పార్టీల హామీలు చూస్తే హర్రాస్ పాటలా కనిపిస్తున్నాయి. ఒకరు మహాలక్ష్మి పేరుతో నెలకు రూ. 2500ఇస్తామంటే, మరొకరుసౌభాగ్యలక్ష్మి పేరుతో రూ.3000 మహిళలకు జీవన భృతికిందఇస్తామంటున్నారు. ఒకరు రూ.500కే గ్యాస్ అందచేస్తామంటే ఇంకొకరు రూ.400కే మీ ఇంటికి చేరుస్తామంటున్నారు. దీంతో ఉచితాలు, సబ్సిడీలు,సంక్షేమ పథకాల మధ్య స్పష్టమైన విభజనరేఖ ఉండాల్సిన అవసరముందనే చర్చమళ్లీ మొదలైంది. అంతేకాకుండా ఉచితాలను వ్యతిరేకిస్తూ దాఖలైన పిల్‌పై ఇటీవలే సుప్రీంకోర్టు మధ్యప్రదేశ్, రాజస్థాన్,రాష్ట్రాలతోపాటు ఆర్బీఐ,ఎన్నికల సంఘానికి నోటీసులు జారీచేసింది. మరో రెండువారాల్లో ఈ పిటిషన్‌పై విచారణ జరగనున్నది.ఎన్నికలకు ముందే దీనిపై తీర్పు వస్తే ఆ ప్రభావం రాజకీయ పార్టీలపై పడే అవకాశముంది. ఓట్లకోసం ఉచిత పథకాలను అమలు చేయాలనుకోవడం దేశానికి ప్రమాదకరమని ప్రధాని మోడీ గతేడాది హెచ్చరించిన తర్వాత దేశవ్యాప్తంగా ఉచితాలు, సంక్షేమ పథకాలపై చర్చ మొదలైంది. సెమీ ఫైనల్‌గా భావించే ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో పార్టీలు విడుదల చేస్తున్న మేనిఫెస్టోలతో ఈ చర్చ మరింత ఎక్కువగా జరుగుతున్నది.అయితే అసమానతలను తగ్గించేందుకు ప్రవేశపెట్టే పథకాలు ఉచితాలుగా చూడవద్దని కొన్ని పార్టీలు వాదిస్తుండగా, ప్రభుత్వ నిధులను ఇష్టమొచ్చినట్లు పంచేయడం సరికాదని మరికొందరు అంటున్నారు.మరోవైపు పెద్దపెద్దవ్యాపార సంస్థలకు ప్రభుత్వం పన్నురాయితీలు, రుణమాఫీలు ఇస్తున్నప్పుడు పేదలకు ఇచ్చేసబ్సిడీలను మాత్రమే ఉచిత పథకాలని ఎందుకంటారనే ప్రశ్న సైతంఉన్నది. దీంతో ఉచితాలకు, సంక్షేమాలకు లక్ష్మణరేఖ ఎవరు గీస్తారనే చర్చప్రస్తుతం దేశంలోజరుగుతున్నది. ఉచిత పథకాలు ఓటర్లఆలోచనా తీరుపై కొంత మేరకైనా ప్రభావం చూపిస్తాయనడం కాదనలేని వాస్తవం. అంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితు లను బేరీజు వేసుకొని ఏమేరకు పార్టీలు వాటిని అమలుచేస్తాయో ఓటరు ఆలోచించి నిర్ణయం తీసుకుంటాడనడానికి ఇది నిదర్శనం. తెలంగాణలో ఇప్పటికే కాంగ్రెస్ సిక్స్ గ్యారెంటీస్‌ను ప్రకటించింది. ఇందులో మహాలక్ష్మి,చేయూత, రైతుభరోసా పథకాలునేరుగా లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమ చేసేవే. బిఆర్ఎస్ ఇప్పుడు ప్రకటించిన మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన రైతుబంధు, ఆసరా, సౌభాగ్యలక్ష్మి పథకాలు సైతంనేరుగా నగదు బదలీ రూపంలో అందే ప్రోత్సాహకమే. తెలంగాణలో ప్రస్తుతం బిజెపి మేనిఫెస్టో రిలీజ్ కాక పోయినా వివిధరాష్ట్రాల్లో బిజెపిని చూసినా ఉచిత, సంక్షేమ పథకాలు ఎన్నో అమలు చేస్తున్నట్లు కనిపిస్తున్నది. ఇప్పటికే కేంద్రం రైతుల అకౌంట్లో నేరుగా డబ్బులు జమ చేస్తున్నది.ఆయారాష్ట్రాల్లో ప్రతిపక్షాలు సైతం అనేక ఉచిత హామీలను ఇస్తున్నాయి.అయితే ఇందులో ఏవిచట్టబద్ధమైన సంక్షేమ పథకాలు? ఏవి ఉచితాలు?అనేది చెప్పడం చాలా కష్టం. అయితే వ్యక్తి ప్రయోజనం కంటే సమాజానికి ప్రయోజనాన్ని చేకూర్చే విద్య, ఆరోగ్యం వంటి ప్రోత్సహించేలా చేపట్టే చర్యలు మంచి ఫలితాలు ఇస్తాయని ఆర్థికవేత్తలు చెబుతున్నమాట. అయితే సంక్షేమం పేరిట అమలు చేసే పథకాలు ఆరాష్ట్ర, దేశ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలిగించవద్దనే అభిప్రాయం సైతం వ్యక్తమవుతున్నది. నగదును నేరుగా లబ్ధిదారుల అకౌంట్లలో వేసే బదులు, వారికి జీవనోపాధి చూపిస్తూ సబ్సిడీలద్వారా లాభం చేకూర్చడం మంచి విషయమవుతుందని కొందరు ఆర్థికవేత్తలమాట. రైతుబంధు పేరుతో ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నేరుగా రైతుల అకౌంట్లలో యేడాదికి రూ.10వేలను జమ చేస్తున్నది. అయితే ఇది అమలు చేసినప్పటి నుంచి గిట్టుబాటు ధర, ఎరువులు, వ్యవసాయ యంత్రాలు, వివిధ రకాల సబ్సిడీలకు మంగళం పాడింది. ఈ పెట్టుబడి సాయం చిన్న, సన్నకారు రైతులకు మంచిగానే మేలు చేస్తున్నది. అయితే ప్రభుత్వాలకు పన్ను కడుతూ, ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ కోట్లు సంపాదిస్తున్నవారు, వ్యవసాయ చేయనివారు సైతం దీని ద్వారా లబ్ధిపొందుతున్నారు. అదే సమయంలో వివిధ సబ్సిడీలకు అర్హులు దూరమవుతున్నారు. దీంతో నేరుగా నగదు బదలీ చేయడం కంటే ఉచిత విద్యుత్, ఎరువులు, వ్యవసాయ పనిముట్లకు సబ్సిడీ వంటివి పెంచితే అర్హులైన వారికి ఎక్కువ లాభం చేకూరుతుంది. ●

# రాగద్వేషాలకు నైతికత తాకట్టు

బి. లలితానంద ప్రసాద్

దుర్మార్గుల దురాగతాల కన్నా మేధావుల మౌనం మరింత ప్రమాదకరం అంటుంటారు. అది కొంత కాలంగా మన దేశంలో అన్ని స్థాయిలలో కనిపిస్తోంది. దీనికి మించి రాగద్వేషాలతో ఓలలాడే మేధావులు ఇంకా ఎంతో ప్రమాదకారులు. విధ్వంసకారులనేది కళ్లముందు కనిపిస్తున్న కటికనిజం. ఇందుకు ఎప్పటికప్పుడు సాక్షాత్కరించే ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి.వీరి పాక్షిక, ద్వంద్వ ప్రమాణాలకు, బహుళనీతులకు, రీతులకు యావత్తు సమాజం అనుదినం ఏదో రీతిలో మూల్యం చెల్లిస్తూనే ఉంది.పోనీ ఈ పతన విలువలు పాటించేవారు ఏమైనా చిన్నాచితకా అంటే ఏమాత్రం కాదు. వీరంతా లేక వీరిలో అనేకులు పూర్వాశ్రమంలో రాజ్యాంగబద్ధ వ్యవస్థలలో ఉన్నత పదవులు నిర్వహించినవారు. నిరంతరం జనవాళికి సూక్తిముక్తావళి ప్రబోధించినవారు. ఇందుకు తాజా తిరుగులేని నిదర్శనం ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన కాగ్ రిపోర్టు (కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా)కు సంబంధించినది. ఈ కాగ్ స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థ. దీని నివేదిక సాధికారత తిరుగులేనిది. దీనిలో ప్రస్తావించిన అంశాలలో రాష్ట్ర బడ్జెట్‌కు సంబంధించిన అప్పులకు సంబంధించినవి.అసెంబ్లీలో ఎలా అవి ఎలాంటి చర్చలు లేకుండా ఆమోదించింది వివరాలన్నీ ఉన్నాయి. వీటితోపాటు రాజధానికి సంబంధించినవి, అక్కడ భూ కేటాయింపులకు సంబంధించినవి కూడా ప్రస్తావించింది. నిజమైన మేధావులు, విశ్లేషకులు లేక చిత్తశుద్ధితో దీర్ఘకాల ప్రజలందరి బహుళ ప్రయోజనాలు ఆశించేవారు ఈ నివేదికకు సంబంధించి అన్ని విషయాలలో అన్ని కోణాల్లో అధ్యయనం చేయాలి.తద్వారా లోపాల కారకులపై తగు ఒత్తిడితో మార్పులకు నిష్పాక్షికంగా ప్రయత్నించాలి. తమతమ మేధోపర నిజాయితీని స్ఫటిక సాదృశ్యంగా బహిర్గతపరచాలి. కానీవాస్తవంలో జరుగుతున్నది ఇందుకు పూర్తిగా భిన్నం. ఈ కాగ్ రిపోర్టు లాంటి వాటికి సంబంధించిన విషయాలలో కొందరు మేధావులు వారికి ఇష్టమైన వారి విషయంలోఒకలా తమకు ఇష్టం లేనివారి విషయంలో మరొకలా వ్యాఖ్యానాలు చేయడం వారి వారి మేధస్సుకు మచ్చ.అసెంబ్లీలో ఎలాంటి చర్యలు లేకుండానే ఆమోదం పొందాయి అనేవారికి ఇవి ఇలాంటివి అనేకం పార్లమెంటుకు సంబంధించి జరిగినవి, జరుగుతున్నవి ఏమాత్రం పట్టవు. అలాగే అసెంబ్లీ బడ్జెట్‌లో అప్పులు వగైరాలు వెలుగెత్తి చాటే వారికి అదే కాగ్‌రిపోర్టు రాజధానికి సంబంధించిన లేవనెత్తిన ఏ అంశంపై ఎలాంటి ఊసు ఎత్తదు. కాగ్ స్పష్టపరిచిన వాటిలో ఆయా ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థలకు సంబంధించిన భూవిక్రయం ఒకటి.ఇందులో కీలకమైనది, ఒక స్పష్టమైన విధాన రాహిత్యంతో ఏకరీతి లేకుండా ఉండటం పేర్కొంది. ప్రభుత్వ సంస్థలు జాతీయ బ్యాంకులకు అత్యధిక రేట్లకు అమ్మినచోటనే ప్రైవేట్ సంస్థలకు అతి తక్కువ నామమాత్రపు ధరలకు ఇవ్వటం ఏ విధంగా సబబో వారికి తెలియాలి. ప్రైవేట్ అంటేనే లాభార్జన. రెండు జంట పదాలు. ఎవరు కాదననిది, కాదనలేనిది ఒకపక్క ప్రభుత్వ భూమిని ప్రభుత్వ సంస్థలకు అత్యధిక ధరలకు అమ్మడం ద్వారా అందరికి చెందిన ప్రజాప్రభుత్వాలే ప్రజా సంస్థలను పిండివేస్తుంది ఈ రూపంలో. మరోపక్క అదేవిలువైన భూమిని ప్రైవేట్ వారికి పప్పుబెల్లాల్లాగా పంచుతుంది. వీటికి సంబంధించిన సమస్త వివరాలు అప్పుడు, ఇప్పుడు మీడియాలో వచ్చాయి. కానీ మన ఘనత వహించిన మేధావులకు ఇవి ఏవీపట్టవు. పట్టించుకోరు. ఇలాంటివి ఎన్నైనా వీటికి పాల్పడిన వారినినెత్తిన పెట్టుకుని, కొలుచుకుని సంస్థలకి, వ్యక్తులకు లోటు లేకుండా పరస్పర ప్రయోజనాలు కాపాడుకునే ప్రయత్నంలో ప్రస్తుత, దీర్ఘకాల, బహుళ ప్రజాప్రయోజనాలు హరించుకుపోతున్నాయి. ఇప్పటివారివే కాదు భవిష్యత్ తరాలకు చెందినవి కూడా.ప్రత్యర్థుల్ని వెనకేసుకు వచ్చేవారు ఇలాంటి విషయాల్లో ఏమీ తక్కువతినలేదు. వారికి రాజధానికి సంబంధించి ప్రస్తావించిన అంశాలు తప్ప ఇతరతరాలు ఏమి పట్టవు. పట్టించుకోరు.అచంచల స్వామిభక్తితో వీరికి గిట్టని వారికి చెందిన లోపాలను గోరంతలను కొండంతలుగా చూపించడం అయినవారి విషయంలో కొండంతలను గోరంతలుగా చూపడం వెన్నతోపెట్టిన విద్య.మచ్చుకి అది ప్రమాణాలు, నైతికత, అవినీతి, అసమర్థత, ఆశ్రితపక్షపాతం, బంధుప్రీతి, పార్టీల మార్పులు, పరిపాలన తీరు, చట్టసభల పనిచేసే తీరుతెన్నులు, బహిరంగ ప్రవర్తన, దూషణ పోషణలో పదప్రయోగాలు, ఆరోపణలు, న్యాయ వ్యవస్థలు, వాటి తీర్పులు వగైరా లాంటివి అనేకం.వీరు తమ సర్వశక్తియుక్తులను ప్రజలు అందునా అట్టడుగు వారికోసం కాక తమకు ఇష్టమైన వారి కోసం ధారపోయడం వారి వారి నైతిక స్థాయికి నిదర్శనం. స్వప్రయోజనాలను ఆశించి ఏకపక్షంగా వ్యవహరించువారు సామాన్య ప్రజానీకానికి ఏవిధంగా ఏ రూపంలో ప్రాతినిధ్యం వహిస్తారు? రాగద్వేషాలకు అతీతంగా నిజమైన నైతిక విలువలతో, విషయపరంగా, బడుగు ప్రజల బాగోగులు పట్టించుకోని వారు ఎలాంటి ప్రజాస్వామ్యపు భాగస్వాములు కాగలరు? గతంలో ఢిల్లీలో 'థింక్ ట్యాంక్' అనేది ఉండేది. ఇందులో అన్ని రాజకీయ పక్షాలకు చెందిన మేధావులు,జిజ్ఞాసపరులు ఉండేవారు. వారు తరచుగా కాకుండా అప్పుడప్పుడు సమావేశం అయ్యేవారు. వారిలో పలువురు పేరెన్నికగల రాజకీయనాయకులు గాక పుస్తక ప్రియులు. మంచి చదువరులు, రచయితలు కూడా ఉండేవారు. అన్నింటికిమించి వారందరికీ ప్రజలపట్ల వారి శ్రేయస్సుపట్ల, వారివర్తమానం, భవిష్యత్తుపట్ల అపారమైన ఆసక్తి కలిగి ఉండి సమాజానికి ఏదో చేయాలని నిరంతరం తహతహలాడేవారు. ఈ ప్రయత్నంలో పరస్పర భావమార్పిడితో జ్ఞానతృష్ణ తీర్చుకునేవారు. పరిణిత వికాసం పొందేవారు. ఆ వికాస సారకాంతుల్ని వివిధ రూపాల్లో విధాన ప్రక్రియ భాగస్వామ్యంలో తమకు చెందిన కార్యాచరణలో అన్నిస్థాయిలకు అంశాలకి విస్తరింపచేసేవారు. అందుకోసం ఎల్లవేళలా తపన చెందేవారు. అలాంటి అత్యున్నత నిలువెత్తు నిజాయితీతో కూడిన మేలు కలయికలు లుప్తం అవ్వటమే ఇప్పటి అనేక అనర్థాలకు మూలకారణం. ఇలాంటివి మానవాళికి ఇప్పటికీ ఎప్పటికీ అత్యంత అవసరం. ●

# హిజ్బుల్లాది చాలా ప్రమాదకరమైన ఆట : ఇజ్రాయెల్



**టెల్‌అవీవ్, అక్టోబరు 22:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం లో హిజ్బుల్లా జోక్యం సరికాదని ఇజ్రాయెల్ రక్షణ దళం పేర్కొంది. అది అనవసరంగా లెబనాన్‌ను యుద్ధంలోకి లాగుతోందని మండిపడింది. ఈ మేరకు ఇజ్రాయెల్ సైన్యం మిలిటెంట్ సంస్థ హెజ్బుల్లాను హెచ్చరించింది. సరిహద్దుల్లోని ఇజ్రాయెల్ దళాలపై హిజ్బుల్లా కూడా దాడులను తీవ్రం చేసిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. 'హిజ్బుల్లా.. లెబనాన్‌ను యుద్ధంలోకి లాగుతోంది. దీని వల్ల వారికి ఏ లాభం లేదుగానీ.. నష్టమే ఎక్కువగా ఉంటుంది.' అని ఇజ్రాయెల్‌కు చెందిన ఐడిఎఫ్ అధికార ప్రతినిధి జొనాథన్ కన్రికస్ హెచ్చరిక జారీ చేశారు. హిజ్బుల్లా చాలా ప్రమాదకరంగా వెలగాటమాడుతోంది. వారు పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తున్నారు. రోజురోజుకు మరిన్ని దాడులు చేయడాన్ని మేము గమనిస్తున్నాం. గాజాలో దాక్కున్న ఉగ్రవాదుల కోసం తమ ప్రజల శ్రేయస్సు, సార్వభౌమాధికారాన్ని ప్రమాదంలో పడేసేందుకు లెబనాన్ ప్రభుత్వం సిద్ధంగా ఉందా? ఈ విషయంపై ఆ దేశాధికారులు ఆత్మవిమర్శ చేసుకుని సమాధానం చెప్పాలని' జొనాథన్ అన్నారు. లెబనాన్‌లో ఇటీవల జరిగిన కాల్పుల్లో నలుగురు హిజ్బుల్లా మిలిటెంట్లు, పాలస్తీనియన్ గ్రూప్ ఇస్లామిక్ జిహాద్ సభ్యుడు ఒకరు మరణించారు. హిజ్బుల్లా ట్యాంక్ విధ్వంసక క్షిపణి ప్రయోగించడంతో ముగ్గురు ఇజ్రాయెల్ సైనికులు గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఓ వ్యవసాయ క్షేత్రంలో పనిచేస్తున్న ఇద్దరు థాయ్ కార్మికులు కూడా ఈ ఘటనలో గాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఉత్తర సరిహద్దు వైపున్నున్న తమ ప్రజలను ఖాళీ చేయాల్సిందిగా ఇజ్రాయెల్ ఆదేశాలు జారీ చేసింది. పరిస్థితులు ఉద్రిక్తంగా మారుతుండటంతో వేలాది మంది లెబనాన్ ప్రజలు కూడా తమ దేశంలోని దక్షిణ నగరం టైర్‌కు పయనమయ్యారు. ఇజ్రాయెల్-హమాస్ తాజా ఘర్షణల్లో తమ ప్రమేయాన్ని విస్తరి స్తామని హెజ్బుల్లా నంబర్-2 నయీం ఖాస్సేమ్ గతంలోనే హెచ్చరించాడు. అవసరమైనప్పుడు జోక్యం చేసుకుంటామని కూడా ప్రకటించాడు. ఇరాన్ మద్దతున్న హెజ్బుల్లా 2006లో ఇజ్రాయెల్‌తో భీకర యుద్ధం చేసింది. దాంతో లెబనాన్‌లో సుమారు 1200 మంది మర ణించారు. మృతుల్లో అధిక శాతం పౌరులు ఉన్నారు. ఇజ్రాయెల్ వైపు 160 మంది మరణించగా.. సైనికులే అధికంగా ప్రాణాలు కోల్పోయారు.

## గాజా నుంచి వెళ్లకుంటే మిలిటెంట్లుగా పరిగణిస్తాం

### అక్కడి నివాసులకు ఇజ్రాయెల్ అత్యవసర హెచ్చరిక



**టెల్‌అవీవ్, అక్టోబరు 22:** ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చుతున్నది. గాజా నివాసితులను ఇజ్రాయెల్ సైన్యం మళ్లీ హెచ్చరించింది. పాలస్తీనియన్లు ఉత్తరగాజా నుంచి దక్షిణ వైపునకు వెళ్లాలని మరోసారి అల్టిమేటమ్ ఇచ్చింది. లేదా వారిని ఉగ్రవాద సానుభూతిపరులుగా పరిగణిస్తామని పేర్కొంది. ఈ మేరకు అత్యవసర హెచ్చరిక జారీ చేసింది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ పేరు, లోగోతో ఉన్న కరపత్రాలను గాజా ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేశారు. గాజా నివాసితులకు అత్యవసర హెచ్చరిక. గాజాకు ఉత్తరాన ఉన్న మీప్రాణాలకు ప్రమాదం. ఉత్తర గాజాను వీడి దక్షిణ ప్రాంతానికి వెళ్లని వారిని తీవ్రవాద సంస్థ సహచరులుగా గుర్తిస్తాం' అని ఆ కరపత్రంలో పేర్కొన్నారు. అలాగే మొబైల్ ఆడియో సందేశాలను కూడా గాజాస్ట్రిప్‌లోని ప్రజలకు ఇజ్రాయెల్ పంపినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ వెల్లడించింది. కాగా, ఇప్పటికే గాజాపై వైమానిక దాడులతో విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్ సైన్యం ఆ ప్రాంతంలో భూతల దాడులకు సన్నద్ధమవుతున్నది. దీని కోసం ఇప్పటికే గాజా సరిహద్దుల్లో సైనిక దళాలు, ట్యాంకులు, ఆయుధాలను భారీగా మోహరించింది.




## పాలస్తీనాకు భారత్ మానవతా సాయం

### 6.5 టన్నుల సామగ్రితో బయల్దేరిన విమానం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22:** ఇజ్రాయెల్, హమాస్ యుద్ధ నేపథ్యంలో తీవ్రంగా నష్టపోయిన పాలస్తీనా ప్రజలను ఆదుకునేందుకు భారత్ సిద్ధమైంది. విపత్తు సహాయ సామగ్రి, ఔషధాలను ఆదివారం గాజాకు పంపించింది. ప్రాణాధార ఔషధాలు, శస్త్రచికిత్స వస్తువులు, గుడారాలు, స్లీపింగ్ బ్యాగ్స్, టార్పాలిన్స్, శానిటరీ యుటిలిటీస్, నీటిశుద్ధీకరణ మాత్రలు ఇతర వస్తువులను మానవతా సాయంలో భాగంగా పంపిస్తున్నామని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చీ ట్విట్టర్‌లోపోస్టు పెట్టారు. భారత వైమానిక దళానికి చెందిన ఐఎఎఫ్ సి 17 విమానంలో మొత్తం 6.5 టన్నుల సామగ్రి వెళుతోందని చెప్పారు. ఈ సామగ్రిని తొలుత ఈజిప్టులోని ఎల్ అరిష్ విమానాశ్రయానికి చేరుస్తారు. అక్కడి నుంచి రఫా సరిహద్దు గుండా గాజాకు తీసుకెళతారు. గాజాలో రహదారులన్నీ తీవ్రంగా ధ్వంసం కావడంతో వివిధ దేశాలు పంపించే మానవతా సాయం వేగంగా పాలస్తీనా పౌరులకు చేరడం లేదు. మూడు రోజుల క్రితం భారత ప్రధాని నరేంద్రమోదీ పాలస్తీనియన్ అథారిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా గాజా ఆసుపత్రిపై జరిగిన బాంబుదాడిలో పౌరుల ప్రాణాలు కోల్పోయిన ఘటన పట్ల సంతాపాన్ని తెలియజేశారు. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో పాలస్తీనా ప్రజలకు భారత్ మానవతా సాయాన్ని పంపిస్తూనే ఉంటుందని హామీ ఇచ్చారు. ఆ ప్రాంతంలో ఉగ్రవాదం, హింస, క్షీణిస్తున్న భద్రతా పరిస్థితిపై మా తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశాం. ఇజ్రాయెల్, పాలస్తీనా సమస్యపై భారతదేశం అనుసరిస్తున్న దీర్ఘకాల వైఖరిని పునరుద్ఘాటించాం అని మోదీ ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌పై అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు దాడులు జరిపారు. దాంతో ఇజ్రాయెల్ రక్షణ దళం హమాస్ ఉనికే లేకుండా చేసేందుకు గాజాపై దాడులు చేస్తోంది. ఈ క్రమంలో సాధారణ పాలస్తీనా ప్రజలు అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్ర గాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. హమాస్ ఆధ్వర్యంలో నడిచే ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం ఇజ్రాయెల్ జరిపిన బాంబు దాడుల్లో 4,300 పాలస్తీనియన్లు మరణించారు. జనసాంద్రత అధికంగా ఉన్న ప్రాంతాలపై ఐడిఎఫ్ దాడులు చేయడంతో అత్యధికంగా మరణాలు సంభవించాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి.

# ఆన్‌బోర్డు కెమెరా తీసిన చిత్రాలు అద్భుతం

## గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ ప్రయోగంలో ఇస్రో విడుదల చేసిన విడియో



టెస్ట్ వెహికల్ నుంచి సిఇఎస్ విడిపోవడం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 22 ప్రభాతవార్త:** ఆన్‌బోర్డు కెమెరా అద్భుతంచూపించింది. గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ ప్రయోగంలో వివిధ ఘట్టాలను ఈ కెమెరా తీసి పంపించింది. కేవలం కొన్ని నిమిషాల పాటు మాత్రమే జరిగిన ఈ ప్రయోగంలో ఇస్రో మొదట డ్రోన్ కెమెరాలు తీసిన ఫొటోలు మాత్రమే చూపించిఉంది. అయితే ఆదివారం ఇస్రో ఒక వీడియో విడుదల చేసింది. శనివారం ఉదయం శ్రీహరికోట నుంచి ప్రయోగించిన గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ ప్రయోగంలో ఇంజన్ మండుకోవడం నుంచి క్రూ మాడ్యూల్ పరికరం సముద్రంలో పడేదాకా ఈ వీడియోను ఆన్‌బోర్డు కెమెరా చిత్రీకరించి ఉంది. ఇందులో టెస్ట్ వెహికల్‌నుంచి క్రూఎస్కేప్ సిస్టం విడిపోవడం, క్రూ ఎస్కేప్ సిస్టం నుంచి క్రూ మాడ్యూల్ పరికరం సెపరేట్ రావడం, ఆ తర్వాత అంతరిక్షంలోనే ఒక దాని తర్వాత ఒకపారాచూట్ విచ్చుకోవడం, ముఖ్యంగా మెయిన్ పారాచూట్ విచ్చుకొని క్షేమంగా క్రూ మాడ్యూల్‌ను కిందకు దించడం, క్రూ మాడ్యూల్ పరికరం సముద్రంలో పడి ఉన్న దృశ్యాలు ఈ వీడియోలో ఉన్నాయి. వీటిని సామాజిక మాధ్యమాలలో ఉత్సాహవంతులు వైరల్ చేస్తున్నారు. ఇదిలావుంటే శనివారం అర్ధరాత్రిదాటిన తర్వాత సముద్రతీరం నుంచి క్రూ మాడ్యూల్ పరికరాన్ని శ్రీహరికోటకు తీసుకొచ్చినట్లు తెలిసింది. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఆధ్వర్యంలో ఒక బృందం వెళ్లి నేవీ సిబ్బందితో దీన్ని తరలించారు.

**మహిళా వ్యోమగాములు అవసరం: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్:** భారత తొలిమానవ సహిత అంతరిక్ష యాత్రకు మహిళా వ్యోమగాములు అవసరమై ఉన్నారని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ ప్రయోగ విజయం తర్వాత ఆదివారం ఆయన ఒక వార్తాసంస్థతో మాట్లాడారు. గగన్‌యాన్‌లో కీలకమైన టెస్ట్‌వెహికల్ ప్రయోగం పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యిందని ఆయనచెప్పారు. అయితే మహిళా వ్యోమగాములను ఆహ్వానిస్తున్నామని, వారికి శిక్షణ ఇప్పించి గగన్‌యాన్ ప్రయోగంలో అంతరిక్షయాత్ర చేయించే అవకాశం లేకపోలేదన్నారు. 2024లో శ్రీహరికోట నుంచి మానవరహిత గగన్‌యాన్ ప్రయోగం ఉంటుందని, 2025లో మానవసహిత అంతరిక్షయాత్ర చేపడతామని సోమనాథ్ వివరించారు. అంతరిక్షంలోని లోఎర్త్ ఆర్బిట్‌లో భూమినుంచి 400కిలోమీటర్ల దూరందాకా మూడురోజులపాటు ఈ తొలిమానవ అంతరిక్ష యాత్ర చేపడుతున్నట్లు ఆయనచెప్పారు. ఇందుకోసం ప్రమాదాలు జరిగితే క్షేమంగా తప్పించుకోవడం లక్ష్యంగా శనివారం గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ ప్రయోగాన్ని చేశామని వివరించారు.



పారాచూట్లు విచ్చుకోవడం




క్రూ మాడ్యూల్ సముద్రంలో



సిఇఎస్ నుంచి క్రూ మాడ్యూల్ సపరేషన్

# ఫిలిప్పీన్స్ రవాణా నౌకను ఢీకొట్టిన చైనా కోస్టుగార్డ్ షిప్



**బీజింగ్, అక్టోబరు 22:** చైనా మళ్లీ పొరుగు దేశంపై కవ్వింపు చర్యలకు దిగింది. తాజాగా ఫిలిప్పీన్స్ సరఫరాల నౌకను అడ్డుకునేందుకు చౌనా తీరప్రాంత రక్షక నౌక ప్రమాదకర స్థాయిలో ప్రయత్నించింది. ఆ దేశానికి చెందిన ఓ సరుకుల రవాణా నౌకను చైనా కోస్టుగార్డ్ షిప్ ఢీకొట్టింది. ఉద్దేశపూర్వకంగానే చైనా నౌక ఇలా చేసిందని వెల్లడించింది. ఫిలిప్పీన్స్‌కు చెందిన నౌక సెకండ్ థామస్ షోల్ వద్దకు వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకొంది. బీజింగ్ ప్రమాదకర రీతిలో అడ్డుకోవడానికి చేసిన యత్నం తమ నౌక సిబ్బంది ప్రాణాలను ప్రమాదంలో పడేసిందని మనీలా ఆగ్రహం వ్యక్తం చేసింది. మరోవైపు చైనా ఈ ఘటనపై స్పందిస్తూ.. ఫిలిప్పీన్స్ ఉద్దేశపూర్వకంగానే సమస్యను పెంచాలని చూస్తోందని ఆరోపించింది. థామస్ షోల్‌లోని ఫిలిప్పీన్స్ ఔట్‌పోస్టులో ఉన్న బలగాలకు రేషన్ సరఫరా చేసే క్రమంలో ఈ ఘటన చోటుచేసుకొంది. మరోవైపు ఆదివారం ఉదయం చైనాకు చెందిన మిలీషియా నౌక ఢీకొంది. ఈ నెల 4న సెకండ్ థామస్ షోల్ వద్దకు వెళ్లిన సరఫరా బోట్ల విషయంలో ఉద్రిక్తత తలెత్తింది. వాస్తవానికి ఈ బోట్లకు అండగా రెండు గస్తీ నౌకలను పంపారు. వాటిలో ఒకదానిలో పిలిప్పీన్స్ దౌత్యాధికారి థియొడోరో టోక్సిన్ జూనియర్ ఉండటం విశేషం. దేశాధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్ ప్రస్తుతం లండన్‌లో ఫిలిప్పీన్స్ రాయబారిగా ఉనన టోక్సిన్‌ను చైనాకు ప్రత్యేక దూతగా కూడా నియమించారు. ఆయన స్వయంగా దక్షిణ చైనా సముద్రంలో చైనా నౌకాదళ ఆగడాలను వీక్షించారు. టోక్సిన్ పయనిస్తున్న నౌకకు కేవలం 3 అడుగుల దూరంలోకి ఓ చైనా యుద్ధ నౌక దూసుకొచ్చింది. టోక్సిన్ వెంట పయనించిన జాతీయ, అంతర్జాతీయ పాత్రికేయులు కూడా ఈ ఘటనను వీక్షించారు.

# గంటపాటు గుండె ఆగిపోయినా రోగిని బతికించిన నాగ్‌పూర్ వైద్యులు



**ముంబయి, అక్టోబర్ 22:** హార్ట్ ఎటాక్‌తో దాదాపు గంటపాటు గుండె ఆగిపోయిన వ్యక్తిని నాగ్‌పూర్ వైద్యులు సిపిఆర్ చేసి బతికించారు. ఆపై 45 రోజుల పాటు ఇంటెన్సివ్ కేర్‌యూనిట్‌లో వెంటిలేటర్‌పై ఉంచి పరీక్షించారు. పూర్తిగా కోలుకున్న ఆ వ్యక్తి ఈ నెల 13న ఆసుపత్రి నుంచి ఇంటికి చేరుకున్నాడు. పేషెంట్ పరిస్థితి, అత్యవసరంగా చికిత్స అందించాల్సి రావడంతో సిపిఆర్ వివరాలను సరిగ్గా నమోదు చేయలేకపోయామని వైద్యులు తెలిపారు. లేదంటే మెడికల్ రికార్డులో అరుదైన కేసుగా నిలిచిపోయేదని నాగ్‌పూర్ కిమ్స్ కింగ్స్‌వే ఆసుపత్రి వైద్యులు తెలిపారు. నాగ్‌పూర్‌కు చెందిన ఐటి ఉద్యోగి (38) ఆగస్టు 25న అపస్మారక స్థితిలో ఆసుపత్రిలో చేరాడు. అప్పటికి మూడునాలుగు రోజులుగా పలుమార్లు కళ్లు తిరిగిపడిపోయినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. గుండెపోటు కారణంగా అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఆ పేషెంట్‌కు డాక్టర్ రిషి లోహియా నేతృత్వంలోని వైద్యుల బృందం కార్డియోపల్మనరీ రిసక్టేషన్ చేసింది. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సూచనల ప్రకారం 40 నిమిషాల పాటు సిపిఆర్ చేసినా గుండె తిరిగి కొట్టుకోలేదంటే ఆ రోగి చనిపోయినట్లే. అయితే ఈ కేసులో 45 నిమిషాల పాటు సిపిఆర్ చేశామని, ఆ తర్వాత గుండెనెమ్మదిగా స్పందించడం ప్రారంభించిందని డాక్టర్ లోహియా తెలిపారు. అదేవిధంగా, ఇలా సుదీర్ఘంగా సిపిఆర్ చేయడం, షాక్‌లు ఇవ్వడం వల్ల పక్క టెముకలు విరగడం, షాక్‌లకు చర్మం కాలిపోవడం వంటి సైడ్ ఎఫెక్ట్స్ రాలేదన్నారు. పేషెంట్ ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా 45 రోజుల పాటు వెంటిలేటర్‌పై ఉంచి ఐసియులోనే చికిత్స అందించినట్లు డాక్టర్ లోహియా వివరించారు. పూర్తిగా కోలుకున్నాక ఈ నెల 13న ఇంటికి పంపించినట్లు తెలిపారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-12

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 12 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,01,052కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,496మంది కోలుకోగా 265 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,291కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటిం చింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,831కి చేరగా, 80,23,221మంది వరకు కోలుకున్నారు. 1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,374కి చేరింది. అందులో68,35,316మంది కోలుకున్నారు. 72,043మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,891కి చేరింది. అందులో 40,48,516మంది కోలుకున్నారు. 40,359మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,707కి చేరింది. అందులో 35,72,616మంది కోలుకున్నారు. 38,081మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45,479మందికి కరోనా సోకింది. 21,21,705మంది కోలుకున్నారు. 23,712మంది మరణించారు. పశ్చిమబెంగాల్‌లో కేసుల సంఖ్య 21,26,492కి చేరింది. అందులో 21,04,870మంది కోలుకున్నారు. 21,555మంది మరణించారు. దేశ రాజధాని ఢిల్లీలో 20,41,085మందికి కరోనా సోకగా, అందులో 20,14,408మంది డిశ్చార్ అయ్యారు. 26,666 మంది మరణించారు. ఒడిశాలో 13,48,432మందికి కరోనాసోకగా, అందులో 13,39,163 మంది కోలుకున్నారు. 9,215మంది మరణించారు.

# భారత్ పొరుగున చైనా 500 అణు వార్‌హెడ్‌లు

## పెంటగాన్ వార్షిక నివేదిక ప్రస్తావన!




**బీజింగ్, అక్టోబరు 22:** చైనా సైన్యం భారీగా అణ్వాయుధాలను సమకూర్చుకొంది. 2021తో పోలిస్తే వీటి సంఖ్య ఏకంగా 100 పెరిగినట్లు గుర్తించారు. చైనా ఆర్మీలో జరుగుతున్న అత్యంత కీలకమైన పరిణామాలపై అమెరికాకు చెందిన పెంటగాన్ వార్షిక నివేదికలో ప్రస్తావించింది. దీని ప్రకారం.. చైనా వద్ద ప్రస్తుతం 500 అణువార్‌హెడ్‌లు వినియోగించడానికి సిద్ధంగా ఉన్నాయి. వీటి సంఖ్య 2030 నాటికి 1,000 చేరే అవకాశం ఉంది. ప్రస్తుతం పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ వద్ద 300 ఖండాంతర క్షిపణులు భూగర్భ బొరియల్లో సిద్ధంగా ఉన్నాయి. దేశంలోని మూడు ప్రదేశాల్లో క్షిపణులు మోహరించడానికి వీలుగా భూగర్భ బొరియలను 2022లో నిర్మించింది. సంప్రదాయ వార్‌హెడ్‌లను ప్రయోగించే ఖండాంతర క్షిపణి వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలను తీవ్రం చేసింది. విదేశాల్లో సైనిక స్థావరాలను ఏర్పాటు చేయడానికి డ్రాగన్ ప్రయత్నాలను ముమ్మరం చేసింది. బర్మా, థాయ్‌లాండ్, ఇండోనేసియా, యుఎఇ, కెన్యా, నైజీరియా, నమీబియా, మొజాంబిక్, బంగ్లాదేశ్, పపువా న్యూగినియా, సాల్మన్ ఐలాండ్స్, తజకిస్థాన్ వంటి చోట్ల లాజిస్టిక్స్ కేంద్రాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఇక నౌకాదళంలో యేడాది కాలంలో 30 సరికొత్త షిప్‌లను చేర్చింది. దీంతో ప్రపంచంలోనే అత్యధికంగా 370 యుద్ధనౌకలు చైనా వద్ద ఉన్నట్లయింది. ఈ సంఖ్య 2025 నాటికి 395.. 2030 నాటికి 435కు పెరగవచ్చు.

**వాస్తవాధీన రేఖ వద్ద భారీగా నిర్మాణాలు:** వాస్తవాధీన రేఖ వద్ద చైనా పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టినట్లు పెంటగాన్ తన నివేదికలో పేర్కొంది. అండర్‌గ్రౌండ్ స్టోరేజీలు, కొత్తరోడ్లు, సైనిక-పౌర వినియోగానికి వీలుగా ఎయిర్‌పోర్టులు, భారీ సంఖ్యలో హెలిప్యాడ్లు నిర్మిస్తోందని చెప్పింది. అదే సమయంలో డోక్లాం వద్ద కూడా అండర్‌గ్రౌండ్ స్టోరేజీ ఫెసిలిటీలను ఏర్పాటు చేసింది. భూటాన్ సరిహద్దులోన్ల వివాదాస్పద ప్రాంతానికి సమీపంలో గ్రామాల నిర్మానం చేపట్టింది. చైనా 20922లో వాస్తవాధీన రేఖ వద్ద ఒక బోర్డర్ రెజిమెంట్‌ను మొహరించింది. దీనికి మద్దతుగా షింజియాంగ్, టిబెట్ మిలటరీ డిస్ట్రిక్స్‌కు చెందిన రెండు డివిజన్లు పనిచేస్తున్నాయి. వీటితోపాటు నాలుగు కంబైన్డ్ ఆర్మ్స్ బ్రిగేడ్లను రిజర్వులో ఉంచింది.

# అణుపరీక్షలు ఆపితే 5 బిలియన్ డాలర్లు ఇస్తామన్నారు

## పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ వెల్లడి




**ఇస్లామాబాద్, అక్టోబర్ 22:** తమ దేశం అణుపరీక్షలు చేయకపోతే 5 బిలియన్ డాలర్లు ఇస్తామని అమెరికా చెప్పిందని పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ వెల్లడించారు. కొన్నేళ్ల ప్రవాసం తరువాత పాక్‌లో అడుగుపెట్టిన తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. స్థానికంగా ఏర్పాటు చేసిన ఓ ర్యాలీలో మాట్లాడుతూ తన హయాంలో భారత్ అణుపరీక్షలకు గట్టిగా జవాబిచ్చామని నవాజ్ చెప్పారు. చాలా రోజుల తర్వాత మిమ్మల్ని కలిశాను. కానీ మీతో నా బంధం చెక్కుచెదరకుండా అలానే ఉంది. 1999లో పాక్‌కు అయిదు బిలియన్ డాలర్ల ఆఫర్‌ను నాటి అమెరికా అధ్యక్షుడు క్లింటన్ ఇచ్చారు. నాకు కూడా ఒక బిలియన్ డాలర్లు ఇస్తానని ఉండొచ్చు. కానీ నేను పాకిస్తాన్‌లో పుట్టాను. పాకిస్తాన్‌కు అపకారం చేసే పనిని ఎప్పటికీ చేయను. నా స్థానంలో మరెవరైనా ఉంటే ఇలానే స్పందించేవారా? నేను ఎవరిని అంటున్నానో మీకు తెలుసు. మనం అణు పరీక్షలు చేశాం. భారత్ అణు పరీక్షలకు గట్టిగా జవాబిచ్చాం అని అన్నారు. దాదాపు 60 నిమిషాల పాటు మాట్లాడిన నవాజ్ పలుమార్లు ఇమ్రాన్ ఖాన్‌ను తప్పుపట్టారు. పాక్‌నుంచి తనను వేరే చేసింది ఇమ్రానే అని ఆరోపించారు. తాను పాక్‌ను అణుశక్తిగా నిలబెట్టానని చెప్పారు. ప్రస్తుత పాక్ ఆర్థిక పరిస్థితిపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని అభివృద్ధి మారగనం నుంచి పక్కకు తప్పించారని నవాజ్ పేర్కొన్నారు. బ్రిటన్‌లో నాలుగేళ్ల ప్రవాస జీవితాన్ని ముగించుకుని పాక్ మాజీ ప్రధాని ఎట్టకేలకు నిన్న స్వదేశంలో అడుగుపెట్టారు. లండన్ నుంచి దుబాయి చేరుకున్న పాకిస్థాన్ ముస్లింలీగ్ అధినేత అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో ఇస్లామాబాద్ చేరుకున్నారు. పార్టీ నేతలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ జైల్లో ఉన్న సమయంలో మరో మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ దేశంలో అడుగుపెట్టడాన్ని కీలక పరిణామంగా విశ్లేషకులు భావిస్తున్నారు. త్వరలో పాకిస్తాన్‌కు సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో సైన్యం అండతోనే నవాజ్ రంగంలోకి దిగారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# మమ్మల్ని ఎన్‌కౌంటర్ చేస్తారేమో : ఆజంఖాన్



**రాంపూర్, అక్టోబర్ 22:** నకిలీ బర్త్ సర్టిఫికెట్ల కేసులో ఏడేళ్ల జైలుశిక్షపడిన సమాజ్‌వాది పార్టీసీనియర్ నేత ఆజంఖాన్, ఆయన కుమారుడు అబ్దుల్లా ఆజంను రాంపూర్ జైలు నుంచి వేర్వేరు జైళ్లకు తరలించారు. వీరిద్దరితో పాటు ఆజంఖాన్ భార్య తజీన్ ఫాతిమాకు కూడా ఏడేళ్ల జైలు శిక్ష పడడటంతో వీరిని ఈ నెల 18న రాంపూర్ జైలుకు తరలించారు. అయితే ఆదివారం ఉదయం ఆజంఖాన్‌ను సీతపూర్ జైలుకు, ఆయన కుమారుడు అబ్దుల్లాను హార్దోయ్ జైలుకు తరలించారు. జైలు నుంచి బయటకు వచ్చిన క్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తనకు, తన కుమారుడికి ఏదైనా జరగవచ్చంటూ ఆందోళన వ్యక్తం చేశారు. మమ్మల్ని ఎన్‌కౌంటర్ చేస్తారేమో? అని వ్యాఖ్యానించారు. రాంపూర్ జైలు నుంచి తరలించేటప్పుడు ఆజంఖాన్ తొలుత పోలీసు వాహనం ఎక్కేందుకు నిరాకరించారు. అయితే పోలీసులు ఆయనకు నచ్చ జెప్పడంతో ఆయన అందులో కూర్చున్నారు. కాగా, భద్రతా కారణాల రీత్యా వారిని వేర్వేరు జైళ్లకు తరలిం చినట్లు రాంపూర్ అడిషనల్ ఎస్‌పి సన్సార్‌సింగ్ తెలిపారు.

# భారత్‌లోకి 70 మంది ఉగ్రవాదులు?



**న్యూఢిల్లీ, అక్టోబర్ 22:** నకిలీ పాస్‌పోర్టులతో దేశంలోకి అక్రమంగా ఉగ్రవాదులు ప్రవేశించినట్లు కేంద్ర నిఘా సంస్థలు అనుమానిస్తున్నాయి. దాదాపు 70 మంది ఉగ్రవాదులు నేపాల్ సరిహద్దుల నుంచి దేశంలోకి ప్రవేశించినట్లు ఆ సంస్థలు భావిస్తున్నాయన్నారు. వీరంతా ఐఎస్ఐ, జమాత్ ఉల్ ముజాహిదీన్ బంగ్లాదేశ్‌కు చెందిన వారిగా గుర్తించినట్లుసమాచారం. ఈనేపథ్యంలోనే కేంద్రం బంగ్లాదేశ్ సరిహద్దును అప్రమత్తం చేసింది. భారత్‌లోకి ప్రవేశించిన ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు కేంద్ర భద్రతా వర్గాలు తెలిపాయి.

## 2024 ఎన్నికల్లో పిడిఎదే హవా: అఖిలేష్ యాదవ్



**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు వివాదం నడుస్తోన్న వేళ ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. దీంతో జాతీయ స్థాయిలో విపక్ష కూటమిపై నీలినీడలు కమ్ముకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. విపక్ష కూటమి ఇండియాపై వరుసగా విమర్శలు గుప్పిస్తోన్న వేళ 2024 లోక్‌సభ ఎన్నికల్లో పిడిఎదే హవా అంటూ సోషల్ మీడియాలో పేర్కొనడం చర్చనీయాంశమయింది. మిషన్ 2024. నేతాజీ అమ రుడు. వచ్చే ఎన్నికల్లో పిడిఎ విజయం సాధిస్తుంది. అఖిలేష్ యాదవ్ పేదలకు న్యాయం చేస్తాడుఅని ఓ యువకుడు శరీరంపై రాసుకున్నాడు. ఇలా ఒంటిపై సమాజ్‌వాది పార్టీ రంగులు పులుముకున్న యువకుడి ఫొటోను షేర్ చేసిన అఖిలేష్ యాదవ్ 2024లో ఎన్నికలు ఉన్నాయి. పిడిఎదే హవా అంటూ వ్యాఖ్యా నించారు. పిడిఎ అంటే పిచ్‌డే, దళితులు, అల్పసంఖ్యాకవర్గాలు అని అర్థం. రాష్ట్రస్థాయిలో పొత్తులు పనిచేయవని ముందు చెబితే ఇండియా కూటమికి దూరంగా ఉండేవారమని ఇటీవల ఆయన పేర్కొన్న విషయం తెలిసింది. ముఖ్యంగా మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమికి కాంగ్రెస్ ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడం తాజా వివాదానికి కారణమ య్యింది. దీంతో కాంగ్రెస్ 18 చోట్ల అభ్యర్థులను దించింది. ఈ నేపథ్యంలో కొన్ని రోజులుగా కాం గ్రెస్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అఖిలేష్ యాదవ్ ఇండియా కూటమిపై విమర్శలు గుప్పిస్తున్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబురాలు



ఆదివారం తెలంగాణ అమరవీరుల స్మారక కేంద్రం వద్ద నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితరులు

## ● తొమ్మిది రోజుల పూజలతో గౌరమ్మను భక్తితో సాగనంపిన మహిళలు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణవ్యాప్తంగా ఈనెల 14న ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన పూల పండుగ ఉత్సవాలు ఆదివారం సద్దుల బతుకమ్మతో ముగిసాయి. ప్రజల జీవన విధానం నుంచి పుట్టిన ప్రకృతి పండుగ అయిన బతుకమ్మను దేవీదేవతలను అర్చించే పూలతోనే తొమ్మిది రోజుల పాటు పూజించడం ఈ పండుగ విశేషం. ప్రజలకు ప్రకృతిపై ఉన్న ఆరాధన, కృతజ్ఞతా భావనకు ఈ బతుకమ్మ పండుగ ఆధ్యాత్మిక సంకేతంగా నిలుస్తుంది. అటుకులు, ముద్దపప్పు, నానె బియ్యం, అట్ల, అలిగిన, వేపకాయ, వెన్నముద్ద పేరుతో తొమ్మిది రోజులు బతుకమ్మను పూజించి చివరి రోజైన ఆదివారం సద్దుల బతుకమ్మతో సంబరాలు అంబరాన్నంటేలా నిర్వహించి గౌరమ్మను గంగమ్మ ఒడికి సాగనంపారు. మహిళలు తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను మధ్యలో ఉంచి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కొత్తగా నిర్మించిన సచివాలయం, రాజ్‌భవన్, ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్‌లో మహిళలు వేలాది సంఖ్యలో బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు . ఇందుకు సంబంధించి జీహెచ్‌ఎంసి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మహిళలు బతుకమ్మ ఆడే ప్రాంతాలలో ప్రత్యేకంగా విద్యుద్దీపాలతో పాటు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లను ఆయా జిల్లాల కలెక్టర్లు పర్యవేక్షించారు. అలాగే, సద్దుల బతుకమ్మను అన్ని మండలాలు, పురపాలికలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లోనూ ఘనంగా నిర్వహించారు. మరోవైపు, దేశ విదేశాల్లోనూ బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. ఆస్ట్రేలియాలోని అడిలైడ్‌తో పాటు లండన్ తదితర నగరాల్లో అక్కడ స్థిరపడ్డ తెలుగు మహిళలు బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు.

# ఆఖరిశ్వాస వరకు కాంగ్రెస్‌లో ఉంటా

### నన్ను కాంగ్రెస్ నుంచి బయటకు పంపేందుకు ఉత్తమ్ కుట్ర: మాజీ పిసిసి అధ్యక్షుడు విహెచ్

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ నుంచి బయటకు పంపేందుకు ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కుట్ర చేస్తున్నారని నేను గాంధీ కుటుంబానికి వీరాభిమానిని చచ్చేవరకు కాంగ్రెస్‌లోనే వుంటాను పిసిసి మాజీ అధ్యక్షుడు సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గం నుంచి గెలిచి మంత్రిని అయ్యాను అంబర్‌పేట అభివృద్ధికి చాల పనిచేశాను ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను లక్ష్మణ్ యాదవ్ అడుగుతున్నారు. గతంలో ఇక్కడి నుంచి యాదవ్‌లు గెలిచారు. గత ఎన్నికల్లో కోదండరామ్ గట్టిగా పట్టుపట్టి అడిగితే అదిష్ఠానం కూడా చెప్పడంతో వెనక్కి తగ్గినాను. ఇప్పుడు ఉత్తమ్ నా అంబర్‌పేట సీట్ వెంట పడ్డారు. ఇక్కడ నూతి శ్రీకాంత్‌గౌడ్‌ను ఉత్తమ్ ఎగదోస్తున్నాడు. శ్రీకాంత్ నాపై తప్పుడు ఎస్సీ ఎస్టీ కేసు పెట్టించారు. శ్రీకాంత్‌గౌడ్‌ను ఉత్తమ్ ప్రోత్సహించడం సరైనది కాదు. తనపై దుష్ప్రచారం చేస్తున్నారు అని హన్మంతరావు ఆవేదన చెందారు. గతంలో డబ్బులు తీసుకొని వెనక్కి తగ్గారని నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. హనుమంతరావు డబ్బులు తీసుకున్న వ్యక్తినా, డబ్బులకు అమ్ముడు పోయే వ్యక్తినైతే సగం హైదరాబాద్ నాదే వుండేది. సూర్యపేటలో బిసి మీటింగ్ పెట్టకుండా కుట్రలు చేశారు. ఉత్తమ్ కుమార్ టార్గెట్ చేస్తే నేను ఆయనను టార్గెట్ చేస్తాను. ఆయన మనుష్యులను మహేశ్వరెడ్డి, గూడురు నారాయణరెడ్డి, కౌశిక్‌రెడ్డిని బిఆర్‌ఎస్‌లోకి పంపింది మీరుకాదా అని నిలదీశారు. జగ్గారెడ్డిని కూడా పార్టీ నుంచి బయటకు పంపాలని కుట్రలు చేశారు. జగ్గారెడ్డితో రేవంత్‌రెడ్డితో ప్రతిరోజు మీడియాలో మాట్లాడించారు. జగ్గా రెడ్డిని టిపిసిసి అధ్యక్షుడు అయ్యే అవకాశం వుంటుందని ఉత్తం ప్రోత్సహించాడు. కాంగ్రెస్‌నుంచి బయటికి పోతానని బ్లాక్‌మెయిల్ చేసి పదవులు తెచ్చుకున్నాడు. నీకు నీ భార్యకు సీట్లు కావాలి మాకు సీట్లు వద్దా అని ప్రశ్నించారు. నేను పార్టీ లాయలిస్ట్‌ను అంబర్‌పేట సీటు నాది నాకు దక్క కుండా చేస్తే సహించం నేను ఉత్తమ్‌కుమార్ వెంట పడుతా అని హెచ్చరించారు. బిసిలకు ఎన్ని సీట్లు ఇచ్చారు? పార్లమెంట్ నియోజకవర్గంకు రెండు సీట్లు ఇస్తామని రేవంత్‌రెడ్డి, కొమటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు ఎన్ని ఇస్తారు బిసిలు కూడా నన్ను అడుగుతున్నరు. బిసిలకు న్యాయం చేయాలి.




అమ్మవారి విగ్రహాల నిమజ్జనం నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలకు సంబంధించిన రూట్‌మ్యాప్

# అమ్మవారి విగ్రహాల నిమజ్జనం

### ట్యాంక్‌బండ్ పరిసరాల్లో నాలుగు రోజులపాటు ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** దసరా పండగ సందర్భంగా నగరంలో పలుచోట్ల ప్రతిష్టించిన అమ్మవారి విగ్రహాల నిమజ్జనం పురస్కరించుకుని ఈ నెల 23వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ట్యాంక్ బండ్ పరిసరాలలో నాలుగురోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్ బాబు ఆదేశాలు జారీ చేశారు. ఆంక్షల వివరాలు ఇలావున్నాయి. పంజాగుట్ట, రాజ్‌భవన్ నుంచి వచ్చే వాహనాలను ఖైరతాబాద్ ఫ్లైఓవర్ వైపు అనుమతించకుండా నేరుగా షాదాన్ కాలేజివైపు మళ్లిస్తారు. నిరాం కారి, హెచ్‌టిపి నుంచి ఆక్బాల్ మినార్ వైపు వచ్చే వాహనాలను రవీంద్ర భారతి వైపు మళ్లిస్తారు. లక్‌డికాపూల్ నుంచి తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింది భాగంవైపు వచ్చే వాహనాలను ఫ్లైఓవర్ మీదుగా కట్టమైసమ్మ దేవాలయం వైపు మళ్లిస్తారు. ట్యాంక్‌బండ్ చౌరస్తా నుంచి తెలుగుతల్లి చౌరస్తా వైపు వచ్చే వాహనాలను ఎన్టీఆర్ మార్గ్ వైపు కాకుండా నేరు గా ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు.

నల్లగుట్ట రైల్వే బ్రిడ్జి నుంచి మినిస్టర్స్ రోడ్, నెక్లెస్ రోడ్, పివి మార్గ్ వైపు వచ్చే వాహనాలను నేరుగా రాణీగం జ్ మార్గంలో మళ్లిస్తారు. బుద్ధ భవన్ నుంచి నల్లగుట్ట, మినిస్టర్స్ రోడ్, నెక్లెస్ రోడ్, పివి మార్గ్ వైపు వచ్చే వాహనాలను రాణీగంజ్ వైపు మళ్లిస్తారు. నాంపల్లి నుంచి బిజెఆర్ సర్కిల్ వైపు వచ్చే వాహనాలను ఏఆర్ పెట్రోల్ బంక్ వైపు మళ్లిస్తారు. కాగా అమ్మవారి విగ్రహాల నిమజ్జనం కోసం సంజీవయ్య పార్క్, నెక్లెస్ రోడ్, జలవిహార్, ఎన్టీఆర్ గార్డెన్స్ వద్ద బేబీ పాండ్స్ ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఆంక్షల సమ యంలో అమ్మవారి విగ్రహాలు వున్న వాహనాలు పోలీసుల సూచనల మేరకు వెళ్లాల్సి వుంటుంది. ట్రాఫిక్ ఆంక్షలు వీలునుబట్టి సడలించడం, లేదా పొడిగించడం చేస్తారు. ట్రాఫిక్ ఇబ్బందులు వుంటే వాహనదారులు, సామాన్య ప్రజలు 9010203626 నంబర్‌కు ఫోన్ చేయాలని సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు కోరారు.

# ఐదు వేలు కాజేశాడు.. అడ్డుకున్నందుకు హత్య చేసాడు!

### అజ్మీర్ వెళ్లి గుండు కొట్టించి వేషం మార్చాడు

### నిఘా పెట్టి నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్ (బేగంపేట), అక్టోబరు 22, ప్రభాతవార్త :** బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన హనీషా బేగం (68)ది హత్యగా పోలీసులు నిర్ధారించారు. ఈ కేసులో నిందితుడైన ఆమె మనవడు షేక్ సాబెర్ (28)ని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్స్‌పెక్టర్ జుట్టు భాస్కర్ తెలిపారు. ఆదివారం బేగంపేట పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇన్స్‌పెక్టర్ వివరాలను వెల్లడించారు. ఆయన కథనం మేరకు.. బేగంపేట పాటిగడ్డ సమీపంలోని వికార్‌నగర్ కట్టెలమండీలో ఆరిఫాబేగం(68) ఒంటరిగా నివాసం ఉంటుంది. ఆమె కుమారుడు హబీబ్ కుటుంబంతో చిలకలగూడలోని వెంకటేశ్వర నగర్‌లో నివాసం ఉంటున్నారు. అతడి మూడో కుమారుడు షేక్ సాబెర్ (28)ఆటో నడుపుతుంటాడు.

అప్పుడప్పుడు నానమ్మ హనీషా బేగం వద్దకు వచ్చి డబ్బులు డిమాండ్ చేసేవాడన్నారు. అదే క్రమంలో నానమ్మ ఇంటికి వచ్చిన నిందితుడు సాబెర్ బీరువాలో నుంచి రూ 5000లు తీసుకుంటుండగా ఆమె అడ్డుకోవడంతో నానమ్మను టవల్‌తో ఊపిరి ఆడకుండా చేసాడన్నారు. అపస్మారక స్థితిలో కిందపడిపోయి ఉన్న ఆమెను సమీపంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా ఆమె అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారన్నారు. ఆ తర్వాత నిందితుడు అక్కడి నుంచి పారిపోయి అజ్మీర్ వెళ్లి గుండు కొట్టించుకున్నాడన్నారు. అయితే నిందితుడు నగరానికి చేరుకున్న విషయం తెలుసుకుని అదుపులోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించగా హత్య చేసినట్లు ఒప్పుకున్నాడన్నారు. నిందితుడిని అరెస్ట్‌చేసి అతనివద్ద నుంచి రెండు వేల రూపాయల నగదు. మోటారు సైకిల్‌తోపాటు మొబైల్ ఫోన్‌ను సీజ్‌చేసామని ఇన్స్‌పెక్టర్ తెలియజేసారు.

# సంక్షేమానికి ఎన్నికల కోడ్.. నిధుల విడుదలకు బ్రేక్!

### ● ఎన్నికల తదుపరే బిల్లుల క్లియరెన్స్

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సంక్షేమ నిధులకు బ్రేక్ పడింది. ఇప్పటికే పలు బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో వాటి క్లియరెన్స్‌కు అవాంతరాలు తప్పేటట్టు కనిపించడం లేదు. ఆర్థిక శాఖ చేసిన జాప్యం కారణంగా సంక్షేమ శాఖలకు రెండో త్రైమాసికం నిధుల విడుదల కాలేదు. దీంతో పలు రకాల చెల్లింపులు నిలిచిపోయి బకాయిలు పేరుకుపోయాయి. ప్రధానంగా పోస్టుమెట్రిక్ ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు భారీగా పేరుకుపోయాయి. సంక్షేమ శాఖలు ఆమోదించినప్పటికీ క్లియరెన్స్ రాక సుమారు 1,175 కోట్ల రూపాయల మేర బిల్లులు నిలిచిపోయాయి. ఇవి కాకుండా సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాలయాలకు సంబంధించి డైట్ చార్జీలు మరో 675 కోట్ల రూపాయలు కలిపితే మొత్తంగా 1,850 కోట్ల రూపాయలు పెండింగ్ బిల్లులు ఉండిపోయాయి. ఇవి ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలోని రెండో త్రైమాసికంలో వస్తాయని సంక్షేమ శాఖ అధికారులు ఆశలు పెట్టుకున్నా ఈ నిధులకు మోక్షం కలుగలేదు. విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాల కింద దాదాపు 12.60 లక్షల మంది లబ్దిపొందుతున్నారు. వీరితో పాటు, మరో 10 లక్షల మంది గురుకుల విద్యాలయ సంస్థలు, సంక్షేమ వసతి గృహాల్లో ఉంటున్నారు. గత కొంత కాలంగా ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, డైట్ చార్జీలకు నిధుల విడుదలలో జాప్యం చేయడంతో వేల కోట్ల రూపాల బిల్లులు పెండింగ్‌లో పడ్డాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఈ పెండింగ్ బిల్లులకు మోక్షం లభించే అవకాశం లేదని సంక్షేమ శాఖల అధికారులే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# నవంబర్ మూడో వారంలో మాయవతి బహిరంగ సభలు!

### ● పబ్లిక్ మీటింగ్ కోసం ప్లాన్ చేస్తున్న బిఎస్‌పి

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బీఎస్పీ అధినేత్రి మాయావతి పాల్గొననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 4 నుంచి 6 బహిరంగ సభలను ఏర్పాటు చేసేలా బీఎస్పీ రాష్ట్ర శాఖ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే బీఎస్పీ ఎన్నికల ప్రచారం ప్రారంభించి వివిధ నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. బీఎస్పీ మొదటి లిస్టులో 20 మందికి సీట్లను కేటాయించారు. రెండు, మూడు రోజుల్లో రెండో లిస్టును కూడా ప్రకటించడానికి అభ్యర్థుల పేర్లను కసరత్తు చేస్తున్నారు. బీఎస్పీ తాము రాష్ట్రంలోని 119 స్థానాల్లో పోటీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా 20 మందికి సీట్లను కేటాయించారు. దాంతోపాటు ఇప్పటికే ఎన్నికల మేనిఫెస్టోను కూడా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ రిలీజ్ చేశారు. బీఎస్పీ జాతీయ పార్టీ కావడంతో జాతీయ అధ్యక్షురాలు మాయావతితో బహిరంగ సభలను నిర్వహించడానికి పార్టీ ప్లాన్ చేస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీ అధినేత్రిని సంప్రదించగా.. నవంబర్ 19 నుంచి 21 వరకు రాష్ట్రంలో బహిరంగ సభల్లో పాల్గొనడానికి అంగీకారం తెలిపినట్టు తెలుస్తోంది. అయితే మొదటి విడతలో 4 నుంచి 6 వరకు బహిరంగ సభలను నిర్వహించేలా పార్టీ రాష్ట్ర శాఖ కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది.

# డిసెంబరు 4 నుండి బ్యాంకు ఉద్యోగుల సమ్మె

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబరు 4 నుండి 2024 జనవరి 20వ తేదీ వరకూ విడతల వారీగా బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు దిగనున్నారు. ఈ సమ్మెలో దేశ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంక్ ఉద్యోగులు పాల్గొంటారని ఆల్ ఇండియా బ్యాంకింగ్ యూనియన్ అసోసియేషన్ తెలిపింది. దేశ, రాష్ట్ర, ప్రాంతాల వారీగా ఆందోళనలు జరగనున్నట్లు తెలిపింది. కాగా భారత్‌లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంక్‌లకు చెందిన ఉద్యోగులు జనవరి 19, 20 తేదీల్లో దేశ వ్యాప్తంగా సమ్మెకు వెళతారని ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వెల్లడించింది. అంతకు ముందు పంజాబ్ నేషనల్ బ్యాంక్, పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, యూకో బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తదితర బ్యాంకు ఉద్యోగులు డిసెంబరు 4వ తేదీ నుండి 8వ తేదీ వరకూ సమ్మెకు దిగాలని నిర్ణయించారు. డిసెంబరు 11వ తేదీన ప్రైవేటు బ్యాంక్ ఉద్యోగు సమ్మె చేయనున్నారు. అనంతరం జనవరి 2వ తేదీ నుండి 6వ తేదీ వరకూ కూడా ప్రాంతా వారీగా సమ్మె చేయాని ఆల్ ఇండియా బ్యాంకింగ్ యూనియన్ అసోసియేషన్ నిర్ణయించింది. దీంతో ఉద్యోగులు సమ్మెకు వెళుతున్న ఆయా రోజుల్లో బ్యాంకింగ్ సేవలు నిలిచిపోనున్నాయి.

# లోపభూయిష్టంగా కాళేశ్వరం ప్రాజెక్టు

### ● ప్రభుత్వం, సిఎం నైతిక బాధ్యత వహించాలి: ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు




ఆదివారం మంథనిలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతున్న శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల సొమ్ము లక్షల కోట్లతో నిర్మించిన కాళే శ్వరం ప్రాజెక్టును లోపభూయిష్టంగా, నాణ్యత లోపంతో నిర్మించటంతో మేడిగడ్డ లక్ష్మి బ్యారేజీ వంతెన కుంగిపోయి ప్రమాదకర పరిస్థితిలో ఉందని, దీనికి పూర్తిగా నైతిక బాధ్యత బిఆర్‌ఎస్ ప్రభుత్వం, ముఖ్య మంత్రి కెసిఆర్ వహించాలని ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా మంథనిలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ లక్ష్మిబారేజీ వంతెన శనివారం రాత్రి కుంగిపోయి ప్రమాదకర పరిస్థితిలో ఉందని బ్యారేజీలోని బి బ్లాక్‌లోని 18,19,20,21 పిల్లర్ల మధ్య ఉన్న వంతెన ఒక అడుగు మేరకు కుంగిపోయిందని ఆయన తెలిపారు. లక్షల కోట్లు ప్రజా ధనాన్ని వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు లోప భూయి ష్టంగా నాణ్యతలేమితో నిర్మాణం చేశారని ఈ విషయంపైన ముఖ్య మంత్రి బాధ్యత వహించాల న్నారు. గొప్పల కోసం తక్కువ సమయంలో నాణ్యత లేకుండా ప్రాజెక్టును నిర్మాణం చేశారని కుంగిపోయిన బ్యారేజీగురించి ముఖ్యమంత్రి ఏం సమాదానం చెపుతారని ఆయన అన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును నీళ్లలో పారబోసారని ప్రాజెక్టు డిజైన్‌లో నిర్మాణంలో అనేక లోపాలు ఉన్నాయని ఇంజనీరింగ్ అధికారులు చేసిన తప్పి దాన్ని ఇరిగేషన్ ప్రిన్స్‌పల్ సెక్రటరీతోపాటు ముఖ్యమంత్రి కెసిఆర్ భాద్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు నాణ్యత పైన తెలంగాణ ప్రజ లకు ముఖ్యమంత్రి జవాబు చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టు రిడిజైనింగ్ సరికాదని చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో భూపాలపల్లి డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్‌రెడ్డి, మంథని ఎంపిపి కొండ శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్‌సెల్‌జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి జనగామ నర్సింగరావు, ఉపాధ్యక్షుడు కుడుదుల వెంకన్నతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 'కాళేశ్వరం' పిల్లర్లు కుంగటం ప్రాజెక్టు అవినీతికి నిదర్శనం

### సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలి

### ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అవినీతితోపాటు అప్పుల పాలు అయ్యిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్‌లో ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని 20వ నెంబర్ పిల్లర్ కుంగిపోవడం కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి అద్దం పడుతుంది. కెసిఆర్



మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతున్న దృశ్యం

కమీషన్ల కక్కుర్తి తెలంగాణ ప్రజలను 120 కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. ప్రాణహిత ప్రాజెక్టు నుండి కేవలం ఒక్క లిఫ్ట్ ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీరు చేరే అవకాశం ఉన్నప్పటికీ కెసిఆర్ రీడిజైనింగ్ పేరుతో మేడిగడ్డ అన్నారం సుందిళ్ల లిఫ్టులు నిర్మించి తెలంగాణ ప్రజలపై భారం మోపారు. మేడిగడ్డ 20వ పిల్లర్ వద్ద కుంగడంతో ఇరువైపులా పిల్లర్లపై ప్రభావం పడింది. ప్రాజెక్టు నిర్మాణంలో సాంకేతిక లోపం నిర్మాణ లోపం అవినీతి ప్రత్యక్షంగా కనబడుతున్నాయి. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే సిబిఐ విచారణకు ఆదేశించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.త క్షణమే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.లేని పక్షంలో పూర్తిస్థాయిలో కెసిఆర్ బాధ్యత వహించాలన్నారు.

# పల్లెబాట పట్టిన పట్నం

- ● దసరా సెలవులతో బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో పెరిగిన రద్దీ
- ● అడ్డగోలుగా టికెట్ల ధరలు పెంచేసిన ట్రావెల్స్ నిర్వాహకులు, అదేబాటన ఆర్టీసి
- ● టోల్‌గేట్ల వద్ద వాహనదారులకు తప్పని వెతలు



**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలో దసరా పండగ సందడి మొదలవడంతో నగర వాసులు పల్లెబాట పట్టారు. హైదరాబాద్‌తో పాటు శివా ర్లలోని లక్షలాది మంది ప్రజలు సొంత ఊళ్లకు బయలుదేరడంతో బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో ఒక్కసారిగా రద్దీ పెరిగి పోయింది. సోమవారం నాడు దసరా పండగ కావడంతో శనివారం నుంచే పట్నంవాసులు పల్లెబాట పట్టగా ఆదివారం ఈ రద్దీ మరింత పెరిగింది. జనం రద్దీ పెరగడంతో బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు ఒక్కసారిగా క్రిక్కిరిసి పోయాయి. ఇదే అదనుగా దూర ప్రాంతాలకు వెళ్లేవారి నుంచి ప్రైవేటు ట్రావెల్స్ అధికంగా ఛార్జీలు వసూలు చేస్తుండగా ఆర్టీసీ కూడా వడ్డనలో తగ్గక పోవడం గమనార్హం. మరోవైపు వాహనాల రద్దీతో తెలంగాణ నుంచి ఎపికి వెళ్లే టోల్ గేట్ల వద్ద ట్రాఫిక్ జాంలు ఏర్పడ్డాయి.

తెలుగు రాష్ట్రాలలో ముఖ్యమైన పండగల్లో దసరా ఒకటనేది తెలిసిందే. ఈ పండగకు నగరంలో వుండే లక్షలాది మంది ప్రజలు తమ సొంత ఊళ్లకు వెళ్లడం ఆన వాయితీగా వస్తుండడం విదితమే. ఈ ఏడాది దసరా పండగ విషయంలో మొదట కొంత సందిగ్ధత నెలకొనడంతో చివరకు సర్కారు ఈ విషయంలో స్పష్టత ఇచ్చి మం గళవారానికి బదులు సోమవారం నాడే దసరా పండగ సెలవు దినం ప్రకటించింది. దీంతో దసరా పండగ విషయంలో స్పష్టత వచ్చాక ప్రజలు శనివారం నుంచి పల్లె బాట పట్టసాగారు. ఆదివారం నాడు ఈ రద్దీ మరింత పెరిగింది. గ్రేటర్ హైదరాబాద్ నుంచే తెలుగు రాష్ట్రాలకు 40లక్షల మందికి పైగా ప్రజలు పల్లెలకు తరలివెళ్లిన ట్లు అంచనా. ఈ నేపథ్యంలో నగరంలోని అన్ని బస్ స్టేషన్లతో పాటు రైల్వే స్టేషన్లు కూడా రద్దీతో నిండిపోయాయి. ఇదే సమయంలో సొంత వాహనాలు వున్న వారు తమ వాహనాలలో నేరుగా ప్రయాణాలు సాగించడంతో విజయవాడ, బెంగళూరు, ముంబాయి జాతీయ రహదారులు వాహనాలతో క్రిక్కిరిసి పోయాయి. ఈ క్రమంలో టోల్ గేట్ల వద్ద వాహనాల రద్దీ బాగా కనిపించింది. దీంతో టోల్ గేట్ల వద్ద వాహనాల తాకిడి ఒక్కసారిగా పెరిగిపోయి ఎక్కడికక్కడ రద్దీ ఏర్పడింది. టోల్‌గేట్ల వద్ద ఇలాంటి పరిస్థితులు ఇంతకు ముందు కూడా అనేక సార్లు నెలకొన్నా పరిస్థితులను చక్కదిద్దే నాధుడు లేక పోవడం గమనార్హం. సాధారణ సమయంలో హైదరాబాద్ నుంచి విజయవాడకు ఐదు గంటల వ్యవధిలో వెళ్ల గలిగితే టోల్ గేట్ల వద్ద ఒక్కోసారి అంతకు రెండింతల సమయం గడపాల్సి వస్తోంది. గత ఏడాది సంక్రాంతి పండగ సమ యంలో కూడా టోల్ గేట్ల వద్ద ఇటువంటి పరిస్థితులే నెలకొన్నాయి. పండగలు, ఇతర ముఖ్య మైన సమ యాలలో టోల్ గేట్ల వద్ద వాహన దారుల ఇబ్బం దులను దృష్టిలో వుంచుకుని మూడు నాలుగు రోజు లకు సంబంధించిన మొత్తం టోల్‌ను తాము చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో పలు సందర్భాలలో పేర్కొన్నా ఇది ఆ చరణలో ఇంత వరకు అమలుకాలేదు. ఈ విషయమై తమకు జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ నుంచి లిఖిత పూర్వక మైన ఆదేశాలు రావాలని, అప్పటి వరకు ఏమీ చేయలేమని నిర్వా హకులు చెబుతుండడం గమనార్హం. మరోవైపు పల్లెబాట పట్టిన పట్నం వాసులకు ప్రైవేటు బస్సుల నిర్వాహకులతో పాటు ఆర్టీసీ కూడా దండిగా వడ్డ నలు చేసి సామాన్య ప్రజల జేబులు ఖాళీ చేయడం విశేషం.

**బోసిపోతున్న రహదారులు.. కాలనీల్లో పోలీసుల తనిఖీలు**

ఇదిలావుండగా దసరా పండగ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి లక్షలాది మంది ప్రజలు సొంత ఊళ్లకు ప్రయాణాలు సాగించిన నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్‌లో అనేకచోట్ల రహదారులు ఒక్కసారిగా బోసిపోయాయి. నిన్నటి వరకు నగర రహదారులు వాహనాలతో కిటకిటలాడిపోగా ఆదివారం నాడు ఇందులో మార్పు కనిపించింది.

చాలామంది సొంత ఊళ్లకు వెళ్లడంతో చాలాచోట్ల రహదారులపై వాహనాల రద్దీ తగ్గింది. నగరంలోని అన్ని ప్రధాన రహదారులతో పాటు ఇతర మార్గాలలో వాహనాల రద్దీ తగ్గడంతో వాహనాల సగటు వేగం ఒక్కసారిగా పెరిగింది. నిన్నటి వరకు నగరంలో వాహనాల సగటు వేగం 15 నుంచి 17 కిలోమీటర్లలోపే వుండగా శనివారం ఇది 30 కిలోమీటర్లను దాటడం విశేషం. మరోవైపు జంట నగరాలు శివారు ప్రాంతాలలో అనేక కాలనీలలో ప్రజలు సొంత ఊళ్లకు వెళ్లడంతో ఆయా ప్రాంతాలలో పోలీసులు పహారా పెంచారు. పండగల సీజన్‌లో ప్రజలు ఊళ్లకు వెళ్లిన సమయంలో దొంగలు స్వైర విహారం చేసిన ఉదంతాలు వుండడంతో దొంగల భ రతం పట్టేందుకు పోలీసులు పహారా కాయసాగారు. ఇదే సమంయలో కాలనీలకు దారితీసే మార్గాలలో వాహనాలను తనిఖీ చేయసాగారు. తనిఖీల సమయంలో కాల నీలకు కొత్తవారుగా అనిపించే వారిని ప్రశ్నించి, అనుమానితులుగా వుంటే అదుపులోకి తీసుకుంటున్నారు. పండగ సీజన్‌లో దొంగలు నేరాలకు పాల్పడకుండా వుండేందుకు ట్రైకమిషనరేట్ల పోలీసులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం తెలిసిందే.



ఆదివారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో నిర్వహించిన ఆయుధ పూజలో పాల్గొన్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

# దసరా తర్వాతే ప్రచారం ముమ్మరం

## రాష్ట్రానికి పలువురు కేంద్ర మంత్రులు, అమిత్‌షా రాక

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణలో జరిగే అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొననున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పోటాపోటీన ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆదివారం బిజెపి మొదటి జాబితా విడుదల అయింది. బిజెపి నేతలు కూడా ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి జాతీయ స్థాయి నేతలు రానున్నట్లు బిజెపి నేతలు చెబుతున్నారు. కేంద్రమంత్రులతో ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం తెలంగాణలో ప్రచారం చేయనున్నారు. తెలంగాణలో గెలుపే లక్ష్యంగా బిజెపి తన ప్రచారాన్ని ముమ్మరం చేయనుంది. ఇప్పటికే ప్రధాని నరేంద్రమోడితో పాటు కేంద్రహోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలో పలు సార్లు పర్యటించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన మరోసారి రాష్ట్ర ఖరారు అయింది. ఈనెల 27వ తేదిన పర్యటన ఉంటుందని బిజెపి నేతలు పేర్కొంటున్నారు. వీరితో పాటు అసోం, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రులు సైతం తెలంగాణలో పర్యటించనున్నారు. అసోం సిఎం హిమంత బిశ్వశర్మ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌లు రాష్ట్రంలో పర్యటించనున్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ అయితే ఎలా అభివృద్ధి చెందుతుందనే వీరు వివరించనున్నారు. తమ రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి, సంస్కరణలు వివరించనున్నారు. ఈనెల 28న అసోంసిఎం, 31న ఉత్తరప్రదేశ్ సిఎం పర్యటనలు ఖరారు అయ్యాయి.

## కల్కి అలంకరణలో 'అశ్వవాహనంపై' శ్రీనివాసుడు

**తిరుమల,అక్టోబరు 22 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరునికి తొమ్మిదిరోజులు జరిగిన నవరాత్రి బ్రహ్మోత్సవాల ఘట్టంలో చివరివాహనంగా ఆదివారం రాత్రి అశ్వవాహనసేవ జరిగింది. కలియుగాంతంలో స్వామి కల్కిమూర్తియై గుర్రంపై పయనిస్తూ,ఖడ్గధారియై దుష్టశిక్షణం, శిష్టరక్షణం చేస్తాడని పురాణాలు పేర్కొన్నాయి. ఈ అశ్వవాహనత్వం, కల్కి అవతారాన్ని గుర్తుచేస్తుంది. ఇంద్రునికి ఏనుగుతోబాటు గుర్రం కూడా వాహనంగా వుంది. ఆధ్యాత్మికంగా పరమాత్మే అశ్వం. ఆయనే మనహృదయంలోవుండి ఇంద్రియాల్ని నియంత్రిస్తున్నాడు. శ్రీమహావిష్ణువు కలియుగంలో తొలుత వేంకటాచలం చేరి అనంతరం పద్మావతిదేవిని పెండ్లాడటానికి మొట్టమొదట వేటనెపంతో గుర్రంపైనే వచ్చాడట. ఈ గుర్రమే తనకు వివాహ వాతావరణాన్ని కల్పించదనడంలో ప్రముఖ సాధన మైంది. అశ్వవాహనం ఓంకారానికి సంకేతమై కుండలినీ యోగంతో ప్రణవాన్ని చేరి, ఆనిందించే తత్త్వాన్ని ఈ బ్రహ్మోత్సవాలు కలిగిస్తున్నాయి.

## రాష్ట్రాలకు సబ్సిడీ ధరకు శనగపప్పు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** వన్ నేషన్ వన్ ప్రైస్ విధానంలో పప్పు ధాన్యాలకు ప్రత్యమ్నాయంగా శనగపప్పును రాష్ట్రాలకు సబ్సిడీపై కేంద్రం అందించనుంది. కేంద్రం వద్ద ఉన్న శనగపప్పువన నిల్వల్లో 20 శాతం మేర రిటైల్ సరఫరాగా మార్చి సబ్సిడీ ధరలకు వినియోగదారులకు అందించనుంది. భారత్ దాల్ బ్రాండ్ పేరుతో శనపప్పు ప్యాకెట్లను అందుబాటులోకి తెస్తోంది. కేజీ శనగపప్పు ప్యాకెట్ 60 రూపాయలుగా నిర్ణయించింది. రాష్ట్ర నియంత్రణలో ఉన్న సహకార సంస్థలకు కేంద్రం 2 లక్షల టన్నుల శనగపప్పును కేటాయించింది. కాగా రాష్ట్ర ప్రభుత్వ సంస్థ హైదరాబాద్ అగ్రికల్చరల్ కోపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్ (హాకా)కు 50 వేల టన్నుల శనగపప్పును కేంద్రం కేటాయించింది. దేశ వ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో భారత్ దాల్ బ్రాండ్ శనగపప్పు పంపిణీ బాధ్యతలను హాకు కేంద్రం అప్పగించింది. సుమారు 5 వేల వాహనాల్లో ఈ శనగపప్పును వినియోగదారులకు సరఫరా చేయనున్నారు. ఈ అక్టోబరు 1వ తేదీ నుండి హైదరాబాద్‌లో హాకా ఈ శనగపప్పు పంపిణీని ప్రారంభించనుందని అధికవర్గాలు వెల్లడించాయి.

## జన్‌ధన్ ఖాతాల్లో రూ.2.07 లక్షల కోట్లు జమ

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త** జన్‌ధన్ బ్యాంక్ ఖాతాల్లో 50.70 కోట్ల మంది లబ్దిదారులకు 2,06,781.34 కోట్ల రూపాయలు జమ చేసినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ 50 కోట్ల జన్‌ధన్ ఖాతాల్లో 56 శాతం మహిళలకు చెందినవే. గ్రామీణ, సెమీ, అర్బన్ ప్రాంతాల్లో 67 శాతం ఖాతాలు తెరిచారు. ఈ ఖాతాల ద్వారా దాదాపు 34 కోట్ల రూపే కార్డులు జారీ చేయబడ్డాయి. దేశంలో ఆర్థిక చేరికలను తీసుకువచ్చేందుకు కేంద్రం ప్రధాన్ మంత్రి జన్‌ధన్ యోజన (పీఎంజెడివై) జీరో బ్యాలెన్స్‌తో 2014లో ప్రారంభించింది. సుమారు 50కు పైగా ప్రభుత్వ పథకాల కింద ప్రయోజనాలు నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు బదిలీ అవుతున్నాయి. జన్‌ధన్ బ్యాంక్ ఖాతాల్లో 2 లక్షల కోట్ల రూపాయలకు పైగా సొమ్ము డిపాజిట్లు ఉన్నాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు.

## ధాన్యం టెండర్లకు ఇసి బ్రేక్

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త** ధాన్యం అమ్మకానికి సంబంధించి తెలంగాణ సర్కార్ నిర్వహిస్తున్న ఈ టెండర్లకు ఎన్నికల కమిషన్ బ్రేక్ వేసింది. రబీ సీజను ధాన్యం అమ్మకాలకు టెండర్ల ప్రక్రియను నిలిపివేస్తున్నట్లు ఎన్నికల కమిషన్ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ధాన్యం అమ్మకాలకు ఈ నెల 6వ తేదీన ఈ టెండర్లను అహ్వానించింది. ధాన్యాన్ని ఈ వేలం ద్వారా సుమారు 5 వేల కోట్ల రూపాయల మేర సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే దీనిపై ప్రతిపక్షాలు ఫిర్యాదు చేయడంతో ఎన్నికల కమిషన్ ధాన్యం అమ్మకం ప్రక్రియను నిలుపుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాము ఆదేశాలు ఇచ్చేంత వరకూ ధాన్యం అమ్మకానికి ఈ టెండర్లను పిలవొద్దని ఆదేశించింది.

## కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే నట్టేట మునగడమే: మంత్రి జగదీశ్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 22:** కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే నట్టేట మునుగుతారని మంత్రి జగదీశ్‌రెడ్డి హెచ్చరించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆదివారం సాయంత్రం మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్,బిజెపిలపై మంత్రి జగదీశ్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో కరెంట్ కోత లేక పంటలు ఎండిపోయిన పరిస్థితి ఉండేదని తెలిపారు. కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు ఉచితం 24 గంటల కరెంట్ అందిస్తున్నామని మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. కర్ణాటకలో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం కరెంట్ ఇవ్వడం లేదన్న మంత్రి జగదీశ్‌రెడ్డి చత్తీస్‌గఢ్‌లో ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్,బిజెపి పాలిత రాష్ట్రాల్లో 5,6 గంటలే కరెంట్ ఇస్తున్నారని చెప్పారు. అదే విధంగా తెలంగాణలో బిజెపికి అభ్యర్థులు లేరని వెల్లడించారు.

# ఎస్సీల సంక్షేమానికి మోడీ సర్కారు అవిరళ కృషి

- కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 22, ప్రభాతవార్త:** బిజెపి ప్రభుత్వం ఎస్సీలకు పెద్దపీట వేస్తూ వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. సికిందరాబాద్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి శారదా మల్లేష్ ఆధ్వర్యంలో బిజెపి సికింద్రాబాద్ అసెంబ్లీ ఎస్సీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం లాలాపేట్ నఫీజ్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో ఎస్సీలకు సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. వెనుకబడిన వారందరి అభివృద్ధి, సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిని చేసిన ఘనత బిజెపిదే అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో బాబూజగ్జీవన్ రామ్‌ను ప్రధానమంత్రిని చేయాలని బిజెపి ప్రయత్నిస్తే కాంగ్రెస్ అడ్డుకుందని ఆరోపించారు. ప్రస్తుతం కేంద్రం కేబినెట్‌లో 12 మంది ఎస్సీ సామాజిక వర్గాలకు చెందినవారికి మంత్రి పదవులు ఇచ్చిన ఘనత బిజెపిదే అన్నారు. స్టాండర్డ్ స్టార్టప్ కార్యక్రమాలతో ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో సుమారు 4 కోట్ల మందికి డబుల్‌బెడ్ ఇళ్లను కట్టించడం జరిగిందన్నారు. ఇందులో ఎక్కువగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారే ఉన్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డిని నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీమేయర్ బండ కార్తికరెడ్డి బిజెపి నాయకులతోపాటు ఎస్సీ సామాజికవర్గానికి చెందిన డా. ఆంజనేయులు, డా.శ్రీనివాస్, డా.అరుణ, వెంకటస్వామి, తిరుపతి, ఎం.మహేందర్, మాజీ జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రాములు, కొప్పు భాష, ఎస్.రాజు, కరుణాకర్, ఎస్.నరేష్, మహేందర్, సాయి, సుబ్బారావు, రాజు, రామకృష్ణ, శ్రీను, ధనుష్, బాబు, దేవుడుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం బిజెపి సికిందరాబాద్ అసెంబ్లీ ఎస్సీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

# మంత్రి కెటిఆర్‌కు సంస్కారం లేదు

- మాజీ మంత్రి జానారెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త**రాష్ట్ర మంత్రి కెటిఆర్‌కు సంస్కారంలేదు, రాహుల్‌గాంధీ పై సంస్కారం లేకుండా మాట్లాడారు. సంస్కారంలేని వాళ్ల గురించి ఎక్కువగా మాట్లాడను అని మాజీ మంత్రి జానారెడ్డి వ్యాఖ్యానించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఐదలక్షల 50వేల అప్పులు చేసి మోడి చేసిన అప్పులను బిఆర్ఎస్ నేతలు విమర్శిస్తారని జానారెడ్డి అపహాస్యం చేశారు. 2004నుంచి 2014 వరకు ఈప్రాంతంలో 6.5 శాతం తలసరి ఆదాయం పెరిగిందని మీ పాలనలో 2014నుంచి తొమ్మిదేళ్లలో ఎంత తలసరి ఆదాయం పెరిగిందో వివరించాలని డిమాండ్ చేశారు. 2004లోనే కాంగ్రెస్ ఉచితన కరెంటు ఇచ్చిందని జానారెడ్డి గుర్తుచేశారు. పెండింగ్ బిల్లులు రద్దుచేసింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన గతమెంతో గొప్పదని వివరించారు. ఇప్పుడు కొనసాగిస్తున్న ఉచిత కరెంటు మేం మొదలు పెట్టిన సాంప్రదాయంకు కొనసాగింపు మాత్రమే అని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు కొందామన్నా దొరికేది కాదని ఇపుడు కరెంటు ఉత్పత్తి పెరగడంతో ప్రభుత్వం కొంటుంది. అయినా తెలంగాణలో రైతాంగంకు 8గంటలకు మించి కరెంటు ఇవ్వడంలేదని ఉమ్మడి రాష్ట్రంలో మేం ఇచ్చిన కరెంటును బిఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని ఆయన అన్నారు.బిఆర్ఎస్ గత ఎన్నికల హామిని నెరవేర్చలేదని దళితులకు మూడుఎకరాల భూమి ఇవ్వలేదని దుయ్యబట్టారు. విశాల దృక్పథంతో కాంగ్రెస్ పనిచేస్తుందని సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని 60 ఏళ్ళు ఏ పదవి కాంక్షలేకుండా స్వాతంత్రం కోసం పోరాడింది కాంగ్రెస్ కదా అని ఆయన ప్రశ్నించారు. ఉపాధిహామి ఆహారభద్రత అటవీహక్కులు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీకాదా? ఆయన నిలదీశారు. అటవీహక్కులు ఇవ్వకపోతే పోడుభూమలు వచ్చేవా అని ఆయన ప్రశ్నించారు. ప్రజల ఆకాంక్ష నెరవేర్చడానికి కాంగ్రెస్ సిద్దంగా వుంది. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన ప్రగతి ఎవ్వరు కూడా సాధించలేదని ఆయన అన్నారు.బిఆర్ఎస్‌ను ప్రజలు సహించే పరిస్థితిలో లేరు. కాంగ్రెస్‌ను నిలబెట్టడానికి ప్రజలు సిద్ధమైనారు.ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి కాంగ్రెస్ సిద్ధమని ఆయన అన్నారు.

## ఈ ఎన్నికల్లో అన్ని సీట్లలో బిజెపికి డిపాజిట్లు గల్లంతు

### సోలాపూర్‌లో సద్దుల బతుకమ్మ వేడుకకు హాజరైన కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 22:** గత ఎన్నికల్లో 105 సీట్లలో బిజెపి డిపాజిట్ కోల్పోయిందని, ఈ ఎన్నికల్లో అన్ని సీట్లలో డిపాజిట్ కోల్పోతుందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెప్పారు. తెలంగాణలో వార్ వన్‌సైడేనని,బిఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో మరోసారి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. మూడోసారి సిఎం కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని... హ్యాట్రిక్ కొడతారన్నారు. సోలాపూర్‌లో సద్దుల బతుకమ్మ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ... గత పదేళ్లలో రైతులు,మహిళలు,యువత,ఎస్సీ,ఎస్టీ,బీసీ సాధికారత కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచి పనులే తమను గెలిపిస్తాయన్నారు. సిఎం కెసిఆర్‌ను మరోసారి ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు.



# నేను జైలులో లేను.. ప్రజల హృదయాల్లో ఉన్నా

## తెలుగు ప్రజలకు జైలునుంచి చంద్రబాబు బహిరంగ లేఖ

### ప్రజల నుంచి నన్ను ఒక్క క్షణం కూడా ఎవ్వరూ దూరం చేయలేరు

### ఆలస్యమైనా న్యాయం గెలుస్తుంది.. నేను త్వరలో బయటకొస్తాను

### ప్రజల కోసం, ఎపి ప్రగతి కోసం రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తాను

### అందరికీ దసరా శుభాకాంక్షలు: చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు22, ప్రభాతవార్త :** ఓటమి భయంతో జైలు గోడలమధ్య బంధించి ప్రజలకి నన్ను దూరం చేశామనుకుంటున్నారు. నేను ప్రస్తుతం ప్రజల మధ్యలో లేకపోవచ్చు. అభివృద్ధి రూపంలో ప్రతీ చోటా కనిపిస్తాను. సంక్షేమం పేరు వినిపించినా ప్రతీసారి నాపేరే తలుస్తారు. ప్రజల్నించి ఒక్కరోజు కాదు, ఒక్క క్షణం కూడా నన్ను దూరం చేయలేరు. నేను జైలులో లేను, ప్రజల హృదయాల్లో ఉన్నాను అంటూ తనకు ప్రజలతో ముడిపడిన అనుబం ధాన్ని టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి తెలుగు ప్రజలకు విడుదల చేసిన లేఖలో వివరించారు. ములాఖత్‌లో భాగంగా తనను కలిసిన కుటుంబ సభ్యులకు తెలుగు ప్రజ లను ఉద్దేశించి తాను రాసిన లేఖని అందజేశారు.

**రాసిన బహిరంగ లేఖ....**

నా ప్రియాతి ప్రియమైన తెలుగు ప్రజలందరికీ నమస్కారాలు. నేను జైలులో లేను. మీ అందరి గుండెల్లో ఉన్నాను. ఉవ్వెత్తున ఎగసిపడుతున్న ప్రజా చైతన్యంలో ఉన్నాను. విధ్వంస పాలనని అంతం చేయాలనే మీ సంకల్పంలో ఉన్నాను. ప్రజలే నాకుటుంబం. జైలు గోడల మధ్య కూర్చుని ఆలోచిస్తూఉంటే 45 ఏళ్ల ప్రజా జీవితం నా కళ్ల ముందు కదలాడుతోంది. నా రాజకీయ ప్రస్థానమంతా తెలుగు ప్రజల అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యంగా సాగింది. దీనికి ఆ దేవుడితో పాటు మీరే సాక్ష్యం. ఓటమి భయంతో నన్ను జైలు గోడల మధ్య బంధించి ప్రజలకి దూరం చేశామనుకుంటున్నారు. నేను మీ మధ్య తిరుగుతూ ఉండకపోవచ్చు. కానీ అభివృద్ధి రూపంలో ప్రతీ చోటా కనిపిస్తూనే ఉంటాను. సంక్షేమం పేరు వినిపించిన ప్రతీసారి నేను గుర్తుకొస్తూనే ఉంటాను. ప్రజల్నించి ఒక్కరోజు కాదు కదా ! ఒక్క క్షణం కూడా నన్ను దూరం చేయలేరు. కుట్రలతో నాపై అవినీతి ముద్ర వేయాలని ప్రయత్నించారు కానీ.. నేను నమ్మిని విలువలు, విశ్వసనీయతని ఎన్నడూ చెరిపేయలేరు. ఈ చీకట్లు తాత్కాలికమే. సత్యం అనే సూర్యుడి ముందు కారు మబ్బులు వీడిపో తాయి. సంకెళ్లు నా సంకల్పాన్ని బంధించలేవు. జైలు గోడలు నా ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీయలేవు. జైలు ఊచలు నన్ను ప్రజల్నించి దూరం చేయలేవు. నేను తప్పుచేయను, చేయనివ్వను. ఈ దసరాకి పూర్తి స్థాయి మ్యానిఫెస్టో విడుదల చేస్తానని రాజమహేంద్రవరం మహానాడులో ప్రకటించాను. అదే రాజమహేంద్రవరం జైలులో నన్ను ఖైదు చేశారు. త్వరలో బయటకొచ్చి పూర్తిస్థాయి మ్యానిఫెస్టో విడుదల చేస్తాను. నా ప్రజల కోసం, వారి పిల్లల భవిష్యత్తు కోసం రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తాను. ఎప్పుడూ బయటకు రాని స్వర్గీయ నందమూరి తారకరామారావు బిడ్డ, నాభార్య భువనేశ్వరిని నేను అందుబాటులోలేని ఈ కష్ట కాలంలో ప్రజల్లోకి వెళ్లి వారితరుపున పోరాడాలని నేనుకోరాను. ఆమె అంగీకరించింది. నా అక్రమ అరెస్టుతో తల్లడిల్లి మృతిచెందిన వారి కుటుంబాలని పరామర్శించి, అరాచక పాలనను ఎండగట్టడానికి 'నిజం గెలవాలి' అంటూ మీ ముందుకు వస్తోంది. జనమే నా బలం, జనమే నా ధైర్యం. దేశ విదేశాల్లో నా కోసం రోడ్డెక్కిన ప్రజలు వివిధ రూపాల్లో మద్దతు తెలుపుతున్నారు. నా క్షేమం కోసం కుల, మత, ప్రాంతాలకు అతీతంగా మీరు చేసిన ప్రార్థనలు ఫలిస్తాయి. న్యాయం ఆలస్యం అవ్వొచ్చునేమో కానీ, అంతిమంగా గెలిచేది మాత్రం న్యాయమే. మీ అభిమానం, ఆశీస్సులతో త్వరలోనే బయటికి వస్తాను. అంతవరకూ నియంత పాలనపై శాంతియుత పోరాటం కొనసాగించండి. చెడు గెలిచినా నిలువదు, మంచి తాత్కాలికంగా ఓడినట్లు కనిపించినా కాల పరీక్షలో గెలిచి తీరుతుంది. త్వరలోనే చెడుపై మంచి విజయం సాధిస్తుంది. అందరికీ విజయదశమి శుభాకాంక్షలతో మీ చంద్రబాబు నాయుడు స్నేహాబ్లాక్, రాజమహేంద్రవరం జైలు నుంచి.



# బంగారు రథంపై ఉభయదేవేరులతో మలయప్ప

## అశ్వాలుగా రథంలాగిన మహిళా భక్తులు

**తిరుమల,అక్టోబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు బ్రహ్మదేవుడే స్వయంగా కలియుగవైకుంఠం తిరుమలలో తొమ్మిదిరోజులపాటు నిర్వహించే నవరాత్రిబ్రహ్మోత్సవాలలో ఎనిమిదవరోజు ఆదివారం ఉదయం భూదేవిశ్రీదేవిసమేత మలయప్పస్వామి మహోన్నత బంగారురథంపై అధిరోహించాడు. బంగారు గుర్రాలు పూన్చిన స్వర్ణరథాన్ని స్వయంగా మహిళా భక్తులే గోవిందనామస్మరణలతో రథం లాగడం ప్రత్యేకత. ఉదయం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకున్న తరువాత ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామిని ఆలయంముందు మహోన్నత బంగారురథంపై అధిరోహింపజేశారు. అర్చకులు కర్పూరహారతులిచ్చి ఆలయమాడవీధుల్లో ప్రదక్షిణగా బయలుదేరింది. స్వామివారి స్వర్ణరథంముందు భక్తులు గోవిందా...వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణలతో స్వయంగా ఈ రథాన్నిలాగి భక్తిపారవశ్యంతో పునీతులయ్యారు. భక్తులు తిరుమాఢవీధులలో అడుగడుగునా నీరాజనాలు సమ ర్పించారు. గోవిందనామ సంకీర్తనలు, పలురకాల భజనల నినాదాలు మిన్నుముట్టాయి. శ్రీహరి గరుడ ధ్వజుడై నాలుగు గుర్రాలు పూన్చిన బంగారురథంపై విహరించాడు. తిరుమాడవీధులలో స్వర్ణ రథోత్సవంలో ఎలాంటి అపశృతులు,అవాంఛనీయ సంఘటనలు జరగకుండా టిటిడి ఇంజనీరింగ్ అధికారులు గట్టి భద్రతా చర్యలు తీసుకున్నారు. ఈ స్వర్ణరథోత్సవంలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహామండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్‌ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి, ఏపిఆర్ఒనీలిమ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

# నేడే 'చక్రస్నానమహోత్సవం'

## ముగింపునకు చేరుకున్న నవరాత్రిబ్రహ్మోత్సవాలు

**తిరుమల, అక్టోబరు 22ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రపుణ్యక్షేత్రంశేషాచలం కొండల్లో సప్తగిరుల్లో వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవ వైభవం సోమవారం (నేటి)ఉదయంతో ముగింపుకుచేరుకుంటుంది. బ్రహ్మోత్సవాల్లో చివరివాహనంగా అశ్వవాహనసేవ ఆదివారంరాత్రి జరిగింది. చివరిఘట్టంగా చక్రస్నానమహోత్సవం నిర్వహిస్తారు. చక్రత్తాళ్వార్‌కు జరిగే ఈ పవిత్ర కార్యక్రమం ఆలయానికి పక్కనేవున్న శ్రీవరాహస్వామి ఆలయంకు ఆనుకుని ఉన్న పుష్కరిణిలో జరుగుతుంది. సోమవారం ఉదయం 6గంటల నుండి 9గంటల మధ్య శుభముహూర్తాన ఈ పవిత్రకార్యక్రమం నిర్వహిస్తారు. పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం ముందు మలయప్పస్వామివారికి ఉభయ దేవేరులకు విశేష తిరుమంజనం నిర్వహిస్తారు. పాలు,పెరుగు, నెయ్యి,తేనె కొబ్బరిజలం ఇత్యాది పవిత్రసుగంధద్రవ్యాలతో ఈ అభిషేకం చేస్తారు. ధూపదీపాలతోస్వామివారు ప్రసన్నుడవుతాడు. చక్రస్నా సమయంలో భక్తులు,అర్చకులు, అధికారులు అందరూ పవిత్ర స్నానం ఆచరిస్తారు. ఇప్పటికే టిటిడి అధికారులు,పోలీసు యంత్రాంగం పుష్కరిణి వద్ద గట్టి ఏర్పాట్లుచేసింది. భక్తులు రోజంతా పవిత్ర స్నానం ఆచరించేలా అన్ని చర్యలు తీసుకుంది. ఈ పవిత్ర కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమ వుతాయి. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, అవరోహణం ఉండవు.

**చక్రస్నానమహోత్సవానికి సిద్దం: టిటిడి ఇఒ ధర్మారెడ్డి**

ఏడుకొండలదేవుడి తొమ్మిదిరోజుల నవరాత్రిబ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయంతో ముగింపుకుచేరు కొంటున్నాయి. బ్రహ్మోత్సవాల్లో చివరిఘట్టం చక్రస్నానమహోత్సవం స్వామివారిపుష్కరిణిలో జరుగు తుంది. నేటి ఉదయం 6గంటల నుండి 9గంటల మధ్య ఈ కార్యక్రమం నిర్వహిస్తారు.ఎంతో పవిత్రమైన చక్రస్నానమహోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసినట్లు టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి తెలిపారు. తిరుమలలో చక్రస్నాన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. భక్తులు పుష్కరిణిలోనికి ప్రవేశించేందుకు,తిరిగి వెలుపలకు వెళ్ళేందుకు వీలుగా ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. టిటిడి అధికారలు,విజిలెన్స్, పోలీసులు సమన్వయంచేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తారాన్నారు.



# రూ.100 కోట్ల క్లబ్‌కు చేరువలో...



నందమూరి బాలకృష్ణ నటించిన తాజా చిత్రం భగవంత్ కేసరి తాజాగా విడుదలై సంచలన విజయం అందుకుంది. థియేటర్ల వద్ద కలక్షన్ల వర్షం కురిపిస్తోంది. అనిల్‌రావిపూడి ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. సందేశాత్మక చిత్రంగా విడుదలైన ఈ మూవీ థియేటర్ల వద్ద గర్జన చేస్తోంది.. ఫ్యామిలీ ఆడియెన్స్‌తో పాటుమాస్ ప్రేక్షకులకు ఆకట్టుకుంటోంది.. దీంతో మేకర్స్ స్క్రీన్స్ కౌంట్‌ను పెంచేశారు. ఈ కారణంగా తొలిరెండు రోజుల్లో ప్రపంచ వ్యాపనతంగా రూ.50కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను అందుకున్న ఈమూవీ మూడవ రోజుశనివారం కూడ అదే జోరు కొనసాగించిందని మేకర్స్ తెలిపారు.. మూడో రోజు తెలుగు, 2డిలో మార్నింగ్ షో అక్యూపెన్సీ 33.87 శాతం, మ్యాట్నీ షో ఆక్యుపెన్సీ 48.60 శాతం, ఫస్ట్ షో ఆక్యుపెన్సీ 56.85శాతం, సెకండ్ షో ఆక్యుపెన్సీ 63.04శాతం నమోదైందని తెలిపారు. మూడవ రోజు తెలుగు రాష్ట్రాల్లో వసూళ్ల విషయానికొస్తే..మొత్తంగా 10.65 కోట్ల షేర్ వచ్చిందని ట్రేడ్ వర్గాలు తెలిపాయి. వరల్డ్‌వైడ్‌గా మూడో రోజు రూ.19.90 కోట్ల గ్రాస్ వచ్చిందని తెలిసింది. మూడో మొత్తంగా ప్రపంచ వ్యాప్తంగా గ్రాస్ రూ.71.02 కోట్లు అందుకుందని తెలిసింది.

# డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో నాని 31వ చిత్రం



డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో మోస్ట్ లవబుల్ కాంబినేషన్ నాచురల్‌స్టార్ నాని, ప్రియాంక అరుళ్ మోహన్, వివేక్ ఆత్రేయ, నాని31వ అనౌన్స్ మెంట్ వీడియోను విడుదల చేశారు.. అంతే సుందరానికి.. వంటి కల్ట్ ఎంటర్‌టైనర్‌ను అదించిన నాచురల్ స్టార్ నాని టాలెంటెడ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మరోసారి నాని 31 కోసం కలిసి వస్తున్నారు.. తమ గత చిత్రం ఆస్కార్ మూవీ ఆర్‌ఆర్‌ఆర్‌ను అందించిన డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ పై డివివి దానయ్య , కళ్యాణ్ దాసరి ఈచిత్రాన్ని నిర్మించనున్నారు.. ఈచిత్రంతో నానికి జోడీగా ప్రియాంక అరుళ్ మోహన్‌ను హీరోయిన్‌గా మేకర్స్ ఎంపిక చేశారు.. ఈసారి డిఫరెంట్ జోనర్‌ని ఎక్స్‌ప్లోర్ చేయబోతున్నారు.. తాజగా విడుదలైన అనౌన్స్‌మెంట్ వీడియోలో అది స్పష్టంగా కన్పిస్తోంది... షార్ట్ వీడియో షూట్ మేకింగ్ కోసం జరుగుతున్న పనులు గురించి స్నీక్ పీక్ ప్రజెంట్ చేస్తోంది.. ఈ సారి ఎగ్జయిటింగ్‌గా ఉండేలా ప్రామిస్ చేస్తున్న నాని కళ్లలోఇంటెన్స్‌ను చూడొచ్చు... వీడియోలో ఉపయోగించిన కలర్స్, నేపథ్య సంగీతం చూస్తుంటే నాని, వివేక్ ఈసారి చాలా డిఫరెంట్ జోనర్‌తో అలరించనున్నారని అర్ధమవుతోంది.. చివర్లో ఎక్స‌యిటింగ్ అప్‌డేట్ ఇచ్చారు. నాని 31ని 23న రివీల్ చేసి, 24న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నారు.. మరిన్ని వివరాలను లాంచింగ్ రోజులన తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# రికార్డుస్థాయి విజయాలకు కేరాఫ్..'డార్లింగ్'

వందేళ్ల తెలుగు సినిమా చరిత్రలో ఒక్కో హీరోది ఒక్కో ప్రత్యేక, గొప్పదనం ఉన్నాయి. పౌరాణిక పాత్రల్లో మరెవరికీ సాధ్యం కానంత గొప్పగా నటించిన ఖ్యాతిపొందారు ఎన్టీఆర్.. సామాజిక చిత్రాల్లో ఏఎన్నార్ ఒక దిగ్గజం.. కాగా అత్యధిక సినిమాల్లో నటించిన తెలుగు తెరకు సరికొత్త టెక్నాలజీని పరిచయం చేసిన ఘనత సూపర్‌స్టార్ కృష్ణది.. ఫెరోషియస్ పాత్రలకు కృష్ణంరాజు మకుటంలేని మహారాజైతే,,,బాక్సాఫీసు అంకెలను పరుగులకు పరుగులు నేర్పింది మెగాస్టార్‌చిరంజీవి.. ఇలా తెలుగు తెర దిగ్గజాల స్ఫూర్తిని, లెగసీని కొనసాగిస్తూ మన సినిమాను పాన్‌ఇండియా స్థాయికి చేర్చిన హీరో ప్రభాస్. ఇవాళ ఈ పాన్‌స్టార్ ప్రభాస్ పుట్టినరోజు.. ఈశ్వర్ సినిమాతో ఆయన అడుగుపెట్టారు.. అరంగేట్రం వరకే వారసత్వం.. ఆ తర్వాతనే నిలబెట్టేది వారి సత్తానే అని ప్రూవ్ చేశారు. రెబల్‌స్టార్ కృష్ణంరాజు వారసుడిగా ఈశ్వర్ సినిమాతో పరిచయం అయిన ప్రభాస్ నటనలో ఆత్మవిశ్వాసం పరిణితి ప్రదర్శించారు. వర్షం మూవీ ప్రభాస్‌కు తొలిసారి బిగ్ కమర్షియల్ హిట్ .. రాజమౌళి కాంబినేషన్‌లో చేసిన



## హ్యాపీ బర్త్‌డే టు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్

ఛత్రపతి మాస్ హీరోగా తిరుగులేని స్టార్‌డమ్‌ను అందించింది.. డార్లింగ్, మిస్టర్ ఫర్ఫెక్ట్ సినిమాలతో ఆడియెన్స్‌కు బాగా దగ్గరయ్యారు ఆయన. రాఘవేంద్ర, అడవిరాముడు, చక్రం, పౌర్ణమి, యోగి, మున్నా, బుజ్జిగాడు, బిల్లా, ఏక్‌నిరంజన్, రెబల్, వంటి సినిమాలన్నీ నటుడిగా ప్రభాస్ వెర్సటాలిటీ చూపిస్తాయి.. మిర్చి ఆయన కెరీర్‌లోనే ఓస్పెషల్ సూపర్‌హిట్. బాహుబలి రెండు సినిమాల రికార్డుస్థాయి విజయాలతో పాన్‌ఇండియా స్టార్ అయ్యారు ఆయన. తెలుగు రాష్ట్రాల బాక్సాఫీసు మార్కెట్‌ను జాతీయస్థాయికి తీసుకెళ్లిన ఘనత ప్రభాస్‌కే దక్కుతుది.. ఏ తెలుగు హీరోకి సాధ్యకాని రికార్డులెన్నో ప్రభాసన తిరగరాశారు.. తెలుగు సినిమాకు 2000 కోట్ల కలెక్షన్స్ సాధించే సత్తా ఉందని బాహుబలి2 తో ప్రభాస్ నిరూపించారు. ఓవర్సీస్ మార్కెట్‌లోపది మిలియన్లకు పైగా వసూళ్లను సాధించిన తొలి హీరోప్రభాస్.. బాహుబలి రెండు సినిమాల తర్వాత ప్రభాస్ ఇమేజ్ ఇక ఓన్లీ తెలుగు సినిమా చేసే స్థాయి దాటిపోయింది.. కాలువల్లో స్టీమర్లు నడపలేం.. అలాగే ప్రభాస్ ఇమేజ్ కూడ టాలీవుడ్‌కే పరిమితం చేయలేనంత ఎదిగింది.. అందకు తగ్గట్టు పాన్‌ఇండియా సినిమాలు లైనప్ చేసుకున్నారు ఆయన. ప్రభాస్ ప్రస్తుతం చేస్తున్న భారీ సినిమాల లైనప్ చూస్తుంటే.. ఫ్యూచర్ సినిమా రికార్డులకు ఆయనేచత్రపతి అని అంచనా వేయొచ్చు..





హోంబలే ఫిలింస్ నిర్మాణంలో దర్శకుడు ప్రశాంత్ నీల్ రూపొందిస్తున్న సలార్ పార్ట్ 1 సీజ్‌ఫైర్ డిసెంబర్22న రిలీజ్‌కాబోతోంది.. ఈ సినిమాపై దేశవ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రియులు ఎదురుచూస్తున్నారు.. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ నిర్మిస్తున్న కల్కి 2898 ఏడీ పాన్ వరల్డ్ ప్రాజెక్టుగా రాబోతోంది..

# యూత్‌ను ఆకట్టుకునేలా 'స్పీడ్ 220'

గణేష్, హేమంత్ ప్రీతి సుందర్, జాహ్నవి శర్మ హీరో హీరోయిన్లుగా విజయలక్ష్మి ప్రొడక్షన్స్‌లో హర్షా బెజగం దర్శకుడిగా నిర్మించిన చిత్రం స్పీడ్ 220.. (ట్రూ లవ్).. ఈ సినిమా టీజర్‌ను ప్రొడ్యూసర్ సి.కల్యాణ్ చేతులమీదుగా విడుదల చేశారు.. ఈసినిమాను చిత్ర నిర్మాతలు ఎక్కడా తగ్గకుండా చిత్రాన్ని నిర్మించారు. దర్శకుడు హర్ష చాలా బాగా రూపొందించారు..ఈ ఇసినిమా అన్నివర్గాల ప్రజలను అలరిస్తుందని ముఖనయంగా యూత్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని కల్యాణ్



అన్నారు.. ఈసినిమాలో నటించిన నటీనటులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈచిత్రానికి ప్రొడ్యూసర్లుగా సూర్యనారాయణ, దుర్గారావు, ఆనంద్ వ్యవహరిస్తున్నారు. ఈ స్పీడ్ 220 ఊవీ కథ చాలా కొత్తగా ఉంటుందని తెలిపారు. ప్రజెంట్ జనరేషన్‌లో యూత్‌కు ఈ మూవీ చాలా కనెక్ట్ అవుతుందని, ఈచిత్రానికి శేఖర్ మోపూడి మ్యూజిక్ అందించగా, సినిమాటోగ్రఫీగా క్రాంతి కుమార్ వ్యవహరించారు. ఈ సినిమాలో నటీనటులకు దర్శకుడు హర్ష బెజగం ధన్యవాదాలు తెలిపారు.




# తండ్రి కొడుకల ఎమోషన్‌తో కొత్తచిత్రం

స్లేట్ పెన్సిల్ స్టోరీస్ బ్యానర్‌పై ప్రభాకర్ అరిపాక సమర్పణలో పృధ్వీ పొలవరపు నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం1గా తెరకెక్కుతున్న ద్విభాషా చిత్రంపూజాకార్యక్రమాలతో ప్రారంభమైంది.. నటుడు ధనరాజ్ మొదటిసారి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసినిమాలో ప్రముఖ నటుడు సముద్రఖని



ప్రధానపాత్రలోనటిస్తున్నారు. ఈచిత్రం పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లో జరిగాయి.. శివ బాలాజి, దర్శకుడు సుబ్బు, బలగం వేణు తదితరులు పాల్గొన్నారు. అమిగోస్ డైరెక్టర్ రాజేంద్ర తెలుగు స్క్రిప్టును అందజేశారు. దర్శకుడు భరత్ కమ్మ తమిళ స్క్రిప్టును అందజేశారు..సుడిగాలి సుధీరన, చమ్మక్‌చంద్ర, తాగుబోతు రమేష్, మధునందన్, ఖయూమ్, భూపాల్, పృధ్వీ, రాకెట్ రాఘవ తదితరులు పాల్గొన్నారు.తండ్రి కొడుకులుగా సముద్రఖని, ధనరాజ్ నటిస్తున్నారు.

# రక్షిత్ అట్లూరి 'నరకాసుర' సాంగ్

రక్షిత్ అట్లూరి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం నరకాసుర.. అపర్ణ జనార్ధన్, సంకీర్తన విపిన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈసినిమాను సుముఖ క్రియేషన్స్, ఐడియల్ ఫిలిం మేకర్స్ బ్యానర్‌పై డాక్టర్ అజ్జా శ్రీనివాస్ నిర్మిస్తున్నారు. సెబాస్టియన్ నోవా అకోస్టా జూనియర్ దర్శకత్వం



వహిస్తున్నారు. నవంబర్ 3న తెలుగుతోపటు హిందీ,తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదలకానుంది. ఈచిత్రం నుంచి గ్రీవము యందున అనే లిరికల్ సాంగ్‌ను యంగ్ హీరో కిరణ్ అబ్బవరం విడుదలచేశారు.. పాట చాలా బాగుందని, టీంకు అభినందనలు తెలిపారు. శివభక్తుల గెటప్‌లతో ఆధ్మాత్మిక భావన కల్గించేలా ఉంది.. ఇది సినిమాకే హైలెట్‌గా ఉంటుందని అన్నారు.

# అందరూ మెచ్చే చిత్రాలు చేయటమే లక్ష్యం:

సెవెల్ హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బిగ్‌బాస్ సీజన్7 తెలుగుఫేమ్ గౌతమ్ కృష్ణ హీరోగా ఓ చిత్రం రూపొందుతోంది.. శ్వేతా అవాస్తి, రమ్య పసుపులేటి నాయికలు,, పి.నవీన్‌కుమార్ దర్శకుడు.. సతీష్‌కుమార్ నిర్మిస్తున్నారు..షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఇప్పటికే మూడు షెడ్యూల్స్ పూర్తయ్యాయి.. నిర్మాత సెవెన్ హిల్స్ సతీష్‌కుమార్‌పుట్టినరోజు సందర్భంగా మీడియా తో మాట్లాడారు.. గతంలో తాను నిర్మించిన రెండు చిత్రాలు ప్రేక్షకుల ఆదరణ పొందాయన్నారు.. ఇపుడు బిగ్‌బాస్ సీజన్ 7షోతో మరింత పాపులర్ అయిన గౌతమ్‌కృష్ణతో కలిసి ఈసినిమా చేయ టం ఆనందంగా ఉందన్నారు.. ఆయన షో నుంచి తిరిగి రాగానే చివరి షెడ్యూల్‌ను పూర్తిచేస్తా మన్నారు. ఒక సాధారణ మధ్యతరగతి వ్యక్తి స్టూడెంట్ నుంచి కార్పొరేట్ స్థాయికి ఎలా ఎదిగాడు అన్న ఇతివృత్తాంతంతో రూపొందుతున్న చిత్రమన్నారు. త్వరలో ఫస్ట్‌లుక్, టీజర్‌ను విడుదల చేస్తామని తెలిపారు. విడుదల తేదీని కూడ ప్రకటిస్తామన్నారు.. యువత, కుటుంబ ప్రేక్షకులు మెచ్చే అన్నిఅంశాలతో చిత్రాలుతీయాలన్నదే నా లక్ష్యమని అన్నారు.




# రష్మిక మందన్న.. 'ది గర్ల్ ఫ్రెండ్'



అందాల భామ రష్మిక మందన్న... సౌత్‌ఇండియన్ స్టార్‌హీరోయిన్‌గా ప్రత్యేకమైన ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. అంతేకాదు ఇపుడు నార్త్‌లోకూడ తన సత్తా చాటుకునేందుకు యత్నిస్తోంది.. హిందీలో రణబీర్ కపూర్‌కు జోడీగా యానిమల్ మూవీలో నటించింది. డిసెంబర్‌లో ఈచిత్రం రాబోతోంది.. కాగా తెలుగులో పుష్ప2 సెట్స్ పైఉంది.. తెలుగు, తమిళ బైలింగ్వల్‌గా రెయిన్‌బో అనేసినిమా చేస్తోంది.. అంతేకాదు హిందీలో విక్కీ కౌశల్‌తో పాన్‌ఇండియా మూవీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇదిలా ఉండగా తాజాగా ఈ భామ మరోఫిమేల్ సెంట్రిక్ మూవీ రాబోతోంది... గీతా ఆర్ట్స్ వంటి ప్రతిష్టాత్మక బ్యానర్ రష్మిక మందన్నను లీడ్‌రోల్‌గా తీసుకుని 'గర్ల్‌ఫ్రెండ్' టైటిల్ తో ఈసినిమాను అనౌన్స్ చేశారు. దీనికి సంబంధించిన చిన్నవీడియో గ్లింప్స్‌ను రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్‌చేసింది.. ఈమేరకు మూవీని కన్ఫర్మ్‌చేసినట్టు ప్రకటించింద. అబ్దుల్ వహాబ్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఒక అబ్బాయిని గొప్పగా ప్రేమించే అమ్మాయి గురించి రాహుల్ రవీంద్రన్ చెప్పబోతున్నట్టు గ్లింప్స్ వాయిస్ ఓవర్ అనుసరించి తెలుస్తోంది. త్వరలోనే ఈచిత్రం సెట్స్‌పైకి వెళ్లనుంది.

# అన్నపూర్ణ స్టూడియోస్‌కు కార్తి 'జపాన్' తెలుగు హక్కులు

వరుస హిట్లతో దూసుకుపోతున్న హీరో కార్తి ప్రస్తుతం తన ల్యాండ్‌మార్క్ 25వ చిత్రం జపాన్ చేస్తున్నారు.. జోకర్ ఫేమ్ రాజు మురుగన్ దర్శకత్వం వహించారు.. ఈ హీస్ట్ థ్రిల్లర్‌ను డ్రీమ్‌వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ఆర్ ప్రభు నిర్మించారు.. జపాన్ దీపావళికి విడుదల అవుతుండగా, అన్నపూర్ణ స్టూడియోస్ తెలుగు హక్కులను దక్కించుకుంది.. అన్నపూర్ణ స్టూడియోస్ ప్రాజెక్టులోకి రావటంతో సినిమా గ్రాండనగా భారీ ఎత్తున విడుదల కానుంది.. కొద్ది రోజుల క్రితం మొదలైన ఈసినిమా టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. ఒక



అజ్ఞాత వ్యక్తి 200 కోట్ల దోపిడీకి పాల్పడే కథాంశంతో ఉంటుందని టీజర్ హామీ ఇచ్చిది.. జపాన్ కారీనతక్ క్రేజీ క్యారెక్టర్, కథాంశంగా కన్పిస్తోంది... ఎక్స్‌ట్రార్డినరీ మేకోవర్‌తో కార్తి పూర్తిగా భిన్నమైన అవతార్‌లో కన్పించారు.. కార్తీ సరసన అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటిస్తుం డగా, సునీల్ కీలకపాత్రలో నటిస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ ఈసినిమాతో తొలిసారిగా నటుడిగా పరిచయం అవుతున్నారు..

# 'ప్లాంట్ మ్యాన్' లిరికల్ వీడియో

ప్రముఖ దర్శకుడు పన్నా రాయల్ ఇపుడు నిర్మాతగా మారి ప్లాంట్ మ్యాన్ అనే ఒక విభిన్నమైన చిత్రాన్ని ప్రేక్షకులకుఅందిస్తున్నారు..ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులుజరుగుతున్నాయి.. త్వరలో చిత్రం రిలీజ్ కాబోతోంది.. సంతోష్ బాబు దర్శకుడిగా పరిచయంకాబోతున్నారు.. పన్నా రాయల్ దర్శకత్వం పర్యవేక్షణలోఈసినిమా రూపొందు తోంది.. ఈచిత్రంలోని ఓ లిరికల్ వీడియోను యూనిట్‌విడుదల చేసింది.. కన్నమ్మ. 



చిట్ట గుండెలోన దాచలేని గోలమ్మ..అంటూ సాగింది.. ఇప్పటివరకు తెలుగు ప్రేక్షకులు చూడని డిఫరెంట్‌కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఫుల్ లెంగ్త్ కామెడీని ప్రేక్షకులకు అందించేందుకు త్వరలో విడుదల కాబోతోంది..



# విజయద 'శమీ' వైశిష్ట్యం

భారతీయ సంస్కృతిలో పండుగలకు ఒక విశిష్ట స్థానం ఉంది. పేద వాళ్ళు, గొప్పవాళ్లుఅనే తేడాలేకుండా ఎవరికి వారు తమ శక్తినుసారం ఉన్నదేదోతిని ఆనందంగా గడిపే రోజులే పండుగ రోజులు. సామాన్య ప్రజలకేకాక సాధకులకు కూడా సంతృప్తినిచ్చేవి దసరా (దశహరా) పండుగలు.

**'దసరా' అంటే...!** 'దశవారా' అనే సంస్కృత పదం వికృతి రూపం దాలిస్తే 'దసరా' అయ్యింది. 'దశవారా' అంటే పదిజన్మల పాపాల్ని నశింపజేసేది అని అర్థం. పదిరాత్రులు జరిగే ఉత్సవం కనుక 'దశహోరా' కాల క్రమేణ 'దసరా'గా మారిందని ఒకవాదన. భగవతి ధ్యానంలో దేవిని (శక్తిని) ఉపాశించడానికి నవరాత్రి వ్రతం చెప్పబడింది. పదోరోజు విజయోత్సవం అంటే విజయదశమి. దీనికే దసరాపండుగని అర్థం. 'దసనం దసరా'. దసనమంటే నాశనం, నాశనాన్ని నివారించేది 'దసరా'. అధర్మం మీద ధర్మం సాధించిన విజయమే 'దసరా'.

**శరదృతువు విశిష్టత ..** మానవజన్మకు సార్థకతను చేకూర్చేది అతని బుద్ధి. మనస్సును సక్రమంగా ఉంచుకుంటే బుద్ధి ఋజుమార్గంలో ఎక్కువగా పండించేకాలమే శరదృతువు. ఆశ్వయుజ కార్తీక మాసాలురెండూ శరదృతువే! 'శృణాతి పంకం ఇతి శరతి' శృహింసాయాం ధాతువు, అనగా బురదను పోగొట్టునది. అని అమరసింహుడు చెబుతున్నాడు. అనగా బురదను పోగొట్టి నిర్మలంగా ఉంచేది శరత్. కనుక శరదృతువులో మనస్సును నిర్మలంగా నిశ్చలంగా ఉంచుకోవడానికి మహర్షులు చెప్పిన మార్గాల్లో జగన్మాత ఆరాధన ముఖ్యమైంది. జ్యోతిషశాస్త్ర రీత్యా చంకరదడంటే తల్లి. జగజ్జనని పూర్ణమైన చైతన్య స్వరూపిణి. అని శరదృతువులో నవరాత్ర వ్రతం చేయాలి అని స్కాందపురాణమ్ చెబుతోంది. ఎందువలనంటే వసంతఋతువుశరదృ తువులు రెండూ మానవులకు రోగాల్ని కలిగిస్తాయి. వాటి నివారణకై శరదృతువులో దేవినవరాత్రులు చెయ్యాలి. వసంత ఋతువులో శ్రీరామనవరాత్రులు



చెయ్యాలి. నవ అంటే తొమ్మిది అనీ నూత్నమైన అనీ అర్థాలున్నాయి. ఇవేకాక నవ అంటే పరమేశ్వరుడని, రాత్రి అంటే పార్వతి అనీ కనుక నవరాత్రి అంటే పార్వతీపరమేశ్వరులని అర్థం శివశక్తులు ప్రకృతీ పురుషుల ఆరాధనలేక వ్రతము. పూజా అనే అర్థముంది.

**చారిత్రక విశేషం..** ఈ రోజు రామచంద్రుడు రావణ సంహారం చేయడానికి వెళ్లెనని ఈ ముహూర్తం విజయనామక అభిజిత్ ముహూర్తమని చెప్పారు ఆధ్యాత్మిక కోవిదులు. భగీరథుడు దివినుండి గంగను భువికి తెచ్చింది ఈ రోజేనట. రావణ వధానంతరం శ్రీరాముడు భరతుని కలుసుకున్నాడని జనశ్రుతి. విరాటరాజు కొలువులో ఉన్న పాండవులు ఉత్తర గోగ్రహణ సమయంలో అజ్ఞాతవాసాన్ని పూర్తి చేసుకొని గాండీవాన్న చేత ధరించిన అర్జునుడు కౌరవ సేనలపై విరుచుకుపడింది విజయదశమి రోజునే. అజ్ఞాతవాసం ప్రారంభించింది. విజయదశమి రోజునే.



**జమ్మి చెట్టు ప్రాశస్త్యం ....** విజయాన్ని సాధించిన దశమి కనుక దీనికీ ఆ పేరు వచ్చిందని మన పూర్వీకులు చెబుతున్నారు. ఉదయాన శ్రవణా నక్షత్రంతో కూడిన తిథి 'విజయ' అనుపేరు కల్గిన అథిగా గుర్తించాలి. ఈ రోజు ఏకాదశియన్నను 'విజయదశమి'గానే గ్రహించాలి. ఈ విజయ దశమి తిథియందు సీమను (హద్దును) దాటి శమీవృక్షాన్ని సమీపించి దానికి అర్చనాదులను ఆచరించాలి. సాయంకాలము కొంచెము తారలు ఉదయిం చుచుండగా సమోల్లంఘనము చెయ్యాలి. ఈ కాలము సర్వకార్యములకు విజయము లభిస్తుంది. శ్రీరామచంద్రుడు ఈ సమయంలోనే శమీ (జమ్మి) వృక్షాన్ని పూజించాడు. జమ్మిచెట్టు యొక్క ప్రాశస్త్యం గోపథ బ్రాహ్మణవలో చక్కగా విశదీకరింపబడింది. ఓ శమీవృక్షమా! నీకు అమంగళములను పాపాలను నాశనము చేయుదానవు. దుస్వప్నాలను నాశనం చేయుదువు. శుభాకరమగు నిన్ను నేను సేవించున్నాను. అని భావం. విజయదశమి అన్ని శుకర్మలను ప్రారంభించుటకు మంచి రోజు. శ్రవణ నక్షత్రంలో కూడిన దశమి పట్టాభిషేకానికి యోగ్యమని శాస్త్రాలు చెబుతున్నాయి. అనగా ఎట్టిని ముళ్లుగల శమీ వృక్షము పాపాన్ని నశింపచేస్తుంది. పాండవుల అజ్ఞాతవాసమునందు అర్జుననిని దివ్యాస్త్రాలను దాచింది. అట్టి ఓ శమీవృక్షమా! నీవు రామునిచే రావణ సంహారణార్థం పూజింపబడి ఆన్నిఇచ్చావు. నేచేసెడు యాత్రయందు నిర్విఘ్నంగా సౌఖ్యం ఇమ్మని అర్థం ఒకవేళ శమీ వృక్షం లేనపుడు అశ్మంతక వృక్షాన్ని తెచ్చి పూజించాలి.

అశ్మంతక మహావృక్ష మోదోషనివారణ ఇష్టానాం దర్శనం దేమి శత్రూణాంచ వినాశనం' అని ప్రార్థించాలి. రాజు శత్రువును ప్రతిమగచేసి, ఖడ్గంతో చేధించాలి. దోషాలన్నీ నశింపచేసి, ఇష్టకామ్యాలను తీర్చే ఓ అశ్మంతక **మహావృక్షమా!** శత్రువుల లేకుండా నన్ను కాపాడుము.

**'గృహీత్వా సాక్షతామార్ద్రాం శమీమల గతాంమృదం గీతవాదిత్ర నిర్ఘోషై దానయేత్ స్వగృహం ప్రతి తతో భూషణవస్త్రాది ధారయేతి స్వజనైస్సహ నీరాజ్యమానః పుణ్యాభి యువతీభిః సుమంగలం'**

ధర్మసింధు ద్వితీయ పరిచ్ఛేదము. అనగా రాజు శమీపూజానంతరంమందు దాని మొదటి యందు అక్షతలతోకూడా తడిసియున్న మృత్తిక (మట్టి) తీసి పాత్రలో నుంచి గీతావాద్యములతో కూడా ఇంటికి తెచ్చి మంచి వస్త్ర భూషణాదులను బంధువులతో ధరించి పుణ్యస్త్రీలచే మంగళమగు నీరాజనాన్ని గైకొనాలి. అనిఅర్థం. దేశాంతరమునకు వెళ్లువారు ఈ దశమియందు 'విజయ' ముహూర్తాన చంద్రతారాబం లేకపోయిన ప్రయాణము చేయవచ్చునని శాస్త్రాలు చెబుతున్నాయి. ఆశ్వయుజశుక్ల దశమి విజయనామముకలది కనుక సర్వకాలం శుభప్రదమౌతాయి.

**- ఆచార్య శ్రీవత్స**

## 2 అలంకారాల్లో నేడు దుర్గమ్మ

## శ్రీ మహిషాసురమర్ధినిగా దుర్గమ్మ



**" మహిషమస్తకనృత్త వినోదిని స్ఫుటరణన్మణి నూపుర మేఖలా జననరక్షణ మోక్ష విధాయిని జయతి శుంభ నిశుంభ నిషూదిని "**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో నవమి తిథిన అమ్మవారు మహిషాసురమర్ధినిగా దర్శనమిస్తుంది. దేవీ నవావతారాలలో అత్యుగ్రరూపం మహిషాసురమర్ధినీదేవి. ఆశ్వయుజ శుద్ధ నవమి రోజున అమ్మ మహిషాసురమర్ధినిగా అవతరించి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ చేసింది. ధర్మ విజయానికి సంకేతంగా ఆశ్వయుజ శుద్ధనవమినే 'మహర్నవమి' గా భక్తులు ఉత్సవం జరుపుకొంటారు. సింహ వాహనారూఢియై పాశం, పరుశు, త్రిశూలం, చక్రం, ఖడ్గం, విల్లు, ఆదిగా గల ఆయుధాలను ధరించిన అమ్మ సకల దేవతల అంశాలతో మహాశక్తి రూపంతో ఈ రోజున దుర్గమ్మవారు దర్శనమిస్తుంది. మహిషాసురుడనే రాక్షసుడిని సంహరించిన అమ్మను మహిషాసురమర్ధినీదేవీగా పూజిస్తే శత్రుభయం తొలగిపోయి సకల విజయాలు కలుగుతాయి. విజయవాడలో ఇంద్రకీలాద్రిపై అమ్మవారు ఆ ఉగ్రరూపంతోనే పూర్వకాలంలో దర్శనమిచ్చేది. ఆ తల్లి ఉగ్రరూపాన్ని శ్రీ చక్రంలోకి ప్రతిపాదించి 'అయిగిరి నందిని నందిత మేథిని' అంటూ స్తుతిస్తూ స్తోత్రం చేశాడు శంకరాచార్య స్వామివారు. దీంతో అమ్మవారు శాంతస్వరూపిణిగా సకల జీవకోటిని తన చల్లని చూపులతో అనుగ్రహిస్తోంది. ఈ అమ్మను పూజిస్తే సకల దేవతలను పూజించిన ఫలితం లభిస్తుంది.

**అలంకారం:** అమ్మవారిని మిరప పండు వర్ణంతో కూడిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**మంత్రం:** "ఓం ఐం హ్రీం శ్రీం సర్వసమ్మోహిన్యైస్వాహా" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. చండీ సప్తసతి హోమం చెయ్యాలి.

**నైవేద్యం:** చిత్రాన్నం (పులిహోర), గారెలు, వడపప్పు , పానకం నివేదన చెయ్యాలి.

## శ్రీ రాజరాజేశ్వరి దేవి



**"అంబారౌద్రిణి భద్రకాళి బగళా జ్వాలాముఖీవైష్ణవీ బ్రహ్మాణీత్రిపురాంతకీ సురనుతాదేదీప్యమానోజ్జ్వలా చాముండాశ్రిత రక్షపోష జననీదాక్షాయణీ పల్లవి చిద్రూపి పరదేవతా భగవతీ శ్రీరాజరాజేశ్వరీ"**

దసరా ఉత్సవాలలో దశమి తిథిన అమ్మవారు శ్రీరాజరాజేశ్వరీదేవిగా దర్శనమిస్తారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారి చివరి రూపం శ్రీరాజరాజేశ్వరీదేవి. సకల భువన బ్రహ్మాండాలకు ఈమె ఆరాధ్యదేవత. మహాత్రిపుర సుందరిగా ఈ దేవత త్రిపురాత్రయంలో పూజలందుకుంటుంది. ఈమెను 'అపరాజితాదేవి' గా కూడా భక్తులు పూజించే ఆచారం ఉంది. ఈమె స్వప్రకాశ జ్యోతి స్వరూపిణి. కోటి సూర్య సమప్రభ. కోటి సూర్యులను ఒకసారి ఒకేచోట చేర్చినంత ప్రకాశవంతంగా ఈ తల్లి వెలుగొందుతుంటుంది. పరమేశ్వరుడి వామఅంకం ఈమెకు ఆసనం. ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తులను ఈ మూర్తి తన భక్తులకు వరాలుగా అనుగ్రహిస్తుంది. ఈమె యోగమూర్తి. మాయా మోహిత పూరితమైన మానవ మనోచైతన్యాన్ని శ్రీరాజరాజేశ్వరీదేవి ఉద్దీపితం చేసి, మోక్ష కైవల్యాన్ని కలిగిస్తుంది. అనంత శక్తి స్వరూపమైన శ్రీచక్రానికి ఈమె అధిష్టాన దేవత.

**అలంకారం :** ఆకుపచ్చ వర్ణం లేదా లేత కనకాంబరం వర్ణం కలిగిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**.మంత్రం:** ఐం క ఏ ఈల హ్రీం, క్లీం హసకహల హ్రీం సౌః సకల హ్రీం" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి. శ్రీలలితా సహస్రనామం పారాయణ చేసి కుంకుమార్చన, సువాసినీ పూజ చెయ్యాలి. వీలైనవారు శ్రీచక్రార్చన చేస్తే మంచిది.

**నైవేద్యం:** అమ్మవారికి లడ్డూలు నివేదన చేయ్యాలి.

**-భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ**

## విజయదశమి

ఆలోచనలను కట్టిపెట్టి
కార్యోన్ముఖుడవ్వాలని
ఆయుధాలను చేతపట్టి
యుద్ధరంగంలో కాలుదువ్వాలని !
కష్టాలు ఎన్ని ఎదురైనా
చివరన నిజానిదే విజయమని
అసురత్వం అశ్వాశ్వతమని
గెలుపు సురమని తెలిపే పండుగ !
దానవత్వంపై మానవత్వం
ఆధిపత్యం వహించిన రోజు
రాక్షసత్వం శిక్షకు అర్హమని
ధర్మానిదే పై చేయని చెప్పిన రోజు!!
విజయాలను ఉత్సాహంగా
జరుపుకునే రోజు విజయదశమి!!

**- జగ్గయ్య.జి**

# ఆడపిల్లలను పూజిస్తారు !



**పంజాబ్‌లో శరన్నవరాత్రులు ...** పంజాబీలు నవరాత్రులను స్త్రీత్వానికి ప్రతీకగా నిర్వహించు కుంటారు. తొమ్మిది రోజులూ అమ్మవారి రూపాలన్నీ కలిపి శక్తిగా పూజిస్తారు. మహిళలు తొలి ఏడు రోజుల్లో ఉపవాసం ఉండి, ఒంటి పూట ఫలహారం, పండ్లనే తీసు కుంటారు. ఉల్లి, వెల్లుల్లిని దరి చేరనీయరు. ఎనిమిది, తొమ్మిది రోజుల్లో తొమ్మిదిమంది బాలికలకు 'కంజక్ పూజ' (కన్యాపూజ) నర్వహిస్తారు. మగవాళ్ల ఆ పిల్లల కాళ్ల కడిగితే.. మహిళలు నుదుటిన కుంకుమ పెట్టి, వాళ్లని అలంకరిస్తారు. తర్వాత వారికి పూరీ, హల్వా వంటివి వండిపెడతారు. ఆ అమ్మాయిలనే అమ్మవారిగా భావించి, ఆశీర్వచనం తీసుకుంటారు. ఆపై మిఠాయిలు, బహుమతులూ ఇచ్చి పంపిస్తారు. కొందరు నవరాత్రి తొలిరోజున ఒక కుండలో గోధుమ విత్తనాలు చల్లి, ప్రతిరోజూ పూజలు నిర్వహిస్తారు. ఎనిమిదో రోజున నీటిలో నిమజ్జనం చేస్తారు. రాత్రుళ్ల గార్బా, దాండియా నృత్యాలు చేస్తారు. విజయదశమి రోజున చెడుపై మంచి గెలుపునకు గుర్తుగా రావణ, కుంభకర్ణ, మేఘనాథుడి రూపాలను దహనం చేస్తారు. ❑

# వేడుకల్లో అందంగా..




అందం విషయంలో తొలి ప్రాధాన్యం ముఖానిదే! ఈ క్రమంలోనే ముఖం, కళ్లు, పెదాలు.. కళగా ఉంటేనే ముఖ సౌందర్యం ఇనుమడిస్తుంది. అందుకోసం ఈ చిట్కాలు పాటిస్తే సరి.

**ముచ్చటైన మోము కోసం..**

- చివరి నిమిషంలో అందంగా కనపడాలన్న ఆలోచనతో కనుబొమ్మలు సరిచేయడం, ముఖంపై గల అవాంఛిత రోమాలను తొలగించడం చేయకూడదు. కనుబొమ్మలు మరీ ఎక్కువగా పెరిగాయనుకుంటే చుట్టూ ఉన్న కొన్ని వెంట్రుకలను మాత్రం తొలగించి మిగిలిన వాటిని కన్సీలర్ సహాయంతో చర్మం రంగులో కలిసేలా చేయాలి. తద్వారా సహసిద్ధంగా కనిపించే అవకాశం ఉంటుంది.



- ఒకవేళ కళ్ల కింద నలుపు ఎక్కువగా ఉన్నట్లు అనిపిస్తే చల్లని పాలలో దూదిని ముంచి కళ్లపై పెట్టుకుని కాసేపు కునుకు తీయండి. అదే సమయంలో అందుబాటులో ఉన్న ఏదైనా ఒక పండు గుజ్జునో లేక టొమాటో రసాన్నో ముఖనికి, మెడకి ప్యాక్‌లా వేసుకుని ఇరవై నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేస్తే ఒకసారి రెండు పనులూ పూర్తవుతాయి.
- . సరైన నిద్ర ముఖాన్ని మరింత కాంతివంతం చేస్తుందని మర్చిపోకండి. అందుకే ఎంత హడావిడిగా ఉన్నా నిద్ర సమయాన్ని మాత్రం తగ్గించకండి.
- కాస్త ఉప్పు, చిటికెడు వంటసోడా కలిపి దంతాల ను శుభ్రం చేసుకుంటే దంతాలు మిలమిలా మెరుస్తాయి.
- పెదాలను చక్కరతో స్క్రబ్ చేసి, కడిగిన తర్వాత వెంటనే మాయిశ్చరైజర్ రాసుకోవాలి.



**కురులు కూడా ముఖ్యమే!**

హెయిర్ ప్యాక్ వేసుకునే సమయం లేకపోతే నాలుగు విటమిన్-ఇ ట్యాబ్లెట్లను కత్తిరించి, అందులోని లిక్విడ్‌ని మీ వెంట్రుకలకు సరిపడేంత కొబ్బరి నూనెలో కలిపి కుదుళ్ల నుంచి వెంట్రుకల చివర్ల వరకు పట్టించాలి. ఆపై ఒక ఐదు నిమిషాలు మర్దన చేసి ఇరవై నిమిషాల తర్వాత షాంపూ చేసుకోవాలి. (కళ్లకు, ముఖానికి ప్యాక్ చేసుకున్న సమయంలోనే ఈ నూనెను కూడా అప్లై చేసుకోవడం వల్లసమయం కలిసొస్తుంది.)



**మృదువైన చేతులు, సున్నితమైన పాదాల కోసం..**

- మెనిక్యూర్, పెడిక్యూర్ చేయించుకునే సమయం లేనప్పుడు చేతికి, కాలికి ఉన్న గోళ్లని షేప్ చేసుకుని, హెయిర్ మాస్క్ కోసం తయారు చేసుకున్న కొబ్బరి నూనె మిశ్రమాన్ని పట్టించాలి.

- మడమలకి ఉన్న పగుళ్లని, మృత చర్మాన్ని స్క్రబ్బర్‌తో తొలగించాలి.
- ఇందాక తయారు చేసుకున్న ఫేస్‌ప్యాక్‌ని గోళ్ల భాగం వదిలి.. కాళ్లు, చేతులకు రాసుకుని ఆరిన తర్వాత కడిగేయాలి. కడిగిన వెంటనే మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ❑

# చిన్న వయసులోనే పుస్తకాల్ని..

పుస్తకానికి మించిన నేస్తం వేరొకరు ఉండరేమో. కానీ పుస్తకంతో దోస్తీ అంత సులభం కాదు. అలాగని కష్టమూ కాదు. అయితే వీలైనంత చిన్న వయసులోనే పిల్లలకు పుస్తకాల్ని పరిచయం చేస్తే అవి వారి జీవితంలో భాగమై పోతాయంటున్నారు నిపుణులు. అందుకోసం వాళ్ల సూనలేంటంటే..

- అప్పుడప్పుడే పదాలు పలుకుతున్న ఆరేడు నెలల పిల్లల నుంచి మాట్లాడ గలిగే రెండేళ్ల పిల్లల వరకు ఎవరికైనా పుస్తకాల్ని పరిచయం చేయొచ్చు. వయసునుబట్టి చిన్నారుల్ని వీలైనంత తక్కువ సమయం పుస్తకాల ముందు కూర్చో బెట్టాలి. ఎందుకంటే వీళ్ల ఎక్కు సమయం దేనిమీదా ధ్యాస పెట్టలేరు. పుస్తకాల విషయంలోనూ అంతే. పూటకు 5-10 నిమిషాలు కేటాయిస్తే చాలా ఎక్కువ.
- పిల్లలకు పుస్తకాలు చదివి వినిపించేటప్పుడు వాళ్లని ఒళ్లో కూర్చోబెట్టుకోండి. అంటే దగ్గరగా తీసుకోండి. ఆ సమయంలో వారికెంతో హాయిగా అనిపిస్తే చాలు. చెప్పింది శ్రద్ధగా వింటారు.
- పిల్లలను నిద్ర పుచ్చే ముందు కథలు చెప్పటం అందరికీ అలవాటు. అదే సమయానికి పుస్తకంలో కథ చూడమూ అలవాటు చేయండి. బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజన సమయం.. ఇలా రోజూ ఒక సమయానికి పుస్తకంలో కథ చూపడమూ అలవాటు చేయండి. బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజన సమయం.. ఇలా రోజూ ఒక సమయానికి పుస్తకంలో కథలు చెప్పడం అలవాటు చేయడం మంచిది. దీనివల్ల వాళ్లూ ఆ సమయం వచ్చేసరికి మానసికంగా స్థిమైపోతారు.



- పిల్లలకు చదివి వినిపించడంకంటే కూడా బొమ్మలు చూపిస్తూ కథ చెప్పడం చాలా ముఖ్యం. మీరు చదువుకుంటూ పోతుంటే వారి ధ్యాస ఇంకో అంశం మీదకి మళ్లుతుంది. అదే బొమ్మల్ని చూపిస్తూ వివరిస్తే శ్రద్ధగా వింటారు. ఇలా కొన్నాళ్లు అలవాటు చేస్తే చాలు. స్కూల్‌కి వెళ్లాక వాళ్లు పుస్తకాల పురుగులైపోతారు. ❑

## చెలి చిట్కా

బియ్యాన్ని మిక్సీ పట్టేటప్పుడు అందులో చెంచా పంచదార కలిపితే బియ్యపిండి తెల్లగా వస్తుంది.





ఆట



# కివీస్‌పై భారత్ విజయం

**ధర్మశాల:** కివీస్‌తో మ్యాచ్ ద్వారా తొలిసారి వరల్డ్‌కప్ మ్యాచ్‌లోకి అడుగుపెట్టిన సూర్యకుమార్ యాదవ్ కాసేపటికే రనౌట్ అయ్యాడు. అనవసర పరుగుకు యత్నించిన సూర్య కోహ్లితో సమన్వయ లోపం కారణంగా రనౌట్ అయ్యాడు. దీంతో 274 పరుగుల లక్ష్య చేధనలో భారత్ 191 పరుగుల వద్ద అయిదో వికెట్ కోల్పోయింది. సూర్య రనౌట్‌కు కోహ్లి స్వార్థమే కారణమంటూ కొందరు విరాట్‌ను టార్గెట్ చేస్తుండగా కొందరు మాత్రం ఇది సూర్య తప్పిదమేనని అంటున్నారు. వరల్డ్ కప్ తొలి మ్యాచ్‌లో సూర్య రనౌట్. కోహ్లితో సమన్వయం చేసుకోలేకపోయినా సూర్య. విరాట్ స్వార్థం వల్లే రనౌట్ అంటున్న నెటిజన్లు. ధర్మశాల వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతోన్న వరల్డ్‌కప్ మ్యాచ్‌లో భారత్ కీలకమైన సూర్యకుమర్ యాదవ్ వికెట్ కోల్పోయింది. విరాట్ కోహ్లితో సమన్వయ లోపం కారణంగా సూర్య రనౌట్ అయ్యాడు.

బౌల్ట్ వేసిన ఇన్నింగ్స్ 33. 5వ ఓవర్లో సూర్య కవర్ దిశగా షాట్ ఆడాడు. బంతి ఫీల్డర్‌ను దాటి వెళ్లిందనుకుని ముందుకు పరిగెత్తుకుంటూ వచ్చాడు. కానీ ఫీల్డర్ డైవ్ చేసి బంతిని అందుకోవడంతో కోహ్లి వెనక్కి తగ్గాడు. కానీ ఫీల్డర్‌ను చూసుకుని సూర్య పరిగెత్తుకుంటూ కోహ్లి దాకా వెళ్లిపోయాడు. కానీ విరాట్ ముందుకు పరిగెత్తకపోవడంతో సూర్య వెనక్కి తిరగాల్సి వచ్చింది. కానీ సూర్య క్రీజ్‌కుచాలా దూరంలో ఉండగానే ఫీల్డర్ వికెట్ కీపర్‌కు బంతికి బంతి అందించడం లాథమ్ వికెట్లను గిరాటేయడం జరిగిపోయింది. దీంతో వన్డే వరల్డ్‌కప్‌లో తొలి మ్యాచ్ ఆడుతోన్న సూర్య 4 బంతుల్లో 2 పరుగులు చేసి నిరాశగా పెవిలియన్ చేరాల్సి వచ్చింది. అయితే కోహ్లి స్వార్థం వల్లే సూర్య రనౌటయ్యాడని ఫ్యాన్స్ ఆరోపిస్తున్నారు. వికెట్ల మధ్య వేగంగా పరిగెత్తుకుంటూ వెళితే తేలిగ్గా సింగిల్ వచ్చేదని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. వాస్తవానికి నాన్‌స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న బ్యాటర్ వేగంగా పరిగెత్తడానికి అవకాశం ఉంటుంది. అందులోనూ కోహ్లి లాంటి ఫిట్‌గా ఉండే ఆటగాడు వేగంగా పరిగెత్తగలడు. అయినా సరే కోహ్లి ఫీల్డర్‌ను గమనిస్తూ పరిగెత్తకుండా ఆగిపోయాడు. మరో కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ మాత్రం ఇది సూర్య తప్పిదం అని అభిప్రాయపడుతున్నాడు. సూర్యకోహ్లి వైపు చూస్తున్నాడు. కానీ కోహ్లి మాత్రం బంతివైపు చూస్తున్నాడు. సూర్య ఔట్ కావడం బాధించింది. వరల్డ్‌కప్ ఫస్ట్ మ్యాచ్‌లోనే రనౌట్‌గా వెనుదిరగాలని ఎవరూ కోరుకోరు అని కామెంట్రీ సమయంలో మంజ్రేకర్ వ్యాఖ్యానించాడు. సాధించాల్సిన రన్ రేట్ ఓవర్‌కు ఆరు పరుగుల్లోపే ఉన్నప్పుడు సూర్య ఆ పరుగు కోసం ప్రయత్నించకుండా ఉంటే బాగుండేది. కానీ కొందరు నెటిజన్లు మాత్రం కోహ్లినే తప్పుబడుతున్నారు. 2020 ఐపిఎల్ ఫైనల్లో సెటిల్ అయిన బ్యాటర్ రోహిత్ కోసం వికెట్ త్యాగం చేసిన సూర్య ఇప్పుడు కూడా అలాగే చేశాడని కొందరు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. రనౌట్ విషయంలో తప్పు ఎవరిదైనా కావచ్చుకానీ భారత్‌ను మాత్రం సూర్య త్వరగా ఔట్ కావడం ఒకింత కంగారుపెట్టింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 273 పరుగులకు ఆలౌట్ కాగా భారత్‌కు ఓపెనర్లు రోహిత్, గిల్ తొలి వికెట్‌కు 71 పరుగులుజోడించి శుభారంభం అందించారు. కానీ రోహిత్, గిల్ 5 పరుగుల గ్యాప్‌లో ఔటయ్యారు. ఈ దశలోకోహ్లి, అయ్యర్ మూడో వికెట్‌కు 52 పరుగులు జోడించారు. నాలుగో వికెట్‌కు కోహ్లి, రాహుల్ 54 పరుగులు జోడించారు. ఈ భాగస్వామ్యం బలపడుతుండగా, శాంటర్న్‌రాహుల్‌ను ఎల్బీగా ఔట్ చేశాడు. తర్వాత కాసేపటికే జట్టు స్కోరు 191 పరుగుల వద్ద సూర్య రనౌట్ అయ్యాడు.

## సిగ్గుపడితే పాకిస్థాన్‌కు వచ్చేయ్..

### ఇండియన్ జర్నలిస్ట్‌పై కనేరియా ఫైర్!

**ఇస్లామాబాద్:** భారత మహిళా జర్నలిస్ట్ ది వైర్ సీనియర్ ఎడిటర్ అర్ఫా ఖనుమ్ షెర్వాణీపై పాకిస్థాన్ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా మండిపడ్డాడు. భారతీయురాలిగా ఉండేందుకు సిగ్గుపడితే పాకిస్థాన్‌కు వచ్చేయాలని సూచించాడు. వన్డే ప్రపంచకప్ నేపథ్యంలో భారత అభిమానుల ప్రవర్తనను తప్పుబడుతూ ఖనుమ్ షెర్వాణీ ట్వీట్ చేయగా డానిష్ కనేరియా ఘాటుగా స్పందించారు. ప్రపంచకప్ మ్యాచ్‌ల సందర్భంగా భారత అభిమానులు హద్దులు ధాటి ప్రవరిస్తున్నారు.

వారి ప్రవర్తన భారతీయురాలైన నాకే ఇబ్బందిగా, సిగ్గుగా అనిపిస్తోంది. ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడానికి తీసుకొచ్చే క్రీడలను కూడా మోడీ, ఆరెస్సెస్ విధానం నాశనం చేసింది అని ఖనుమ్ షెర్వాణీ ట్వీట్ చేసింది. ఈ ట్వీట్‌పై డానిష్ కనేరియా ఘాటుగా స్పందించాడు. భారతీయురాలిగా సిగ్గుపడితే మా దేశం పాకిస్థాన్‌కు వచ్చేయండి. మీలాంటి వారికి భారత్‌లో చోటు లేదు. ప్రపంచకప్‌ను భారత్‌లో చాలా మంది ప్రజలు ఆస్వాదిస్తున్నారని ఖచ్చితంగా చెప్పగలను అని డానిష్ కనేరియా ట్వీట్ చేశాడు. ప్రస్తుతం ఈ ట్వీట్స్ నెట్టింట వైరల్‌కాగా, కనేరియాకు భారత అభిమానులు మద్దతు తెలుపుతున్నారు. హిందువైన కనేరియా పాకిస్థాన్ తరఫున 61 టెస్ట్‌లు, 18 వన్డేలు ఆడాడు. తాజాగా నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఫొటోలను కూడా కనేరియా ట్వీటర్ వేదికగా పంచుకున్నాడు. ఈ ఫొటోలను చూసి అవాక్కైన నెటిజన్లు పాకిస్థాన్‌లో ఇది ఎక్కడా? అని ప్రశ్నిస్తున్నారు. అక్కడ నవరాత్రి ఉత్సవాలు కూడా జరుపుతారా? అని అడుగుతున్నారు. దేశ విభజన సమయంలో కొందరు హిందువులు అక్కడే ఉండిపోయారు. అలా ఉండిపోయిన కుటుంబాల్లో కనేరియా ఫ్యామిటీ ఒకటి. భారత్‌పై అతను ప్రేమ చూపించడం ఇదే తొలిసారి కాదు. భారత ప్రధాని నరేంద్ర మోడీని కనేరియా విపరీతంగా అభిమానిస్తాడు. ఆయన పుట్టినరోజుకు విషెస్ కూడా తెలియజేశాడు. ఈ క్రమంలో కనేరియా సొంత అభిమానుల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు.

## స్టార్ ఓపెనర్‌గా అరుదైన ఘనతను సొంతం చేసుకున్న శుభ్‌మన్‌గిల్



**ధర్మశాల:** టీమిండియా స్టార్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా 2000 పరుగుల మైలురాయిని అందుకున్న బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో శుభ్‌మన్‌గిల్ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో ట్రెంట్ బౌల్ట్ వేసిన 7వ ఓవర్‌లో నాలుగో బంతిని బౌండరీ బాది వన్డేల్లో 2000 పరుగులు మైలురాయి అందుకున్నాడు. 38 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఫీట్ సాధించిన శుభ్‌మన్‌గిల్ అత్యంత వేగంగా 2000 పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో హాషీమ్ ఆమ్లా 12 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టాడు. 40 ఇన్నింగ్స్‌ల్లోనే 2000 పరుగులు పూర్తి చేసుకున్న హాషీమ్ ఆమ్లా ఇప్పటి వరకు అగ్రస్థానంలో ఉండగా శుభ్‌మన్‌గిల్ వెనక్కి నెట్టాడు. అతనితో పాటు 45 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్‌సాధించిన జహీర్ అబ్బాస్, కెవిన్ పీటర్సన్, బాబర్ ఆజామ్, రాసీ వాన్ డెర్ డస్సెన్‌లను కూడా గిల్ అధిగమించాడు. ఈ మ్యాచ్‌లో 5 బౌండరీలతో మంచి టచ్‌లో కనిపించిన శుభమన్‌గిల్ ఫెర్గూసన్ షాట్ పిచ్ బాల్‌కు క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 273 పరుగులకు ఆలౌటైంది. డారిల్ మిచెల్ సెంచరీతో చెలరేగగా రచిన్‌రవీంద్ర హాఫ్ సెంచరీతో రాణించాడు. టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ కివీస్ పతనాన్ని శాసించాడు. కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీయగా బుమ్రా, సిరాజ్ తలో వికెట్ దక్కించుకున్నారు.




## 48 యేళ్ల ప్రపంచకప్ చరిత్రలో ఒకే ఒక్కడు!

**ధర్మశాల:** టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ సంచలన ప్రదర్శనతో అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు. 48 యేళ్ల ప్రపంచకప్ చరిత్రలో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేసిన తొలి బౌలర్‌గా నిలిచాడు. వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా న్యూజిలాండ్‌తో తొలి అవకాశాన్ని అందుకున్న మహమ్మద్ షమీ సంచలన బౌలింగ్‌తో నిప్పులు చెరిగాడు. హార్దిక్ పాండ్యా గాయంతో తుది జట్టులో చోటు దక్కించుకున్న షమీ ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక వికెట్లు తీసిన తొలి భారత బౌలర్‌గా నిలిచాడు. వన్డే ప్రపంచకప్‌లో ఇప్పటి వరకు 12 ఇన్నింగ్స్‌లు ఆడిన షమీ 36 వికెట్లతో సత్తా చాటాడు. 48 యేళ్ల ప్రపంచకప్ చరిత్రలో 12 ఇన్నింగ్స్‌ల తర్వాత షమీ సాధించిన రికార్డులను మరే బౌలర్ కూడా అందుకోలేదు. అత్యధిక వికెట్లు, ఎక్కువసార్లు అయిదు వికెట్ల ఘనత అందుకోవడంతో పాటు మెరుగైన యావరేజ్, తక్కువ స్ట్రైకరేట్‌తో బౌలింగ్ చేసిన బౌలర్‌గా మహమ్మద్ షమీ గుర్తింపు పొందాడు. ప్రపంచకప్ చరిత్రలో 12 ఇన్నింగ్స్‌ల్లో మిచెల్ స్టార్క్ 31 వికెట్లు తీయగా, లసిత్ మలింగా 26 వికెట్లు తీసారు. ఈ ఇద్దరిని తాజా ఇన్నింగ్స్‌తో షమీ అధిగమించాడు. చివరి మూడు వన్డేల్లో షమీ రెండు సార్లు అయిదు వికెట్ల ఘనతను అందుకోవడం విశేషం. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 273 పరుగులకు ఆలౌటైంది. డారిల్ మిచెల్ సెంచరీతో చెలరేగగా రచిన్‌రవీంద్ర హాఫ్ సెంచరీతో రాణించాడు. టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ కివీస్ పతనాన్ని శాసించాడు. కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీయగా, బుమ్రా, సిరాజ్ తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్ నిలకడగా ఆడుతోంది. ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్‌గిల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. తొలి వికెట్‌కు 71 పరుగులు జోడించిన అనంతరం రోహిత్, శుభమన్‌గిల్ 5 పరుగుల వ్యవధిలో వెనుదిరిగారు. ఈ పరిస్థితుల్లో ధాటిగా ఆడిన శ్రేయస్ అయ్యర్‌ను ట్రెంట్ బౌల్ట్ షార్ట్ పిచ్ బాల్‌తో బోల్తా కొట్టించాడు. దాంతో భారత్ 128 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయింది. క్రీజులోకి వచ్చిన కెఎల్ రాహుల్, కోహ్లి నిలకడగా ఆడుతున్నారు.

# దిగ్గజ కంపెనీలు ఉక్కిరిబిక్కిరి!

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** 140 కోట్లకుపైగా జనాభా కలిగిన భారతదేశంలో అనేక ఇతర దేశాలకు చెందిన బహుళజాతి సంస్థలు తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నాయి. ఇందులో చాలా కంపెనీలు స్నేహపూర్వక దేశాలకు చెందినవే. అయితే



ప్రస్తుతం ఆదాయపు పన్ను చట్టంపై అక్టోబరు 19న సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు దేశంలో వ్యాపారాలు చేస్తున్న అనేక బహుళ జాతి (ఎంఎన్‌సి) కంపెనీలకు ఆందోళన కలిగిస్తోంది. ఎందుకంటే ఈ తీర్పు వల్ల వారు అధిక పన్నులు చెల్లించాల్సి రావొచ్చు. అలాగే అదనపు పన్ను చెల్లించడంతో పాటు గతంలోని కేసులను కూడా తిరిగి తెరవడానికి దారితీయవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను ఒప్పందాల ప్రకారం, 'అత్యంత అనుకూలమైన దేశం' నిబంధన ఆదాయపు పన్ను చట్టం కింద నోటిపై చేయబడే వరకు స్వయంచాలకంగా ట్రిగ్గర్ కాదంటూ సుప్రీం ధర్మాసనం సంచలన తీర్పును వెలువరించింది. దీని కారణంగా ప్రభుత్వానికి మిలియన్ డాలర్ల అదనపుపన్ను రాబడులు వచ్చే అవకాశం ఉంది. తీర్పుకు అనుగుణంగా పన్నుఅధికారులు తాజాగా చర్యలు చేపట్టి పెండింగ్‌లో ఉన్న అంశాలను కూడా పునరుద్ధరించే అవకాశం ఉందని ఎకెఎం గ్లోబల్ టాక్స్ పార్ట నర్ అమిత్ మహేశ్వరి పేర్కొన్నారు. ద్వంద్వ పన్ను ల ఎగవేత ఒప్పందాల వర్తించే తేదీని, మోస్ట్‌ఫేవర్డ్ నేషన్ నిబంధనలకు దాని సంబంధాన్ని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. దీంతో కోర్టులో పెండింగ్‌లో ఉన్న 11 పిటిషన్లు పరిష్కరించబడ్డాయి. ఏప్రిల్ 2021లో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును పక్కనబెట్టి సుప్రీం కోర్టు డివిజన్ బెంచ్ ఈ తీర్పును వెలువరించింది. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్‌లో సభ్యులుగా ఉన్న దేశాలతో వివిధ భారతీయ ఒప్పందాల్లో ఉన్న ఎంఎఫ్‌ఎన్ క్లాజ్ వివరణతో కూడిన ఢిల్లీ హైకోర్టు నిర్ణయాల నుంచి అప్పీళ్లు తలెత్తాయి. ద్వైపాక్షిక ఒప్పందాలు నెదర్లాండ్స్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్ మధ్య ఉన్నాయి. మొత్తానికి దీంతో ఆదాయపు పన్ను అధికారులు పాత కేసులను తిరిగి తోడే అవకాశం ఉందని తెలుస్తోంది.

## బ్లూ ఆధార్ కార్డుతో ఉపయోగాలెన్నో..


**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** దేశంలోని ప్రజలకు ఆధార్ కార్డును భారత ప్రభుత్వం తప్పనిసరి చేసిన విషయం విదితమే. ప్రభుత్వం నుంచి ఎలాంటి సంక్షేమ పథకాలు, సబ్సిడీలు పొందాలన్నా, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకుల్లో పనులు కావాలన్నా ఇది తప్పనిసరి. 12 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య కలిగిన కార్డులను కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న విషయం విదితమే. అయితే 2018లో బ్లూ ఆధార్ కార్డులను ప్రవేశపెట్టింది. అయితే ఈ ప్రత్యేక గుర్తింపు కార్డులు ఐదేళ్లలోపు పిల్లల కోసం తీసుకురాబడింది. కానీ ఐదేళ్లు నిండిన తర్వాత మాత్రం ఇది పనిచేయదు. సాధారణ ఆధార్ వినియోగదారుల మాదిరిగా వేలిముద్రలు, రెటీనా వివరాలు బ్లూ కార్డుల్లో 5 యేళ్లు నిండిన తర్వాత పొందుపరిచి అప్‌డేట్ చేస్తారు. పిల్లలకు బ్లూ ఆధార్ కార్డు పొందడానికి తల్లిదండ్రులు అవసరమైన డాక్యుమెంట్లతో దగ్గరలోని ఆధార్ కేంద్రాన్ని సంప్రదించాలి. కార్డును పొందేందుకు అడ్రస్ ప్రూఫ్, సదరు పిల్లల బర్త్ సర్టిఫికెట్ తమతో పాటు తీసుకెళ్లాలి. దరఖాస్తు ఫారమ్‌తో పాటు సర్టిఫికెట్లను జతచేయాలి. తల్లిదండ్రుల ఆధార్ వివరాలతో పాటు మొబైల్



నంబర్ వివరాలు జతచేయాలి. కార్డుపై ముద్రించేందుకు ఆధార్ కేంద్రంలో చిన్నారుల ఫోటోను తీస్తారు. అన్ని వివరాలు వెరిఫై చేసిన తర్వాత 60 రోజుల్లోపు బ్లూ ఆధార్ కార్డు జారీ అవుతుంది. బ్లూ ఆధార్‌కార్డును పిల్లలకు గుర్తింపు రుజువుగా వినియోగించవచ్చు. బ్లూ ఆధార్ కార్డు సహాయంతో పిల్లలు అర్హత కలిగిన ప్రభుత్వ సబ్సిడీ పథకాలను పొందవచ్చు. పిల్లలకు మధ్యాహ్న భోజన స్కీమ్ పొందడానికి ఈ బ్లూ ఆధార్‌కార్డు ఉపయోగపడుతుంది. నకిలీ-నిజమైన విద్యార్థుల వివరాలను వినియోగించుకుంటుంది. అలాగే అడ్మిషన్ ప్రక్రియ కోసం తల్లిదండ్రులు బ్లూ ఆధార్ కార్డులను అందించాలని అనేక పాఠశాలలు పట్టుబడుతున్నాయి. పసిబిడ్డను నమోదు చేయడానికి తల్లిదండ్రులు హాస్పిటల్ డిశ్చార్జ్ స్లిప్ లేదా జనన ధృవీకరణ పత్రాన్ని అందించాల్సి ఉంటుంది.

## స్టాక్ మార్కెట్ ఆదాయానికి పన్ను ఇలా లెక్కిస్తారు..

**ముంబై, అక్టోబరు 22:** ప్రస్తుతం దేశంలో చాలామంది తమ డబ్బును స్టాక్ మార్కెట్ ఈక్విటీల్లో పెట్టుబడులుగా పెడుతున్నారు. పెట్టుబడులపై పెరుగుతున్న అవగాహనతో యువత ఎక్కువగా తమ డబ్బును స్టాక్ మార్కెట్ సాధనాల్లో ఇన్వెస్ట్ చేసి మంచి రాబడులను పొందుతున్నారు. అయితే ఇప్పుడు చాలా మందిలో ఉండే అనుమానం దీని నుంచి వచ్చిన ఆదాయానికి ఎలా పన్ను లెక్కిస్తారు అన్నదే. అసలు దీనిపై పన్నులు చెల్లించాలా, అక్కర్లేదా అనే విషయాలు తెలుసుకోవాలి. స్టాక్ మార్కెట్లో కొనుగోలుచేసిన షేర్లను విక్రయించడం ద్వారా వచ్చిన ఆదాయం బిజినెస్ ఆదాయం లేదా కేపిటల్ గెయిన్స్ విభాగం కింద చూపించాల్సి ఉంటుంది. అంటే ఇటీవల మార్కెట్ల ర్యాలీ కారణంగా వాటాలు విక్రయించి లాభాలు సంపాదించిన వారు దీనిని తప్పకుండా గ్రహించాల్సి ఉంటుంది. అయితే పన్నును మీరు అమ్మిన షేర్లను ఎంత కాలం పాటు హోల్డ్ చేశారనే ప్రాతిపదికన లెక్కించడం జరుగుతుంది. షేర్లను 12 నెలల కంటే తక్కువ



కాలంలో కొనుగోలు చేసి అమ్మితే సదరు లాభాలపై షార్ట్ టర్మ్ కేపిటల్ గెయిన్స్, అలాగే 12 నెలల కాలం తర్వాత విక్రయిస్తే దానిపై లాంట్ టర్మ్ కేపిటల్ గెయిన్స్ టాక్స్ విధించబడుతుంది. మీరు ట్రేడింగ్ పోర్ట్‌ఫోలియోలో షేర్లను కలిగి ఉన్నట్లయితే, వాటి విక్రయం, కొనుగోలు కారణంగా వచ్చే ఆదాయం లేదా నష్టాన్ని వ్యాపార ఆదాయంగా పరిగణిస్తారు. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్‌లలో ట్రేడింగ్ వల్ల వచ్చే ఆదాయాన్ని నాన్ స్పెక్యులేటివ్ వ్యాపార ఆదాయంగా పరిగణించబడుతుంది. ఆదాయపు పన్ను చట్టం ప్రకారం షార్ట్‌టర్మ్ కేపిటల్ గెయిన్స్ కింద 15శాతం, లాంగ్ టర్మ్ కేపిటల్ గెయిన్స్ కింద 10శాతం సంపాదించిన లాభాలపై పన్ను వసూలు చేయడం జరుగుతుంది. అలాగే ఐపిఒల నుంచి సంపాదించిన ఆదాయాన్ని కూడా ఇదే ప్రాతిపదికన లెక్కిస్తారు. కానీ ఇందులో హోల్డింగ్ పిరియడ్ షేర్లను అలాట్‌చేసిన రోజు నుంచి లెక్కించడం జరుగుతుంది.

## హెచ్ఎస్‌బిసి మెసేజ్‌లు బ్లాక్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** ప్రముఖ అంతర్జాతీయ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్ఎస్‌బిసి తన ఉద్యోగులు ఆఫీస్ మొబైల్ ఫోన్ల నుంచి మెసేజ్‌లు పంపే వీలు లేకుండా కట్టడి చేస్తోంది. అనధికారిక కమ్యూనికేషన్ పద్ధతులను ఉపయోగించడంపై రెగ్యులేటరీ సంస్థలు ఇటీవల చర్యలు చేపట్టిన నేపథ్యంలో హెచ్ఎస్‌బిసి తమ సిబ్బందిని ఆఫీస్ ఫోన్‌లలో సందేశాలు పంపకుండా బ్లాక్ చేస్తోంది. కంపెనీ ఉద్యోగులకు జారీ చేసిన ఫోన్‌లలో మెసేజ్ ఫంక్షన్‌ను డిసేబుల్ చేసే ప్రక్రియలో ఉందన్న విషయం తెలిసిన కొందరు వ్యక్తుల ద్వారా తెలిసింది. అంటే బ్యాంకు సిబ్బంది తమ ఆఫీస్ ఫోన్ల నుంచి సందేశాలు పంపలేరు. స్వీకరించలేరు. కాగా హెచ్ఎస్‌బిసి ఇప్పటికే సిబ్బంది వర్క్ ఫోన్‌లలో వాట్సాప్ ఉపయోగించకుండా బ్లాక్ చేసింది. అయితే కీలకమైన బాధ్యతల్లో ఉన్న కొంతమంది ఉద్యోగులకు మాత్రం దీని నుంచి మినహాయింపు ఇచ్చినట్లు తెలిసింది. వారు తమ వర్క్ ఫోన్ల నుంచి మెసేజ్‌లు పంపించే అవకాశం ఉంది. ఇక ఉద్యోగుల వ్యక్తిగత ఫోన్లపై ఎలాంటి ఆంక్షలూ లేవు. రెగ్యులేటరీ నిబంధలకు అనుగుణంగా ఆమోదించిన కమ్యూనికేషన్ పద్ధతులను అవలంభిస్తున్నట్లు హెచ్ఎస్‌బిసి బ్యాంకు ప్రతినిధి చెప్పారు.

# వాణిజ్యం

## పవర్, ఐటి రంగాల్లో విదేశీ నిధుల ఉపసంహారణ

**ముంబై, అక్టోబరు 22:** ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లో ఉన్నటువంటి అనిశ్చితి పరిస్థితుల కారణంగా భారత మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్లు ఎక్కువగా తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నారు. అక్టోబరు నెలలో పవర్, బిల్డింగ్ మెటీరియల్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) రంగానికి చెందిన స్టాక్స్‌లలో విదేశీ పెట్టుబడిదారులు ఎక్కువగా అమ్మకాలు జరిపారని ఒక నివేదిక పేర్కొంది. ముఖ్యంగా విద్యుత్ రంగం నుంచి రూ.2,069 కోట్లు, మౌలిక సదుపాయాలు, ఐటి రంగాల నుంచి రూ.1500 కోట్లు చొప్పున, ఆయిల్ అండ్ గ్యాస్ నుంచి రూ.1438 కోట్ల నిధులను వెనక్కి తీసుకున్నట్లు డేటా చూపించింది. పెరుగుతున్న అమెరికా బాండ్ ఈల్డ్స్‌ల వల్ల అక్టోబరు నెల



ప్రారంభంలో దాదాపు 10వేల కోట్ల రూపాయల షేర్ల విక్రయాలు జరిగాయని నివేదిక పేర్కొంది. అదే సమయంలో టెలికాం, మౌలిక రంగ షేర్లలో నికర పెట్టుబడులు సానుకూలంగా ఉండడం విశేషం.

## ఇన్వెస్టర్లకు లాభాలు తెచ్చిన మల్టీబ్యాగర్ స్టాక్

**ముంబై, అక్టోబరు 22:** దీర్ఘకాలం ఎందుకు పెట్టుబడులను కొనసాగించాలో మల్టీబ్యాగర్ షేర్లను చూస్తే తెలుస్తుంది. వేల రెట్ల రాబడులను అందించి కోటీశ్వరులను చేస్తున్నారు. అయితే ఆదిత్య విజన్ లిమిటెడ్ కంపెనీ షేర్లు కేవలం మూడేళ్ల కాలంలో ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రాబడులను అందించి వారి తలరాతను మార్చేసింది. ఈ కాలంలో మల్టీ-బ్రాండ్ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ చైన్ షేర్లు 10వేల శాతం కంటే ఎక్కువ రాబడిని పెట్టుబడిదారులకు అందించింది.



మూడేళ్ల కిందట ఆదిత్య విజన్ కంపెనీ షేర్ ధర 11 డిసెంబర్ 2020న రూ.26.60 వద్ద ఉంది. అయితే ప్రస్తుతం స్టాక్ ధర రూ.2,700 స్థాయికి చేరుకుంది. అంటే గడచిన మూడేళ్లలో 10,046 శాతం రాబడిని అందించింది. ఈ లెక్కన ఎవరైనా పెట్టుబడిదారుడు మూడేళ్ల కిందట కంపెనీ షేర్లలో లక్ష రూపాయలు పెట్టుబడిగా పెట్టి దానిని ఇప్పటి వరకు కొనసాగించి ఉన్నట్లయితే వారు కోటీశ్వరులుగా మారి ఉండేవారు. ప్రస్తుతం ఈ షేర్ల విలువ సుమారు కోటీ రూపాయలు దాటింది. ఏప్రిల్ 19, 2023న కంపెనీ షేర్లు రూ.1,426.10గా ఉంది. అలాగే ఆరు నెలల కిందట ఎవరైనా ఇన్వెస్టర్ కంపెనీ షేర్లలో పెట్టుబడులు పెట్టినట్లయితే ప్రస్తుతం 90శాతం లాభాన్ని పొందేవారు. అలాగే యేడాది ఇప్పటి వరకు ఆదిత్య విజన్ షేర్లు 76శాతం పెరిగాయి. 1999లో పాట్నాలో స్థాపించబడిన కంపెనీ ప్రస్తుతం జార్ఖండ్, బీహార్, ఉత్తరప్రదేశ్‌లలో 100కిపైగా షోరూమ్‌లను నిర్వహిస్తోంది.

## పెరిగిన విదేశీ కరెన్సీ నిల్వలు

**ముంబై, అక్టోబరు 22:** భారత విదేశీ నిల్వలు అక్టోబరు 13తో ముగిసిన వారానికి 1.15 బిలియన్ డాలర్లు పెరిగి 585.89 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బిఐపేర్కొంది. అంతకుముందు వారంలో మొత్తంనిల్వలు 2.17బిలియన్ డాలర్లు తగ్గి 584.7 బిలియన్‌డాలర్లుగా ఉన్నాయి. అనేక వారాలుగా క్షీణతగా ఉన్న నిల్వలు ఈసారి పెరగడం విశేషం. ఇంతకుముందు అక్టోబరు 2021లో విదేశీ నిల్వలు ఆల్-టైమ్ గరిష్టానికి 645 బిలియన్లకు చేరుకుంది. ఆతర్వాత ప్రపంచదేశాల్లో ఆర్థిక అస్థిరత, సవాళ్లు, ఒత్తిళ్లు, సంక్షోభం కారణంగా నిల్వలుతగ్గాయి. అలాగే అక్టోబరు 13తో ముగిసిన వారానికి, విదేశీకరెన్సీ ఆస్తులు 178 మిలియన్‌డాలర్లు తగ్గి 519.351 బిలియన్‌డాలర్లకు చేరుకున్నాయి. సమీక్షవారంలో బంగారం నిల్వలు 1.268 బిలియన్ డాలర్లు పెరిగి 43.575 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బిఐ తెలిపింది. అపెక్స్‌బ్యాంకు డేటా ప్రకారం, రిపోర్టింగ్‌వారంలో ఐఎంఎఫ్‌లో భారతదేశ రిజర్వ్‌స్థానం 8మిలియన్ డాలర్లు తగ్గి 4.975బిలియన్ డాలర్లకుచేరుకుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.